LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,231 | పేజీలు -12 | బుధవారం - 16 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-

## ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు.. కాంగ్రెస్ ఓటమి ఖాయం: కవిత




- ఉద్యోగులతో విభేదించిన ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి రాలేదని కవిత వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని విమర్శలు
- ఉద్యోగులు, ఉపాధ్యాయులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపణ
- 630 మండలాలకు 8 మంది పర్మినెంట్ ఎంఈవోలే ఉన్నారని విమర్శ

## తెలంగాణలోని విద్యా, పర్యాటక, వైద్య రంగాల్లో కలిసి పని చేద్దాం

### 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు

- 30 వేల ఎకరాల్లో అత్యాధునిక సదుపాయాలతో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం
- ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా మరింత సహకారం అందించాలి
- 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం
- డిసెంబర్ 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు భారత్ ఫ్యూచర్ సిటీ



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా మరింత సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని విద్యా, పర్యాటక, వైద్య రంగాల్లో కలిసి పని చేద్దామని కోరారు. భారత పర్యటనలో ఉన్న ఆగా ఖాన్ ఫౌండేషన్ చైర్మన్ హిజ్ హైనెస్ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎ గారు హైదరాబాద్ వచ్చిన సందర్భంగా మిగతా 2 లో




## లోతుకుంట భూ వివాదంపై సుప్రీం తీర్పు.. స్పందించిన హైడ్రా కమిషనర్

- కాలపరిమితి ముగియడంతో సాంకేతిక కారణాలతో సుప్రీంకోర్టు ఆ పటిషన్‌ను కొట్టివేసింది
- సుప్రీంకోర్టు ఆదేశాలతో అన్ని భాగస్వామ్య వర్గాలు, రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటాం
- జనరల్ ల్యాండ్ రిజిస్టర్ 243లో పేర్కొన్న 119 ఎకరాల భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలి
- సర్వే నంబర్ 1, 2 కు సంబంధించి ప్రైవేట్ భూమిపై ఉన్న కోర్టు ఉత్తర్వులకు జీఎల్ఆర్ నంబర్ 243, 255కు ఎలాంటి సంబంధం లేదు

## రష్యాపై ఆంక్షల బిల్లులో భారత్ పేరు.. ట్రంప్ సర్కార్‌కు ప్రతిపాదన





- దేశాలపై టారిఫ్‌లతో విరుచుకుపడేందుకు అమెరికా సర్కార్ సిద్ధమవుతోంది
- 00 శాతం టారిఫ్‌లు ఎదుర్కొనే దేశాల జాబితాలో భారత్‌తో పాటు చైనా, తుర్కియే, అజర్‌బైజాన్, హంగేరీ, స్లోవేకియా, యూఏఈ, సింగపూర్, కజకిస్థాన్, కిర్గిస్థాన్ పేర్లను చేర్చాలి
- రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై విస్తృత సుంకాలను విధించే అధికారాన్ని అధ్యక్షుడికి కల్పించే సెక్షన్ 113ని పూర్తిగా రద్దు చేయాలి

## ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై చంద్రబాబు సీరియస్..

# కఠిన చర్యలకు ఆదేశం

### రాజకీయ ప్రయోజనాల కోసమేనని ప్రభుత్వ నిర్ధారణ

- ప్రభుత్వంపై బురద జల్లేందుకు అభ్యర్థులను రెచ్చగొడుతున్నాయని కోచింగ్ సెంటర్లపై ఆరోపణ
- జీవో నెం.9 నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని వెల్లడి
- రాజకీయ కుట్రల్లో భాగస్వాములను చేస్తే సహించేది లేదని స్పష్టీకరణ



అమరావతి: పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్న ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వంపై బురదజల్లే లక్ష్యంతో విద్యార్థులను మిగతా 2 లో

## నా పీఆర్ఓ, పీఏపై 15 మంది

# గూండాలు దాడి చేశారు

### రేవంత్ పాలనతో తెలంగాణ రౌడీ రాజ్యంలా మారిందని మండిపాటు

- సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ముసుగులు ధరించిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారన్న కేటీఆర్
- పీఎస్ బయట, లోపల ఉన్న సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని డిమాండ్



హైదరాబాద్: హైదరాబాద్ లోని సైఫాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తన పీఆర్ఓ మహేశ్ మాణిక్య, పీఏ మహేందర్ రెడ్డిపై దాడి చేశారంటూ మిగతా 2 లో




## 'నెమ్మదిగా యూపీఐ లావాదేవీలపై ఛార్జీలకు తెరతీశారు'.. మోదీ సర్కార్‌పై రాహుల్‌గాంధీ తీవ్ర ఆరోపణలు

- రూ.2,000కు మించిన యూపీఐ లావాదేవీలపై ఛార్జీకి అవకాశం ఉందని రాహుల్ ఆరోపణ
- రూ.2,000 వరకు యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు ఉండవని కేంద్రం స్పష్టీకరణ
- అంతకుమించిన లావాదేవీల విషయంలో స్పష్టంగా చెప్పని కేంద్రం
- ఎండీఆర్ భారం చివరకు వినియోగదారులపైనే పడొచ్చన్న రాహుల్ గాంధీ
- జీరో-ఎండీఆర్ విధానాన్ని మార్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ ఆరోపణ





## మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని హఠాన్మరణం

- గుండెపోటుతో ఆళ్ల నాని మృతి
- 1969లో ఏలూరులో జన్మించిన ఆళ్ల నాని
- గత ఏడాది వైసీపీని వీడి టీడీపీలో చేరిన నాని

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఏపీ మాజీ డిప్యూటీ సీఎం

## నేడు నెల్లూరు జిల్లాకు మంత్రి లోకేశ్.. పలు కార్యక్రమాలకు శ్రీకారం




- నెల్లూరు నగరంలో ఆధునికీకరించిన రెండు ప్రభుత్వ పాఠశాలల ప్రారంభోత్సవం
- కోవూరులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న లోకేశ్
- కోవూరు నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం




## షేక్ హసీనా తిరుగు ప్రయాణం ముంగిట షాక్: ఏడుగురు అవామీ లీగ్ నేతలకు ఉరిశిక్ష

- డిసెంబర్ నాటికి బంగ్లాదేశ్ వస్తానని ప్రకటించిన షేక్ హసీనా
- ఇప్పటికే హసీనాకు ఉరిశిక్ష విధించిన ట్రైబ్యునల్
- అవామీ లీగ్ నేతలకు ఉరిశిక్ష విధించిన అదే ట్రైబ్యునల్

## ఏపీలో నిరుద్యోగులకు గుడ్‌న్యూస్.. 892 పోస్టులకు ఏపీపీఎస్సీ నోటిఫికేషన్లు

### 729 పోస్టుల భర్తీకి అర్హత, నియామక పరీక్షల వివరాలు, ఇతర అంశాలను ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది

- 163 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్
- గ్రూప్-1 పోస్టులకు అక్టోబర్ 6 నుంచి 27 వరకు దరఖాస్తులు
- అక్టోబర్ 16 నుంచి నవంబర్ 5 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు




అమరావతి: ఏపీలో నిరుద్యోగులకు గుడ్‌న్యూస్. వివిధ శాఖల్లో మొత్తం 892 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ వేర్వేరుగా నోటిఫికేషన్లు జారీ చేసింది. వీటిలో 163 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ కూడా ఉంది. మిగతా 2 లో

## ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై చంద్రబాబు సీరియస్..
# కఠిన చర్యలకు ఆదేశం

అమరావతి: పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్న ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వంపై బురదజల్లే లక్ష్యంతో విద్యార్థులను ఆందోళనలకు ఉసిగొల్పుతున్నారని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ మేరకు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే సంస్థలపై చట్టప్రకారం ముందుకెళ్లాలని స్పష్టం చేశారు. కొన్ని ప్రైవేటు కోచింగ్ కేంద్రాల యాజమాన్యాలు తమ స్వార్థ, రాజకీయ ప్రయోజనాల కోసం అభ్యర్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. పోటీ పరీక్షల కోసం తమ వద్ద శిక్షణ పొందుతున్న యువతపై ఒత్తిడి తెచ్చి, వారిని రాజకీయ ప్రేరేపిత నిరసనలు, ధర్నాలలో పాల్గొనేలా చేస్తున్నట్లు తేలిందని అధికారులు పేర్కొన్నారు. దురుద్దేశంతోనే అభ్యర్థులను ఈ ఆందోళనల వైపు మళ్లిస్తున్నారని ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవానికి, ఆంధ్రప్రదేశ్ కోచింగ్ సంస్థల నియంత్రణ నిబంధనలు 2026, జీవో నెంబర్ 9 ప్రకారం ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు నిర్దేశిత మార్గదర్శకాలకు లోబడి పనిచేయాల్సి ఉంటుంది. అయితే, ఈ నిబంధనలను పక్కనపెట్టి కొన్ని సంస్థలు రాజకీయ కార్యకలాపాలు నడుపుతున్నాయని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, అభ్యర్థులను రాజకీయ కుట్రల్లోకి లాగాలని చూస్తే కఠిన పరిణామాలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఏ కోచింగ్ సెంటర్‌పైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంలో వెనుకాడేది లేదని స్పష్టం చేసింది.

## దేశం నుంచి ఆశించడమే కాదు.. సేవ చేయండి
## జెన్ జెడ్, జెన్ ఆల్ఫాకు నిర్మల సీతారామన్

ఢిల్లీ: దేశం నుంచి మనం ఏం ఆశించాలనే దానికంటే, దేశానికి మనం ఏం చేయగలమనే అంశంపైనే యువత ప్రధానంగా దృష్టి సారించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పిలుపునిచ్చారు. యువత ఆకాంక్షలను వినడానికి దేశం సిద్ధంగా ఉందని, అయితే అదే సమయంలో వారు తమ పౌర బాధ్యతలను కూడా చిత్తశుద్ధితో నిర్వర్తించాలని ఆమె సూచించారు. మంగళవారం చెన్నైలోని డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 36వ స్నాతకోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. "యువత నాయకత్వం బాధ్యతలు చేపట్టాలి. దేశ హితానికే ప్రథమ ప్రాధాన్యతనివ్వాలి. దేశం సురక్షితంగా, పటిష్ఠంగా ఉన్నప్పుడే మనకు నివసించడానికి ఒక ప్రశాంతమైన ఆవాసం ఉంటుంది. మన మాతృభూమిని ఎన్నటికీ వదులుకోకూడదు" అని నిర్మల సీతారామన్ పేర్కొన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్యంలో నెలకొన్న అశాంతి వంటి ప్రపంచ పరిణామాలను ప్రస్తావిస్తూ, దేశ భద్రత, స్థిరత్వం యొక్క ఆవశ్యకతను ఆమె ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకుంటూ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని ఆమె కొనియాడారు. తమిళనాడు రాష్ట్రం పారిశ్రామిక, సాంకేతిక రంగాలలో హబ్‌గా విరాజిల్లుతోందని, ముఖ్యంగా శ్రీపెరంబుదూర్-ఒరగడమ్ కారిడార్ ఆటోమొబైల్, స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల అంతర్జాతీయ కేంద్రంగా నిలుస్తోందని తెలిపారు. కోయంబత్తూరు, మధురై వంటి నగరాల్లోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని ఆమె వివరించారు. ఉద్యోగినులను ప్రోత్సహించేందుకు వీలుగా ప్రతి జిల్లాలో వర్కింగ్ విమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేసేందుకు బడ్జెట్‌లో ప్రత్యేక నిధులను కేటాయించినట్లు ఆమె గుర్తుచేశారు. ఈ సందర్భంగా 'తిరుక్కురళ్'లోని సూక్తులను ఉటంకిస్తూ, పట్టభద్రులు అహంకారాన్ని వీడి వినయంతో మెలగాలని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆమె హితవు పలికారు.

## ట్రంప్ కూడా మా కాంగ్రెస్ హామీలనే కాపీ కొడుతున్నారు

కర్ణాటక: కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ గ్యారెంటీ పథకాలు అంతర్జాతీయ స్థాయిలో ప్రజాదరణ పొందాయని, చివరికి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కూడా తమ పథకాలనే కాపీ కొడుతున్నారని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. బెంగళూరులో విలేకరులతో మాట్లాడిన ఆయన, తమ ప్రభుత్వ గ్యారెంటీ పథకాలు బ్లాక్‌బస్టర్ విజయం సాధించాయని అన్నారు. నవంబర్‌లో జరిగే అమెరికా మిడ్‌టర్మ్ ఎన్నికల్లో రిపబ్లికన్లు గెలిచి కాంగ్రెస్‌లోని ప్రతినిధుల సభ, సెనెట్‌లపై ఆధిపత్యం సాధిస్తే ప్రతి వయోజన అమెరికన్‌కు 5,000 డాలర్ల చొప్పున 'డివిడెండ్' ఇస్తామని ట్రంప్ ప్రకటించడాన్ని డీకే శివకుమార్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. గతంలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్ వంటి రాష్ట్రాలు తమ కర్ణాటక మోడల్‌ను అనుసరించాయని, ఇప్పుడు ప్రపంచంలోనే అగ్రరాజ్యమైన అమెరికా అధ్యక్షుడు కూడా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఇదే తరహా సంక్షేమ హామీలను ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ సిద్ధాంతాలకు, భారత రాజ్యాంగ విలువలకు దక్కిన అంతర్జాతీయ గుర్తింపు అని ఆయన అభివర్ణించారు.

## 'నెమ్మదిగా యూపీఐ లావాదేవీలపై ఛార్జీలకు తెరతీశారు'..
## మోదీ సర్కార్‌పై రాహుల్‌గాంధీ తీవ్ర ఆరోపణలు

ఢిల్లీ: యూపీఐపై ఛార్జీల విధింపునకు కేంద్ర ప్రభుత్వం తలుపులు తెరిచిందంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. రూ.2,000కు మించిన యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించే అవకాశం కల్పించారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీపై కూడా ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "యూపీఐపై ఛార్జీలు విధించేందుకు మోదీ ప్రభుత్వం నిశ్శబ్దంగా తలుపులు తెరిచింది. రూ.2,000కు మించిన యూపీఐ వ్యాపార లావాదేవీలపై ఇప్పుడు ఎండీఆర్ విధించవచ్చు" అని రాహుల్‌గాంధీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఇది ప్రారంభం మాత్రమేనని, ఈ లావాదేవీలు పరిమాణం పరంగా ఐదు శాతం మాత్రమే ఉన్నా.. మొత్తం లావాదేవీల విలువలో దాదాపు 65 శాతం వాటా కలిగి ఉన్నాయని ఆయన తెలిపారు.

రూ.2,000 వరకు మాత్రమే ఛార్జీలు ఉండవా?

బ్యాంకులు, పేమెంట్ వ్యవస్థల సంస్థలు రూ.2,000 వరకు యూపీఐ లావాదేవీలపై, రూపే డెబిట్ కార్డు చెల్లింపులపై ఛార్జీలు వసూలు చేయకూడదని కేంద్రం ఆదేశించింది. అయితే రూ.2,000కు మించిన లావాదేవీలపై వ్యాపారుల నుంచి ఛార్జీలు తీసుకోవచ్చా లేదా అన్న విషయాన్ని తాజా ఆదేశాల్లో స్పష్టంగా చెప్పలేదు. ఇప్పటివరకు లావాదేవీల మొత్తంతో సంబంధం లేకుండా యూపీఐపై ఎలాంటి ఛార్జీ లేదు. దీంతో కొత్త నిబంధనలపై రాజకీయ చర్చ మొదలైంది.

చివరకు భారం వినియోగదారులపైనేనా?

వ్యాపారులపై ఎండీఆర్ విధించినా ఆ భారాన్ని చివరకు వినియోగదారులే భరించాల్సి వస్తుందని రాహుల్‌గాంధీ అన్నారు. వ్యాపారులు ఆ అదనపు ఖర్చును వస్తువుల ధరల్లో కలిపే అవకాశం ఉందని పేర్కొన్నారు. అమెరికా చెల్లింపు సంస్థల వాణిజ్య ప్రయోజనాలు కాపాడేందుకు భారత్‌లో అమల్లో ఉన్న జీరో-ఎండీఆర్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాయని, ఇప్పుడు అదే దిశగా కేంద్రం అడుగులు వేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా కేంద్రంపై మండిపడ్డారు. ద్రవ్యోల్బణంతో ఇబ్బంది పడుతున్న ప్రజలపై ఇది అదనపు భారమని పేర్కొన్నారు. వారి జేబులపై మరో భారం మోపే మార్గాన్ని వెతుకుతోందని విమర్శించారు.

ఎందుకు ఎండీఆర్?

యూపీఐ లావాదేవీలు భారీగా పెరగడంతో సైబర్ భద్రత, మోసాల నివారణ, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం పెద్ద మొత్తంలో ఖర్చు అవుతోందని కేంద్రం చెబుతోంది. ఈ వ్యవస్థను దీర్ఘకాలంలో స్వయం సమృద్ధిగా కొనసాగించేందుకు ఛార్జీల విధింపు అవసరమని పేర్కొంది. మరిన్ని సంస్థలు ఈ రంగంలోకి వచ్చి పోటీ పెంచాలంటే స్థిరమైన ఆదాయ నమూనా అవసరమని కేంద్రం తెలిపింది. సబ్సిడీలపైనే ఆధారపడటం ద్వారా యూపీఐ తదుపరి దశ వృద్ధిని కొనసాగించడం కష్టమని స్పష్టం చేసింది. ఎండీఆర్ రేట్లను నిర్ణయించే బాధ్యతను ఎన్‌పీసీఐ ఆధ్వర్యంలోని యూపీఐ స్టీరింగ్ కమిటీకి అప్పగించే అవకాశం ఉంది. దీంతో భవిష్యత్తులో రూ.2,000కు మించిన యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు వస్తాయా? అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది.


## మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని హఠాన్మరణం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఏపీ మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. విశాఖలోని తన నివాసంలో ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించేలోపే ప్రాణాలు విడిచారు. ఆయన ఆకస్మిక మృతి వార్త ఏలూరు నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వర్గాలు, పార్టీ శ్రేణులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆళ్ల నాని వయసు 56 సంవత్సరాలు. 1969లో ఏలూరులోని శనివారపుపేటలో జన్మించారు. ఏలూరు సి.ఆర్.రెడ్డి కాలేజీలో ఇంటర్మీడియట్, ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో బీకామ్ పూర్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన ఆళ్ల నాని, 2004లో తొలిసారిగా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత 2009లో కూడా కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2013లో కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పి వైసీపీలో చేరారు. 2017లో వైసీపీ తరఫున ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2019లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం డిప్యూటీ సీఎంగా, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. గత ఎన్నికల తర్వాత వైసీపీని వీడిన ఆయన 2025 ఏప్రిల్ లో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆళ్ల నాని మృతి పట్ల ఏపీకి చెందిన రాజకీయ నేతలు సంతాపం ప్రకటిస్తున్నారు. ఏలూరులో ఆయన భౌతికకాయాన్ని దర్శించుకునేందుకు అనుచరులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.

## నేడు నెల్లూరు జిల్లాకు మంత్రి లోకేశ్..
## పలు కార్యక్రమాలకు శ్రీకారం

అమరావతి: రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ రేపు (సెప్టెంబర్ 16) నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఒకే రోజు రెండు నియోజకవర్గాల్లో ఆయన పలు అభివృద్ధి, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇందుకు సంబంధించిన అధికారిక షెడ్యూల్ వివరాలు విడుదలయ్యాయి. పర్యటనలో భాగంగా తొలుత ఉదయం నెల్లూరు సిటీ నియోజకవర్గానికి చేరుకుంటారు. ఉదయం 10 గంటలకు స్టోన్ హౌస్ పేటలోని ఆర్ఎస్ఆర్ ప్రభుత్వ పాఠశాల ఆధునీకరణ పనులను, 11:10 గంటలకు మూలాపేటలోని డీఎస్ఆర్ ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముచ్చటించే అవకాశం ఉంది. మధ్యాహ్నం కోవూరు నియోజకవర్గంలో పర్యటన కొనసాగుతుంది. 12:15 గంటలకు కోవూరు పట్టణంలోని నెల్లూరు బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వెన్నెల-విజయవాడ హైవే వద్ద ఏర్పాటు చేసిన వేదికపై కోవూరు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నాయకులతో జరిగే సమన్వయ సమావేశంలో పాల్గొని దిశానిర్దేశం చేస్తారు. ఈ పర్యటనకు సంబంధించిన స్థానిక టీడీపీ నేతలు ఏర్పాట్లు పూర్తి చేశారు.

# తెలంగాణలోని విద్యా, పర్యాటక, వైద్య రంగాల్లో కలిసి పని చేద్దాం



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా మరింత సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని విద్యా, పర్యాటక, వైద్య రంగాల్లో కలిసి పని చేద్దామని కోరారు. భారత పర్యటనలో ఉన్న ఆగా ఖాన్ ఫౌండేషన్ చైర్మన్ హిజ్ హైనెస్ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎ గారు హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి వారితో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగిన ఈ సమావేశంలో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి గారు గుర్తుచేశారు. ఆగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని పేర్కొంటూ, హైదరాబాద్‌తో ఆగా ఖాన్ గారి కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు తెలంగాణ వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఫౌండేషన్ సహకారంతో ఇటీవల శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించడం, అలాగే నగరంలోని కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించిన విషయాన్ని ముఖ్యమంత్రి గారు గుర్తుచేశారు. హైదరాబాద్ నగర పునర్నిర్మాణంలో భాగంగా మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై సిద్ధం చేసిన ప్రణాళికలను ముఖ్యమంత్రి గారు వివరించారు. మూసీ నది వెంట నైట్ ఎకానమీ కార్యకలాపాల దిశగా తీర్చిదిద్దుతున్న విషయాలను తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న చారిత్రక సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో సహకరించాలని కోరారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని, ప్రస్తుత ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని భావిస్తున్నట్టు వివరించారు. డిసెంబర్ 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎ గారిని ముఖ్యమంత్రి గారు ఆహ్వానించారు. సమ్మిట్‌కు 100కు పైగా దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణంపై ప్రిన్స్ ఆగా ఖాన్-ఎ గారు ఆసక్తిని కనబరిచి దాని ప్రాధాన్యతను అడిగి తెలుసుకున్నారు. 30 వేల ఎకరాల్లో అత్యాధునిక సదుపాయాలతో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని, అంతర్జాతీయ విమానాశ్రయానికి 20 నిమిషాల దూరంలో నిర్మించే ఫ్యూచర్ సిటీ పూర్తిగా నెట్-జీరో సిటీగా ఉండబోతోందని ముఖ్యమంత్రి గారు తెలిపారు. సింగపూర్‌కు చెందిన కంపెనీ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తోందని, ఇందులో దాదాపు 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ వంటి సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలను ప్రారంభించాయని గుర్తుచేస్తూ 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని వివరించారు. ఇటీవల బ్రిటన్, అమెరికా పర్యటనల్లో వివిధ ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల గురించి సీఎం సలహాదారు కె. రామకృష్ణా రావు గారు సమావేశంలో ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎ గారికి వివరించారు. హార్వర్డ్ యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో పాటు ఇతర యూనివర్సిటీలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలు ప్రారంభించడానికి అంగీకరించాయని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో ఆగా ఖాన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా గారు కోరారు. పర్యాటక రంగంలో అగా ఖాన్ ఫౌండేషన్ పాత్రను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణీ ప్రసాద్ గారు గుర్తుచేస్తూ భవిష్యత్తులో మరింత సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గారితో పాటు ఉన్నతాధికారులు, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నా పీఆర్ఓ, పీఏపై 15 మంది గూండాలు దాడి చేశారు

హైదరాబాద్: హైదరాబాద్ లోని సైఫాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తన పీఆర్ఓ మహేశ్ మాణిక్య, పీఏ మహేందర్ రెడ్డిపై దాడి చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. యూనిఫాంలో ఉన్న పోలీసు అధికారుల సమక్షంలోనే ముసుగులు ధరించిన 15 మంది గుండాలు లోపలికి చొరబడి పక్కా ప్రణాళికతో ఈ దాడికి పాల్పడ్డారని... రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యానికి ఇది నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రౌడీ రాజ్యంలా మారిందని, అణచివేతకు తలొగ్గని ప్రతీ పౌరుడికీ భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీ గేటు ఘటనకు సంబంధించి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఉన్నప్పటికీ, రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే విచారణ పేరుతో ఉదయాన్నే స్టేషన్‌కు పిలిపించి చీకటి పడే వరకు కాలయాపన చేసి ఈ కుట్రకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ గుండాలు ఈ దాడికి పాల్పడ్డారా? లేక పోలీసులే మఫ్టీలో ముసుగులు వేసుకుని వచ్చారా? అనే దానిపై నిజాలు బయటకు రావాలంటే తక్షణమే సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్టేషన్ లోపల, బయట ఉన్న సీసీటీవీ ఫుటేజీని వెంటనే భద్రపరచాలని, గాయపడిన తన సిబ్బందికి రక్షణ కల్పించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ చర్యలను నిరసిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని 'ఎక్స్' వేదికగా ట్యాగ్ చేస్తూ 'వెల్‌డన్ కాంగ్రెస్' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.


## ఏపీలో పురపాలక ఎన్నికల దిశగా ఈసీ అడుగులు

అమరావతి: ఏపీలో పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ప్రక్రియ వేగవంతమైంది. ఇందులో భాగంగా మరో 12 నగరపాలక సంస్థలు, 29 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితాల తయారీ, ప్రచురణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు రెండు వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. ఫారం-1 నోటీసుతో పాటు వార్డుల వారీ ఫొటో ఓటర్ల జాబితాలను ఈనెల 22న ప్రకటించాలని పేర్కొన్నారు. 2026 జనవరి 1వ తేదీని అర్హత తేదీగా పరిగణించి, తాజా అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా రూపకల్పన చేయాలని సూచించారు. మొత్తం 17 నగర పాలక సంస్థలకు గాను విజయనగరం కార్పొరేషన్‌లో వార్డుల పునర్విభజన ప్రక్రియ ముందుగా పూర్తి కావడంతో అక్కడ సెప్టెంబరు 3 నాటికే ఓటర్ల జాబితా ప్రచురణ పూర్తయింది. అలాగే, రాష్ట్రంలోని 106 పురపాలక, నగర పంచాయతీల్లో డిలిమిటేషన్ పూర్తయిన 58 చోట్ల కూడా సెప్టెంబరు 3నే జాబితాలను వెల్లడించారు. మిగిలిన 12 నగర పాలక సంస్థలు, 29 పురపాలక, నగర పంచాయతీల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియ సెప్టెంబరు 14 నుంచి 17 మధ్య పూర్తి కానున్నందున.. ఆయా చోట్ల ఓటర్ల జాబితా ప్రచురణకు కొత్త తేదీని ఖరారు చేయాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సెప్టెంబరు 13న ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని పరిశీలించిన ఎస్ఈసీ.. సెప్టెంబరు 22ను ప్రచురణ తేదీగా ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాజా ఓటర్ల జాబితాల ప్రచురణతో ఆయా పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ సిద్ధం అవుతోంది. మేయర్లు, పురపాలక ఛైర్మన్లు, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారు చేయడానికి ప్రభుత్వానికి మరింత మార్గం సుగమం కానుంది. సంబంధిత కార్పొరేషన్ కమిషనర్లు , మున్సిపల్ కమిషనర్లు ఈ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## రష్యాపై ఆంక్షల బిల్లులో భారత్ పేరు..
# ట్రంప్ సర్కార్‌కు ప్రతిపాదన

ఢిల్లీ: రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే భారత్, చైనా వంటి దేశాలపై టారిఫ్‌లతో విరుచుకుపడేందుకు అమెరికా సర్కార్ సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించిన కీలక బిల్లును ఈ వారం ప్రతినిధుల సభ ముందుకు తీసుకురానుంది. అయితే, ఈ బిల్లు లో భారత్ పేరును ప్రత్యక్షంగా చేర్చాలని డెమోక్రాటిక్ పార్టీ చట్టసభ్యులు ప్రతిపాదించారు. దివంగత సెనేటర్ లిండ్సే గ్రాహమ్ పేరు మీదుగా తీసుకొచ్చిన ఈ శాంక్షనింగ్ రష్యా, ఇరాన్ యాక్ట్ 2026ను అమెరికా సెనెట్ ఇప్పటికే 86-11తో ఆమోదించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ బిల్లులో రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాల పేర్లను నేరుగా ప్రస్తావించలేదు. కేవలం చమురు, గ్యాస్‌ను దిగుమతి చేసుకునే ఐదు అతిపెద్ద దేశాలంటూ పేర్కొన్నారు. దీన్ని సవరించాలని తాజాగా చట్టసభ్యులు ప్రతిపాదించారు. 100 శాతం టారిఫ్‌లు ఎదుర్కొనే దేశాల జాబితాలో భారత్‌తో పాటు చైనా, తుర్కియే, అజర్‌బైజాన్, హంగేరీ, స్లోవేకియా, యూఏఈ, సింగపూర్, కజకిస్థాన్, కిర్గిస్థాన్ పేర్లను చేర్చాలని డెమోక్రాటిక్ పార్టీ రిప్రజెంటేటివ్ స్టేనీ హోయర్ ప్రతిపాదించారు. కాగా.. రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై విస్తృత సుంకాలను విధించే అధికారాన్ని అధ్యక్షుడికి కల్పించే సెక్షన్ 113ని పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ మరో డెమోక్రటిక్ నేత ప్రతిపాదించడం గమనార్హం. ప్రతినిధుల సభలో ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాత అధ్యక్షుడి సంతకంతో ఇది చట్టరూపం దాల్చనుంది. నవంబరులో జరిగే మధ్యంతర ఎన్నికలకు ముందే ఈ బిల్లును ఆమోదింపచేసుకోవాలని ట్రంప్ సర్కారు భావిస్తోంది. ఉక్రెయిన్‌తో జరుగుతోన్న యుద్ధాన్ని ముగించేలా రష్యాపై ఒత్తిడి పెంచేందుకు అగ్రరాజ్యం ఈ బిల్లును తీసుకొచ్చింది. అప్పట్లో దీనిని ట్రంప్ ఆర్థిక బంకర్ బస్టర్‌గా అభివర్ణించారు. రష్యా అధికారులు, ఆర్థిక సంస్థలు, ఇంధన ప్రాజెక్టుల లక్ష్యంగా ఈ బిల్లును రూపొందించారు. మాస్కో నుంచి చమురు దిగుమతులు చేసుకునే దేశాలపై అధ్యక్షుడు అసాధారణ స్థాయిలో సుంకాలు విధించే అధికారం ఈ బిల్లుతో లభిస్తుంది.

## లోతుకుంట భూ వివాదంపై సుప్రీం తీర్పు..
# స్పందించిన హైడ్రా కమిషనర్



హైదరాబాద్: లోతుకుంటలో 40 ఎకరాల భూ వివాదంలో రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. కాలపరిమితి ముగియడంతో సాంకేతిక కారణాలతో సుప్రీంకోర్టు ఆ పటిషన్‌ను కొట్టివేసిందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో అన్ని భాగస్వామ్య వర్గాలు, రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని రంగనాథ్ తెలిపారు. జనరల్ ల్యాండ్ రిజిస్టర్ 243లో పేర్కొన్న 119 ఎకరాల భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని, సర్వే ద్వారా లోతుకుంట భూమి హద్దులు, వాస్తవ పరిస్థితులు స్పష్టంగా బయటపడతాయన్నారు. లోతుకుంటలోని సర్వే నంబరు 1, 2లోని శాంతా శ్రీరాం బిల్డర్స్ లేఔట్‌కు ప్రస్తుతం హైడ్రా కాపాడిన ప్రభుత్వ భూమికి మధ్య దూరం దాదాపు 3 కిలోమీటర్ల వరకూ ఉందని హైడ్రా హైకోర్టుకు విన్నవించింది. సర్వే నంబర్ 1, 2 కు సంబంధించి ప్రైవేట్ భూమిపై ఉన్న కోర్టు ఉత్తర్వులకు జీఎల్ఆర్ నంబర్ 243, 255కు ఎలాంటి సంబంధం లేదని హైడ్రా వాదించింది. ఈ వివాదంపై ఇటు ప్రభుత్వం, అటు నిర్మాణ సంస్థ ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించడంతో విచారణ జరిపిన సుప్రీంకోర్టు... సాంకేతిక కారణాలతో ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేసింది.

## షేక్ హసీనా తిరుగు ప్రయాణం ముంగిట షాక్
## ఏడుగురు అవామీ లీగ్ నేతలకు ఉరిశిక్ష

ఢిల్లీ: బంగ్లాదేశ్ రాజకీయంలో మరోసారి సంచలనాత్మక పరిణామాలు చోటుచేసుకున్నాయి. దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా వచ్చే డిసెంబర్‌లో భారత్ నుంచి తిరిగి బంగ్లాదేశ్‌కు వెళ్లనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో, అవామీ లీగ్ పక్షానికి అక్కడి అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ భారీ షాక్ ఇచ్చింది. 2024లో చోటుచేసుకున్న విద్యార్థుల పోరాటం, ఉద్యమ అణచివేత కేసులో మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై అవామీ లీగ్ జనరల్ సెక్రటరీ ఒబైదుల్ ఖాదర్‌తో సహా ఏడుగురు సీనియర్ నాయకులకు మరణశిక్ష ఖరారు చేస్తూ జస్టిస్ నజ్రుల్ ఇస్లామ్ చౌదరి నేతృత్వంలోని ట్రిబ్యునల్ మంగళవారం చారిత్రాత్మక తీర్పు వెలువరించింది.

ఉరిశిక్ష పడిన నేతలు:
- ఒబైదుల్ ఖాదర్: ఆవామీ లీగ్ జనరల్ సెక్రటరీ ఉ మాజీ మంత్రి
- బహావుద్దీన్ నసీమ్: జాయింట్ జనరల్ సెక్రటరీ
- మహ్మద్ అలీ అరాఫత్: మాజీ సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి
- షేఖ్ ఫజల్ షమ్స్ పరాష్, మైనుల్ హుస్సేన్ ఖాన్ నిఖిల్: జుబో లీగ్ నేతలు
- సద్దాం హుస్సేన్: ఛాత్ర లీగ్ అధ్యక్షుడు
- షేక్ వలీ ఆసిఫ్: ఛాత్ర లీగ్ జనరల్ సెక్రటరీ

2024 జూలై-ఆగస్టు నెలల్లో దేశంలో హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిన విద్యార్థుల ఉద్యమంపై విచక్షణారహితంగా దాడులు చేయించడం, హత్యలకు పురికొల్పడం, ప్రేరేపించడం వంటి తీవ్రమైన ఆరోపణలు రుజువు కావడంతో ఈ శిక్షలు విధించారు. గతంలోనే మాజీ ప్రధాని షేఖ్ హసీనాపై కూడా ఇదే ట్రిబ్యునల్ మరణశిక్షను విధించిన సంగతి తెలిసిందే. తాను డిసెంబర్ నాటికైనా బంగ్లాదేశ్ చేరుకుని న్యాయస్థానాన్ని ఎదుర్కొంటానని హసీనా ప్రకటన చేసిన కొన్ని నెలల్లోనే, ఆమె ప్రధాన అనుచర బృందానికి విధించిన ఈ తీవ్రమైన తీర్పు అంతర్జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## యూపీఐపై ఛార్జీలు విధిస్తే భారత్‌లో
## మళ్లీ క్యాష్ వినియోగం పెరుగుతుంది: అష్నీర్ గ్రోవర్

ఢిల్లీ: యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు విధించే ఆలోచనపై 'భారత్‌పే' సహ వ్యవస్థాపకుడు అష్నీర్ గ్రోవర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. యూపీఐ సేవలకు రుసుము వసూలు చేస్తే అది పరోక్షంగా పన్ను విధించినట్లేనని వ్యాఖ్యానించారు. ఇప్పటికే విజయవంతంగా పనిచేస్తున్న వ్యవస్థలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు వస్తే ప్రజలు, వ్యాపారులు మళ్లీ నగదు వైపు మళ్లే అవకాశం ఉందని గ్రోవర్ హెచ్చరించారు. దీనివల్ల బ్యాంకులు, వ్యాపార సంస్థలకు నగదు నిర్వహణ ఖర్చులు పెరుగుతాయని చెప్పారు. చివరికి భారత్ మళ్లీ నగదు ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మారే పరిస్థితి రావచ్చన్నారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. రూ.2,000 వరకు యూపీఐ లావాదేవీలపై బ్యాంకులు, చెల్లింపు సంస్థలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి ఛార్జీలు విధించకూడదు. రూపే డెబిట్ కార్డు చెల్లింపులకూ ఇదే నిబంధన వర్తిస్తుంది. అయితే రూ.2,000 దాటిన యూపీఐ లావాదేవీలపై, ముఖ్యంగా వ్యాపారుల చెల్లింపుల విషయంలో ఛార్జీలు విధించే అవకాశం ఉందా అన్నది నోటిఫికేషన్‌లో స్పష్టంగా లేదు. ప్రస్తుతం లావాదేవీ విలువతో సంబంధం లేకుండా యూపీఐపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) లేదు. అయితే రూ.2,000 పరిమితి ఎందుకు పెట్టారన్నదే తన ప్రశ్న అని గ్రోవర్ అన్నారు. రూ.2,000 కంటే ఎక్కువ లావాదేవీలు మొత్తం లావాదేవీల్లో పరిమాణం పరంగా కేవలం 4 శాతమే అయినా.. మొత్తం విలువలో వాటి వాటా 66 శాతంగా ఉందని పేర్కొన్నారు. పెద్ద మొత్తాల యూపీఐ చెల్లింపులపై ఎండీఆర్ విధిస్తే ఆ భారాన్ని వ్యాపారులు వినియోగదారులపై మోపే అవకాశం ఉందని గ్రోవర్ చెప్పారు. లేదంటే ఒకేసారి రూ.12,000 చెల్లించాల్సిన చోట రూ.2,000 చొప్పున పలుమార్లు చెల్లించే పరిస్థితి రావచ్చన్నారు. అదే సమయంలో దుకాణదారులు రూ.2,000 కంటే ఎక్కువ యూపీఐ చెల్లింపులను స్వీకరించకుండా నగదు అడిగే అవకాశం ఉందని చెప్పారు. అప్పుడు నగదు అవసరం పెరుగుతుంది. మరిన్ని ఏటీఎంలు, నగదు నిర్వహణ కేంద్రాలు అవసరమవుతాయని తెలిపారు. యూపీఐపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ వల్ల అసలు ఎవరికి నష్టం జరుగుతోందో చెప్పాలని గ్రోవర్ ప్రశ్నించారు. రిజర్వ్ బ్యాంక్ నుంచి ప్రభుత్వానికి రూ.2.87 లక్షల కోట్ల మిగులు బదిలీ జరిగిందని, లిస్టెడ్ బ్యాంకుల మొత్తం లాభాలు రూ.4.11 లక్షల కోట్లుగా ఉన్నాయని గుర్తుచేశారు. ఎన్‌పీసీఐ ప్రీ-ట్యాక్స్ మిగులు కూడా రూ.1,888 కోట్లుగా ఉందని పేర్కొన్నారు.

## ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు.
# కాంగ్రెస్ ఓటమి ఖాయం: కవిత

హైదరాబాద్: ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పెట్టుకున్న ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. వారిని చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వాములుగా చూస్తామని కవిత చెప్పారు. ఉద్యోగులను గౌరవించేలా, వారు సంతోషంగా పనిచేసేలా తమ ప్రభుత్వం విధానాలు రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధ్యాయులు ఉద్యోగం కన్నా ఉద్యమానికే ప్రాధాన్యం ఇచ్చి పోరాడారని కవిత గుర్తు చేశారు. రాష్ట్రంలో 630 మండలాలకు కేవలం ఎనిమిది మంది పర్మినెంట్ మండల విద్యాధికారులు (ఎంఈవోలు) ఉండటం విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉచిత, నాణ్యమైన విద్య అందాలంటే బలమైన యంత్రాంగం అవసరమని అన్నారు. విద్యార్థుల వివరాలు, రిపోర్టుల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్న పాఠశాలల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. ఉద్యోగుల సహకారం లేకుండా ప్రభుత్వం ఏ కార్యక్రమాన్నీ సమర్థంగా అమలు చేయలేదని కవిత అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు కూడా ఆశించిన స్థాయిలో లేదని విమర్శించారు. మైకుల ముందు ఎన్ని గొప్పలు చెప్పినా పెన్షన్లు, యూరియా, రైతులకు విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల ముందు పీఆర్సీ, డీఏలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు వాటిపై స్పందించలేదని అన్నారు.

## ఏపీలో నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..
## 892 పోస్టులకు ఏపీపీఎస్సీ నోటిఫికేషన్లు

అమరావతి: ఏపీలో నిరుద్యోగులకు గుడ్‌న్యూస్. వివిధ శాఖల్లో మొత్తం 892 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ వేర్వేరుగా నోటిఫికేషన్లు జారీ చేసింది. వీటిలో 163 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ కూడా ఉంది. ఈ మేరకు వివరాలను ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. గ్రూప్-1 పోస్టులకు అక్టోబర్ 6 నుంచి 27 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. దీని ద్వారా భర్తీ చేయనున్న వాటిలో డిప్యూటీ కలెక్టర్లు 11, ట్యాక్స్ సర్వీసెస్ అసిస్టెంట్ కమిషనర్లు 14, డీఎస్పీ సివిల్ 36, డీఎస్పీ కమ్యూనికేషన్స్ 3, డీఈవోలు 14, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్లు 1, ఆర్టీవోలు 3, డిప్యూటీ రిజిస్టర్ కోఆపరేటివ్ సర్వీసెస్ 15, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-2 పోస్టులు 12, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ 2, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ 3, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ 14, డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ 35 పోస్టులు ఉన్నాయి. మిగిలిన 729 పోస్టుల భర్తీకి అర్హత, నియామక పరీక్షల వివరాలు, ఇతర అంశాలను ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. వీటి కోసం అక్టోబర్ 16 నుంచి నవంబర్ 5 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.3.50 లక్షల ఎల్ ఓ సి పత్రం అందజేసిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నకిరేకల్ మండలం కడపర్తి గ్రామానికి చెందిన బట్టు నరహరి కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.3,50,000/-ల ఆర్థిక సహాయ మంజూరు పత్రాన్ని (కాపీ) మంగళవారం వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసాగా నిలుస్తోందని, ఆపద సమయంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. .ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : కేతేపల్లి మండలం చీకటిగూడెం గ్రామానికి చెందిన వార్డు మెంబర్ వడ్డె ప్రభాకర్ , విద్యా కమిటీ చైర్మన్ కందుకూరి నాగయ్య , వస్కుల వెంకన్న , వడ్డె ఎల్లేశ్ , వడ్డె రాంబాబు , వడ్డె మాణిక్యం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పాలనకు ఆకర్షితులై పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు.

## విద్యార్థులపై శ్రద్ధ.. పాఠశాలపై బాధ్యత!

### సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు చేతుల మీదుగా షూస్ పంపిణీ, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం





**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 15 (లోకల్ గైడ్ న్యూస్):** విద్యార్థుల సంక్షేమం, పాఠశాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ భజ్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని బొక్కలతండా ఎంపీపీఎస్ పాఠశాలలో మంగళవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు చేతుల మీదుగా విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ విద్యార్థులకు స్వయంగా షూస్ అందజేసి, చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటే వారు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై, ఉత్సాహంగా విద్యను అభ్యసించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పాఠశాలల్లో అవసరమైన సదుపాయాల కల్పనకు గ్రామపంచాయతీ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం సర్పంచ్ హనుమంతరావు పాఠశాల ఆవరణలో పూల మొక్కలు నాటారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా పాఠశాల పరిసరాలను ఆహ్లాదకరంగా మార్చడంతో పాటు విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో మొక్కలు నాటినట్లు తెలిపారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను విద్యార్థులు, ఉపాధ్యాయులు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల చదువు, సంక్షేమంతో పాటు పాఠశాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇస్తామని సర్పంచ్ స్పష్టం చేశారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలకు తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయలక్ష్మి, మంగీలాల్, అంగన్వాడీ టీచర్ రజని, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గడ్డకు తిరుగుబాటు నేర్పింది కమ్యూనిస్టుల సాయుధ పోరాటమే

### నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు




**లోకల్ గైడ్ సెప్టెంబర్ 15 కురవి** : మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లో తెలంగాణ గడ్డపై ప్రజలకు తిరగబడే ధైర్యాన్ని, ప్రశ్నించే తత్వాన్ని నేర్పింది కమ్యూనిస్టుల రైతాంగ సాయుధ పోరాటమేనని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు కొరవి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 78వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమరవీరుల స్తూపానికి పూలమాలవేసి, అరుణ పతాకాన్ని ఎగురవేసిన సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై దొరల,దేశముకుల,జాగిర్దారుల ధమనకాండపై,రజాకార్ల రాక్షసత్వానికి వ్యతిరేకంగా మట్టి మనుషులకు తిరుగుబాటు తత్వాన్ని నేర్పి ఎర్రజెండా నాయకత్వంలో భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచిత పోరాటం చేసి నాలుగువేల మంది ప్రాణాల బలిదానాలతో,3000 గ్రామాలను విముక్తి చేసి,పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి,దొరలను నగరాల వైపు పారదోలి, రజాకార్ల దాష్టికాలను ఎదుర్కొని నిజాం తోకముడిచే విధంగా అజరామర పోరాటాన్ని నిర్వహించిన ఫలితంగానే నాటి హైదరాబాదు భారత్ యూనియన్ లో కలిసిందనేది చారిత్రక సత్యమని, అలాంటి చరిత్రను మసిపూసి మారేడు కాయలు చేసే విధంగా బిజెపి లాంటి మతతత్వ పార్టీలు చేసే ప్రయత్నాలను ప్రగతిశీల శక్తులు తిప్పి కొట్టాలని కోరారు సాయిధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చి, సెప్టెంబర్ 17 విలీన దినాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు, కురవి పట్టణ కార్యదర్శి తురక రమేష్,బుడమ వెంకన్న,దూది కట్ల సారయ్య, కన్నె వెంకన్న,కలగూర నాగరాజు, రామగోని రవి, బొల్లం అనిల్, బొడ్డు ఉదయ్, కాట్యాల వీరన్న, పాపయ్య, సూరి, దుశీద్ర వేణు,సంజయ్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

### కంచన్‌పల్లిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**మిడ్జిల్ సెప్టెంబర్ 15(లోకల్ గైడ్ ):** మండలంలోని కంచన్‌పల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మంగళవారం భూమిపూజ నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంటి నిర్మాణానికి శాస్త్రోక్తంగా భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం దోహదపడుతుందని పేర్కొన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తయ్యేలా సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపురంలో ఘనంగా వినాయక ఉత్సవాలు

### వినాయకుడిని దర్శించుకుని,అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 15 (లోకల్ గైడ్ న్యూస్):** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం భక్తులతో సందడిగా మారింది. గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు సోమవారం సాయంత్రం వేళ వినాయక మండపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గుడిపూడి తిరుమల రావు వినాయకుడిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు వినాయక విగ్రహ ప్రతిష్ఠ కొరకు రూ.5,000 ఆర్థిక సహాయం అందజేసిన గుడిపూడి తిరుమల రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం పిట్టల మధు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో తిరుమల రావు పాల్గొన్నారు. భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించి, కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. వినాయక చవితి వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుడిపూడి తిరుమల రావు మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రామకృష్ణాపురం గ్రామ ప్రజలతో పాటు సింగరేణి మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి--సమృద్ధులతో జీవించాలని ఆకాంక్షించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో కొనసాగాలని కోరారు. యువత, ప్రజలు ఉత్సవాల్లో ఐకమత్యంతో పాల్గొని ఆధ్యాత్మికతతో పాటు సామాజిక స్ఫూర్తిని చాటాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే పండుగలు ప్రజల మధ్య అనుబంధాలను మరింత బలోపేతం చేస్తాయని, ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. భక్తుల కోసం అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని, సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వొరికొర్ల వీరభద్రం, షేక్ హాజిమియా, పొట్లకాయల మహేష్, సామినేని తిరుపతి రావు, పిట్టల మధు, అడప వెంకటేశ్వర్లు, సంతోష్, సురేష్, చిన్న వెంకన్న, సాయికుమార్, కళ్యాణ్, కార్తీక్, చింతకాయల రామకృష్ణ, వాసు రమేష్, దొడ్డ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ టీఆర్ఎస్ ఇంఛార్జ్‌గా వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్

### పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తా

### అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు




**లోకల్ గైడ్ సైబరాబాద్:** తెలంగాణ రక్షణ సేన ఉమ్మడి గ్రేటర్ హైదరాబాద్ ఇంఛార్జ్‌గా శేరిలింగంపల్లికి చెందిన వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జీహెచ్ఎంసీ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్,ప్రాంతాల బాధ్యతలను ఆయనకు అప్పగించారు. ఈ సందర్భంగా వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కీలకమైన బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఏర్పాటైన తెలంగాణ రక్షణ సేనను గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతి డివిజన్, ప్రతి బస్తీలో పార్టీని బలోపేతం చేయడంతోపాటు కార్యకర్తలను సమన్వయం చేసుకొని ముందుకు సాగుతామని చెప్పారు. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పార్టీ సిద్ధాంతాలు, విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పార్టీకి మరింత బలమైన పునాది వేసేందుకు కార్యకర్తలు, నాయకులను కలుపుకొని కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ స్పష్టం చేశారు.

## సేవే పరమావధిగా ప్రజా హృదయాల్లో చెరగని ముద్ర

### నిరుపేదల పెన్నిధి, నిత్య సేవకుడు బిర్రం వెంకటేశ్వరరావు





**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** పదవులు ఉన్నా లేకున్నా ప్రజల కష్టాల్లో తోడుండటమే నిజమైన నాయకత్వ లక్షణం అని నిరూపిస్తున్నారు సీనియర్ నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు. ఆపదలో ఉన్నామంటే చాలు నేనున్నానంటూ ముందడుగు వేసే ఆయన సేవాతత్పరత నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందుతోంది. నిరుపేదల సంక్షేమమే ఊపిరిగా, ప్రజా సేవనే నిత్య కర్తవ్యంగా భావిస్తూ ఆయన చేపడుతున్న కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయి. పండుగ వేళ పేదల ముఖాల్లో చిరునవ్వులు తాజాగా కోయ రంగాపురం పంచాయతీ పరిధిలోని వడ్డెరంగాపురంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన చూపిన ఉదారత స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. పండుగ సంబరం ప్రతి పేద ఇంట్లోనూ వెల్లివిరియాలనే సంకల్పంతో స్వయంగా స్థానిక నిరుపేద మహిళలకు చీరల పంపిణీ చేపట్టారు. పండుగ పూట తమను గుర్తించి బట్టలు అందించడంపై మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. నిరంతర ప్రజా సేవకుడు ఎన్నికలతో సంబంధం లేకుండా, ఏ కష్టం వచ్చినా స్పందిస్తూ ప్రజల మధ్యనే ఉండటం బిర్రం శైలి. వైద్య సహాయం మొదలుకొని పేద కుటుంబాల్లో వివాహాలకు చేయూతనివ్వడం, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందించడంలో ఆయన ఎప్పుడూ ముందంజలో ఉంటారు. కష్టాల్లో ఉన్న పేదవారిని ఆదుకోవడమే దైవకార్యం అని నమ్మే ఆయన వ్యక్తిత్వం అందరి ప్రశంసలు అందుకుంటోంది. కార్యక్రమంలో భాగస్వాములైన ప్రజాప్రతినిధులు వడ్డెర రంగపురంలో జరిగిన ఈ సేవా కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కుర్సం వెంకటేష్, గ్రామ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ మడవి లక్ష్మణ్, వార్డు మెంబర్ మడవి స్వప్న, పల్లపు రాంబాబు, దేరంగుల వెంకటేష్ పాల్గొన్నారు. అలాగే గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వల్లెపు తిరుపతిరావు, 10వ వార్డు మెంబర్ శెట్టిపల్లి కృష్ణారెడ్డి, 3వ వార్డు మెంబర్ మిడియం రాంబాబు, దేరంగుల సురేష్ తదితరులు పాల్గొని బిర్రం వెంకటేశ్వరరావు అందిస్తున్న నిరంతర సేవలను కొనియాడారు.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### నార్నూర్ మండలం జామ్డ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు, గ్రామపంచాయతీ భవనం ప్రారంభం



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 15 :** నార్నూర్ మండలం జామ్డ గ్రామంలో మంగళవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనంతో పాటు ఇందిరమ్మ ఇళ్లను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మరో లబ్ధిదారుడి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ నిర్వహించి, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు కలెక్టర్ చేతుల మీదుగా భూమి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా అందించేందుకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని సొంతింటి కలను సాకారం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం దోహదపడుతుందని తెలిపారు. నూతన గ్రామపంచాయతీ భవనం అందుబాటులోకి రావడంతో ప్రజలకు స్థానిక పాలన, ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, హౌసింగ్ డీఈ షకీర్, ఏఈ రాకేష్, తహశీల్దార్ రాజలింగు, ఎంపీడీవో కే. పుల్లారావు, సర్పంచ్ చందర్ఖాన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

### నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్న.

### రాములబండ గ్రామంలో 107 కోట్లతో డబల్ రోడ్డు పనులు శంకుస్థాపన.

### రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . :** నల్లగొండ మండలం రాములబండ గ్రామ సమీపంలో రూ.107 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు.నల్లగొండ నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు సుమారు రూ.850 కోట్లతో వివిధ రహదారి అభివృద్ధి పనులు చేపడుతున్నామని మంత్రి తెలిపారు.నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ రహదారులను నిర్మించి, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గం పనుల్లో ఇప్పటికే 600 మీటర్ల పురోగతి సాధించామని, అవసరమైన అదనపు నిధులను సమకూర్చుకుని జూలై 2028 నాటికి సొరంగ మార్గాన్ని పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. సొరంగ మార్గం పూర్తితో నల్లగొండ రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించడమే తన ధ్యేయమని పేర్కొన్నారు. నల్లగొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

## బాలన్‌పూర్‌లో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

### గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 15 :** నార్నూర్ మండలంలోని బాలన్‌పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మితో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటిని స్థానిక స్థాయిలోనే పరిష్కరించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. నూతన పంచాయతీ భవనాన్ని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమర్థవంతంగా వినియోగించుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నూతన గ్రామ పంచాయతీ భవనం అందుబాటులోకి రావడంతో ప్రజలకు పాలన మరింత చేరువ కానుందని పేర్కొన్నారు. స్థానిక సమస్యలను పంచాయతీ స్థాయిలోనే పరిష్కరించుకోవడానికి ఈ భవనం ఉపయోగపడుతుందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేస్తూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజలింగు, ఎంపీడీవో పుల్లారావు, సర్పంచ్ ఆత్రం సంగీత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనం ఎరుగని గణేష్ కు నామాజీ ప్రత్యేక పూజలు



**నారాయణపేట సెప్టెంబర్ 15:** నారాయణపేట జిల్లా కేంద్రం, పరిమళపురం (పళ్ళ)లోని మాజీ జనసంఘ సభ్యులు కీ శే ఘన్నశీజయ్ దీక్షిత్ నివాసంలో వెలసిన 803 సంవత్సరాల నాటి మట్టివిగ్రహాని దర్శించి బీజేపీ రాష్ట్ర సీనియర్ నేత,రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజి ప్రత్యేక పూజలు నిర్వహించా రు.విఘ్నాలు తొలగించి సమృద్ధిని ప్రసాదించాలని వేడుకున్నారు.ఈ సంద ర్భంగా పండిట్ విద్యాధర్ దీక్షిత్ నాగురావూ ను శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో జే ఏ సి కన్వీనర్ వెంకట య్య , బీజేపీ జిల్లా మీడి యా కన్వీనర్ కిరణ్ ధగే తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:1.పూజలో పాల్గొన్న నాగురావు నామా జీ

## నేడు ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో మండల క్రీడా పోటీలు

### ఎం ఈ ఓ బాలాజీ

**నారాయణపేట, సెప్టెంబర్ 15:** నారాయణపేట మండ లంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 16 న ఉదయం 9:30 గంటలకు నారాయణపేట మినీ స్టేడియంలో నిర్వ హించనున్నట్లు మండల విద్యాధికారిబాలాజీ,కన్వీనర్ జీ నర్సింలు తెలిపారు. క్రీడాకారులు14 సంవ త్సరాల లోపు విభాగంలో పాల్గొనే వారు 01.01.2013 తర్వాత జన్మించి ఉండాలనీ, 17 సంవత్సరాల లోపు విభాగం:లో పాల్గొనే వారు 01.01.2010 తర్వాత జన్మించి ఉండాలనీ తెలిపారు.బాల బాలికల పెన్ నెంబర్ తో కూడిన బోనఫైడ్ తీసుకొని ఉద యం 9:30 నిమిషాల వర కు మినీ స్టేడియం నారాయ ణపేటకు రావాలనీ మొదట కబడ్డీ పోటీని నిర్వహించ డం జరుగుతుందనీ తెలియజేశారు.

## నేడు నారాయణపేట జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన



**నారాయణపేట సెప్టెంబర్ 15 :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య నేడు నారాయణపేట జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ కమిషన్ చైర్మన్ బుధవారం ఉదయం 10 గంటలకు నారాయణపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌తో పాటు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. సమీక్ష సమావేశానికి జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, డీసీఓలు/ఆర్సీఓలు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తదితర అధికారులు హాజరు కావాలని కలెక్టర్ కోరారు.

ఫోటో రైట్ అప్:3.కలెక్టర్

## గణేశుని పూజిస్తే సకల విఘ్నాలుతొలగుతాయి.

### కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ



**నారాయణపేట, సెప్టెంబర్ 15 :** శ్రీ వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే సకల విఘ్నాలు తొలగి, ప్రజలకు శుభం కలుగుతుందని మూడో వార్డ్ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు విజయ సాగర్ అన్నారు.నారాయణపేట పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి పుష్పాలు, పత్రాలతో పూజలు చేసి వారు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని వారు కోరారు . ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా క్యాంపు కార్యాలయంలో వినాయకుని ప్రతిష్టించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.వినాయకుని ఉత్సవాలలో అందరూ శాంతియుతంగా ఉత్సవాలను జరుపుకునే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులకు సహకరించాలని వారు కోరారు.కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి చెన్నారెడ్డి ప్రతాపరెడ్డి పి చంద్రశేఖర్ రెడ్డి కన్నా జగదీష్ పళ్ళ వెంకట్ రాములు రామ్ రెడ్డి గట్టు రఘు అట్టు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:4.పూజలు చేస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు

## పోలీస్ హెడ్ క్వార్టర్ లో మట్టి గణపతికి పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ దంపతులు



**నారాయణపేట సెప్టెంబర్ 15 :** నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాల యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. కార్యాలయం లో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహం వద్ద జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ దంపతులు, పోలీసు అధి కారులు, సిబందితో కలిసి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు తీసుకొన్నా రు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకో వాలని, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుం డా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపా లని మహాగణపతిని మన స్ఫూర్తిగా కోరుకుంటూ, ముఖ్యంగా నారాయణపేట జిల్లా పరిధిలోని ప్రజలలో ఉన్న సోదరభావం, ఐక్యత ఎంతో సంతోషాన్ని కల్పి స్తుంది అని పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల వద్ద నిర్వాహ కులు, యువత పోలీస్ వారి సూచనల ప్రకారం జాగ్రత్తలు తీసుకుంటున్నా రని అన్నారు. ఇదేరీతిలో ఈరోజు నుండి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించా లని ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ పూజా కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, విజయ్ భాస్కర్, సీఐ శివశంకర్, టౌన్ లు వెంకటేశ్వర్లు, భాగ్య లక్ష్మీ రెడ్డి, లు శ్వేత, శిరీష, ఆర్ముడు రిజర్వు పోలీస్ సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:5.పూజలు నిర్వహించిన ఎస్పి దంపతులు

## అర్హులైన పేదలందరికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తాం

### కాంగ్రెస్ పార్టీ 65వ డివిజన్ అధ్యక్షులు షేక్ జహంగీర్.

### జల్ పల్లి 65వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ జహంగీర్ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ.





మహేశ్వరం, ( లోకల్ గైడ్ ): అర్హులైన పేదలందరికి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయటం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జల్ పల్లి 65వ డివిజన్ అధ్యక్షులు షేక్ జహంగీర్ అన్నారు. మంగళవారం జలపల్లి, శ్రీరామ్ కాలనీలో అర్హులైన లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి అర్హులైన పేదలకు కొత్త (స్మార్ట్ ) రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రజా సంక్షేమ పథకాలను అందజేయటం జరుగుతుందన్నారు. అనంతరం జల్ పల్లి చెరువు వద్ద గణేష్ నిమజ్జనం కోసం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లపై జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ కాలనీ మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాలశ్రీనివాస్ ,బాబు, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మస్నా రవి ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాలాజీ ,ప్రవీణ్ గౌడ్, మల్లు ,జీహెచ్ఎంసీ సిబ్బంది బుడుమాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాగోబాకు మహబూబాబాద్ ఎమ్మెల్యే దంపతుల పూజలు

### ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



అదిలాబాద్ ఉట్నూర్, సెప్టెంబర్ 15( లోకల్ గైడ్): అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండ ల ం కేస్లాపూర్(ఖవంశ్రీఖజూబతీ)లోని ఆదివాసుల ఆరాధ్య దేవుడు నాగోబాకు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, ఆయన సతీమణి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఉమా నాయక్ ప్రత్యేక పూజలు చేశారు. అదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన వారు రాత్రికి కేస్లాపూర్ చేరుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావు లు స్వాగతం పలికారు. నాగోబాకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నాగోబా దేవుడి చరిత్రను మహబూబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ దంపతులు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మెస్రం వంశస్థులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ దంపతులు మాట్లాడుతూ.. నాగోబాను దర్శించుకోవాలని ఎన్నో రోజుల కల నెరవేరిందని, నాగోబా ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని దేవుడిని కోరుకున్నానని అన్నారు. ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సఖి సెంటర్‌ను సందర్శిం చిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట సెప్టెంబర్ 15:**నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద ఉన్న సఖి (వన్ స్టాప్) సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళవారం ఆకస్మికంగా సందర్శించా రు.ఈ సందర్భంగా సఖి సెంటర్‌లోని షెల్టర్ గది, కౌన్సిలింగ్ గది, మీటింగ్ హాల్‌తో పాటు పై అంతస్తు లో నిర్వహిస్తున్న షీ టీం విభాగాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారి (డీ డబ్ల్యు ఓ) రాజేందర్ గౌడ్‌తో కలిసి సఖి సెంటర్ సిబ్బందితో మాట్లాడి కేంద్రం నిర్వహణ తీరును అడిగి తెలుసుకు న్నారు.సెంటర్‌లోని హాజరు రిజిస్టర్, వివిధ రికార్డులను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీ లించారు. ఇప్పటివరకు సఖి సెంటర్ ద్వారా ఎంత మంది బాధితులకు సేవలు అందించారనే వివరాలతో పాటు, గత నెల రోజులుగా ఎంతమంది బాధితులు సెంటర్‌ను ఆశ్రయించారనే సమాచారాన్ని అడిగి తెలు సుకున్నారు.సెంటర్‌కు ఎక్కువగా ఎలాంటి కేసులు వస్తున్నాయని, బాల్య వివా హాలకు సంబంధించిన కేసు లు ఎన్నినమోదయ్యాయని కలెక్టర్ ప్రశ్నించగా, వివాహా ల సీజన్‌లో బాల్య వివాహా లకు సంబంధించిన కేసులు ఎక్కువగా వస్తుంటాయని సెంటర్ బాధ్యురాలు క్రాంతి రేఖ వివరించారు.సఖి సెంటర్‌లో నమోదైన గృహ హింస, లైంగిక దాడులు, వరకట్న వేధింపులు,పోక్సో, అదృశ్యం, అపహరణ, మోసం, ప్రేమ వివాహాలు, ఆశ్రయం కల్పించిన కేసు లు, కౌన్సిలింగ్, వైద్య సేవ లు, ప్రస్తుతం విచారణలో ఉన్న కేసులకు సంబంధించి న వివరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.బాధితులకు సఖి సెంటర్‌లోనే భోజనం అందించేలా కిచెన్ గదిని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలా గే సెంటర్ పై అంతస్తులో నిర్వహిస్తున్న షీ టీం విభా గాన్ని ఇతర అనువైన ప్రదే శానికి తరలించే అంశంపై డీ డబ్ల్యు ఓ తో చర్చించా రు.కోస్గి ప్రాంతం నుంచి వచ్చే బాధితులకు నారా యణపేట కంటే మహబూ బ్‌నగర్‌కు చేరుకోవడం సులభంగా ఉంటుందని పేర్కొన్న కలెక్టర్, మహబూ బ్‌నగర్ సఖి సెంటర్ నిర్వా హకులతో మాట్లాడి కోస్గి ప్రాంతానికి చెందిన బాధి తులకు అక్కడే అవసర మైన ఆశ్రయం, సేవలు అందించేలా చర్యలు తీసు కోవాలని డీ డబ్ల్యు ఓ కు సూచించారు.అలాగే చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (జఔజ)కి సంబంధించిన కేసుల సంఖ్య, గత రెండు నెలల్లో నమోదైన కేసుల పూర్తి వివరాలను తనకు సమర్పించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సఖి సెంటర్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు వెంటనే తగిన చర్యలు చేపట్టాలని డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బాధితులకు అవసరమైన సేవలు సత్వరమే అందేలా సఖి సెంటర్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆమె సూచించారు.

# బిఆర్ఏఓయూ లో నూతన కోర్సులు.

### మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు

### సెప్టెంబర్ 30 వరకు ప్రవేశాలు.

### డాక్టర్ బి. ధర్మ నాయక్.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ .** : విద్యను ప్రతి ఒక్కరికీ చేరువ చేయడంతో పాటు విద్యార్థుల్లో నైపుణ్యాలను, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (బిఆర్ఏఓయూ) ఆధునిక అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులు, విద్యా విధానాలను అమలు చేస్తోందని విశ్వవిద్యాలయ ఎడ్యుకేషన్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ బి. ధర్మ నాయక్ తెలిపారు. మంగళవారం నల్లగొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యయన కేంద్రశీలో కౌన్సిలర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ బి. ధర్మ నాయక్ మాట్లాడారు.2026 విద్యా సంవత్సరానికి యూజీ, పీజీ,డిప్లొమా,సర్టిఫికెట్ తదితర కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని, అర్హులైన విద్యార్థులు సెప్టెంబర్ 30లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ విధానంలో విద్యార్థులు తమకు అనుకూలమైన సమయంలో, సొంత వేగంతో చదువుకునే అవకాశం ఉంటుందన్నారు.ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అనుగుణంగా నూతన కోర్సులు విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి ఆధ్వర్యంలో మారుతున్న కాలానికి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అనుగుణంగా నూతన కోర్సులను రూపొందిస్తున్నట్లు తెలిపారు. యూజీ, పీజీ కోర్సులతో పాటు డిప్లొమా, సర్టిఫికెట్, నైపుణ్యాధారిత కోర్సులకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.సాంకేతికతను వినియోగించి విద్యను మరింత సులభతరం చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. మహిళా విద్యార్థులకు వ్యాపార నైపుణ్యాలపై శిక్షణ మహిళా విద్యార్థుల్లో వ్యాపార ఆలోచనలను ప్రోత్సహించి, వారిని భవిష్యత్ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు బిఆర్ఏఓయూ--డబ్ల్యు ఈ హబ్ సంయుక్తంగా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. “మీ ఆలోచనను వ్యాపారంగా మార్చండి..మేము మీకు సహాయం చేస్తాము” అనే నినాదంతో రూపొందించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు వ్యాపారాభివృద్ధి, ఆవిష్కరణలు, నైపుణ్య శిక్షణ, మార్గదర్శకత్వం అందించనున్నట్లు పేర్కొన్నారు.యూనివర్సిటీతో వివిధ సంస్థలతో ఒప్పందాలు.. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు విద్యార్థులకు చదువుతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డాక్టర్ ధర్మ నాయక్ తెలిపారు.ఇప్పటికే టీసీఎస్, ఐకాన్, రామానంద తీర్థ ఇన్‌స్టిట్యూట్, రాశి, వి-హబ్ వంటి సంస్థలతో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు గుర్తుచేశారు.ప్రతి విద్యా సంవత్సరంలో నల్లగొండ జిల్లా నుంచి యూజీ, పీజీ ప్రవేశాలు అత్యధికంగా ఉంటాయని, ఈ ఏడాది కూడా అడ్మిషన్లలో నల్లగొండ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే. శ్రీనివాసరాజు, రీజినల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ అనిల్ బొజ్జ, కళాశాల కో-ఆర్డినేటర్ డాక్టర్ భూక్యా వీరన్న, డాక్టర్ సుంకరి రాజారామ్,అధ్యయన కేంద్రాల కౌన్సిలర్లు,నరేంద్ర పద్మ శంకర్ ఉస్మాన్ పాషా నగేష్ బద్దం మహేష్, బద్దం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి: ఎమ్మెల్యే



ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 15: సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. ఆదిలాబాద్లోని క్యాంపుదకార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల కలను సాకారం చేయడం లేదని ఆరోపించారు. భాజపా అధికారంలోకి వస్తే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామనిపేర్కొన్నారు. ప్రధాని మోదీ 28 ఏళ్లుగా విజయవంతంగా పాలన కొనసాగిస్తున్నందున ఈనెల 17 నుంచి సేవా సంకల్ప్ కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అశోక్, జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం, నాయకులు సుభాష్, దేవన్న, శేఖవత్, శైలెందర్ తదితరులు పాల్గొన్నారు.

## హామీల మోసంపై రైతు కూలీల సమరభేరి

### 28న ఖమ్మంలో భారీ బహిరంగ సభ.. ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్ పిలుపు



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 15 (లోకల్ గైడ్ న్యూస్) :** రైతాంగానికి ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నాయని ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్ విమర్శించారు. రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు ఈనెల 28న ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఏఐకేఎంఎస్ నాలుగో జాతీయ మహాసభల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ సభకు రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. 29, 30 తేదీల్లో ఖమ్మంలో జరిగే జాతీయ మహాసభలను కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా కారేపల్లి మండలం పేరుపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించి వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.ఎన్నికలకు ముందు పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తామని ప్రభుత్వాలు హామీ ఇచ్చాయని ప్రకాష్ గుర్తుచేశారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా తీసుకొచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలను, నాలుగు లేబర్ కోడులను రద్దు చేస్తామని ప్రకటించినప్పటికీ, ఆ హామీల అమలులో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు.హామీల అమలు లేక రైతాంగం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, వ్యవసాయ రంగాన్ని కాపాడటంతో పాటు రైతు కూలీల హక్కుల పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం 28న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేసి ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాలని వై. ప్రకాష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, అల్లం గురువయ్య, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, పద్మ, సుగుణ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అప్పక్ పల్లి స్టేజ్ దగ్గర ఎక్స్ప్రెస్ ,డీలక్స్ బస్సులను ఆపాలి



**నారాయణపేట సెప్టెంబర్ 15 :** నారాయణపేట మండలం అప్పక్ పల్లి స్టేజ్ దగ్గర ఎక్స్ప్రెస్ ,డీలక్స్ బస్సులను ఆపాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ,పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్య దర్శి ఎస్. సాయికుమార్ కోరారు.ఈ సందర్భంగా నారాయణపేట ఆర్టీసీ డిపో మేనేజర్ యాకయ్య కు వినతి పత్రంసమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణ పేట జిల్లా మండలం లోని అప్పక్ పల్లి గ్రామం చుట్టూ ఉన్న దాదాపుగా 10 నుంచి 12 గ్రామాల ప్రజలు హైదరాబాద్, మహబూబ్న గర్ కు వెళ్లడానికి అప్పక్ పల్లి స్టేజ్ దగ్గరకే వచ్చే పరిస్థితి ఉన్నదన్నారు. కానీ ఎక్స్ప్రెస్, డీలక్స్ బస్సుల ను ఆ స్టేజ్ దగ్గర ఆపకపో వడంతో చాలా సందర్భాల్లో ప్రజలు ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉన్నదన్నారు. ప్రయాణికుల సౌకర్యం కోసం తప్పకుండా ఆర్టీసీ అధికారులు ఎక్స్ప్రెస్, డీలక్స్ లను జాజాపూర్ , అండ్ అప్పక్ పల్లి స్టేజ్ దగ్గర ఆపాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, పివై ఎల్ నాయకులు బాలు , కవిత తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:7.డి ఎం కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు


## గణేష్ మండప నిర్వాహ కులు అప్రమత్తంగా ఉండాలి: సీఐ శివశంకర్



**నారాయణపేట సెప్టెంబర్ 15 :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను నారాయ ణపేట సీఐ శివశంకర్, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు సంద ర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మండపాల వద్ద నిర్వహి స్తున్న పాయింట్ బుక్స్‌ను తనిఖీ చేసి, నిర్వాహకు లకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడు తూగణేష్ మండపాల వద్ద 24 గంటలూ కనీసం ఇద్దరు నిర్వాహకులు తప్పనిసరి గా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. మండపాల వద్ద ఫైర్ సేఫ్టీకి సంబం ధించిన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ వైర్లు, షార్ట్ సర్క్యూట్ తదితర ప్రమాదాలకు అవకాశం లేకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలీసులు మండపాల వద్ద పాయింట్ బుక్స్ తనిఖీకి వచ్చినప్పుడు నిర్వా హకులు పూర్తి సహకారం అందించాలని, విగ్రహాలు, మండపాల వద్ద చోరీలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సాయంత్రం వేళ గణేష్ విగ్రహాలను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా క్రమశిక్షణతో ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద నిర్వహిం చే కార్యక్రమాల్లో మహిళల పట్ల గౌరవంగా వ్యవహరిం చాలని, ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించా లని ఎస్ఐ వెంకటేశ్వర్లు సూచించారు.గణేష్ విగ్రహాల శోభాయాత్రలు, ఉత్సవాల సందర్భంగా డీజేలకు అనుమతి లేదని, ఎవరూ డీజేలు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. అలాగే రాత్రి 10 గంటల తర్వాత సౌండ్ బాక్సులను తప్పనిసరిగా నిలిపివేయాలని, పరిసర కాలనీల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శబ్ద నియంత్రణ నిబంధన లు పాటించాలని సూచించారు.గణేష్ ఉత్సవాలను ప్రజలందరూ సంతోషంగా, భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావర ణంలోనిర్వహించుకోవాలని సీఐ కోరారు.ఈ తనిఖీల్లో గణేష్ మండపాల నిర్వా హకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:6.గణేష్ మండపాలను సందర్శించిన సి ఐ, ఎస్సై

## పేట జిల్లాను కరువు జిల్లా గా ప్రకటించాలి



**నారాయణపేట సెప్టెంబర్ 15 :** తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం నారాయణ పేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకో వాలి అని సామాజిక కార్య కర్త హెచ్. నర్సింహా బిజ్వార్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఖరీఫ్ సీజన్ లో వర్షాలు సరియైన సమ యంలో కురవక రైతులు పత్తి,ఆముదం ,కంది విత్తనాలు ఒకటికి రెండుసార్లు నాటరని తెలిపారు.మొలిచిన మొలకలు వర్షం కురవకపో వడం వలన మొక్కలు ఎండిపోతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎకరాకు 10 క్వింటాలు పత్తి వచ్చేది ఈ సంవత్సరం ఒకటి,రెండు క్వింటాలు మాత్రమే వచ్చే పరిస్థితి ఉంది అని రైతులు అంటున్నారని తెలిపారు. వర్షాలు లేక పత్తి,ఆముదం పంటలు మొగ్గ, పూత, కాయ దశలోనే ఎండిపోతు న్నాయి అన్నారు. బోరు బావులలో నీళ్ళు బంద్ కావడం వలన వరి పొలా లు కూడా ఎండిపోతున్నా యి అని ఆందోళన వ్యక్తం చేశారు.విత్తనాలకు, రసాయన ఎరువులకు, పిచికారిమందులకు,కూలీలకు కలిపి ఎకరాకు 35వేల వరకు పెట్టుబడి అయితే ఆ పంటలు అమ్మితే 15వేలు కూడా వచ్చే అవకాశం లేదు అని అన్నారు. ఈ పరిస్థితి నుండి రైతులు గట్టేకలంటే ప్రభుత్వం ఎకరా కు 20 వేల పంట నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఎల్ నినో లాంటి విపత్తుల నుండి రైతులను కాపాడు కోవడం కోసం పంట బీమా సౌకర్యం కల్పించాలని ,అదే విధంగా గతంలో రెండు లక్షల రుణమాఫీ కానీ రైతు లకు రుణమాఫీ చేయాలని, రైతు భరోసా సరియైన సమయనికి ఇచ్చి రైతుల ను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు చిన్న నర్సింహా, రామాంజనేయులు, తాయప్ప, మ్యాకలి ఆంజనేయులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:8.సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహా

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## బండపల్లి గ్రామ పంచాయతీకి మైక్ సెట్ వితరణ

ఔదార్యం చాటుకున్న దాతలు..



**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 15:** పాన్ గల్ మండలం బండపల్లి గ్రామ పంచాయతీకి 30 వేల విలువ గల మైక్ సెట్ ను మంగళవారం దాతలు వితరణ చేశారు. అదే గ్రామానికి చెందిన కొమారి రఘుపతి నాయుడు, జ్ఞానమూర్తి , సూర్యనారాయణ , వీరాంజనేయులు, శివకుమార్, రాముడు లు స్వంత డబ్బుల తో గ్రామ పంచాయతీకి మైక్ సెట్ ఇచ్చి వారు దాతృత్వం చాటుకున్నారు. గ్రామంలో జాతి పండుగలు, వేడుకలకు గ్రామ ప్రజలకు భక్తి భావాలు పెంపొందించుటకు మైక్ సెట్ ఉపయోగించుకోవాలని వారు సూచించారు. గ్రామపంచాయతీ సెక్రటరీ వసంత,సర్పంచ్ ఆధ్వర్యంలో మైకు ను వినియోగించుకుని కార్యక్రమాలు నిర్వహించుకోవాలని దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉసేనమ్మ లక్ష్మయ్య నాయుడు,నాగరాజు వార్డ్ మెంబర్, తిరుపతయ్య,నరసింహ, శివకృష్ణ, బలరాం, సుధాకర్, బాల గణేష్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ కోసం ఆశీస్సుల దీపం వెలిగిద్దాం.

ఎంపి అరుణ



**నారాయణపేట సెప్టెంబర్ 15:** ప్రధాని నరేంద్రమోడీ 17న జన్మదినం సందర్భం గా ఆశీస్సుల జ్యోతి వెలిగించి వికాసిత్ భారత్ 2047 లక్ష్యం సాధనకు ప్రధాని నరేంద్ర మోదీకి మరింత శక్తి, ఆయుష్షు కోసం ప్రార్థిద్దామని పాలమూరు ఎంపీ డి కే అరుణ పిలుపునిచ్చారు. ప్రజా సేవే దేశ సేవ అని నమ్మిన మన నాయకుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిరంతరం గత 25 ఏళ్లుగా ప్రజా సేవలో అలుపెరుగకుండా సేవలు అంది స్తున్నారన్నారు. కరోనా కష్టకాలంలో కూడా భారత దేశాన్ని ముందుకు నడిపి, ఆత్మవిశ్వాసం తో కరోనా ఎదుర్కొన్నాం. ఉగ్రవాదం పై ఉక్కు పదం మోపి అణిచివేస్తూ అరికడుతున్నారన్నారు.నక్సలిజం ముక్త్ భారత్ లక్ష్యంతో నక్సలిజం అంతం చేశారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంతో అడుగులు వేస్తున్న, మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినంసెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విమోచ న దినోత్సవం రోజునే సాయంత్రం 6గంటల నుంచి 7గంటల మధ్య ఆశీస్సుల దీపం వెలి గిద్దానన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని, దీర్ఘాయుష్షుతో దేశానికి మరింత సేవ చేయాలనీ భగవంతుడిని ప్రార్థిస్తూ వారికీ మరింత శక్తి, ఆయుష్షు ఇవ్వాలని ప్రతి ఒక్కరు తమ ఇండ్ల ముందు ఆశీస్సుల దీపం వెలిగిద్దామని ఆశీస్సుల దీపం నేను వెలిగిస్తున్న, మీరు వెలిగించండనీ కోరారు.

ఫోటో రైట్ అప్:9.ఎంపి అరుణ

## నాబార్డ్ నిధులతో వరి విత్తనోత్పత్తి క్షేత్రాల పరిశీలన



**నారాయణపేట సెప్టెంబర్ 15 :** నాబార్డ్ నిధులతో చేపట్టిన వరి విత్తనోత్పత్తి కార్యక్రమంలో భాగంగా తీలేర్ ,నర్వ మండలాల్లోని విత్తనోత్పత్తి వరి క్షేత్రాలను తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం నారాయణపేట శాస్త్రవేత్త, సమన్వయకర్త డా. ఈటెల సత్యనారాయ ణ పరిశీలించారు. ఈ సందర్భంగా వరి పంటలు ప్రస్తుతం చురుకైన పిలకల దశలో ఉన్నట్లు గుర్తించా రు. పంటల స్థితిగతులను పరిశీలించిన అనంతరం రైతులకు ఎరువుల వినియోగం, సమతుల్య పోషక యాజమాన్యం, తెగుళ్ల మరియు పురు గుల నివారణ చర్యలపై శాస్త్రీయ సూచనలు చేశారు.విత్తనోత్పత్తి క్షేత్రాల్లో పంటను ఆరోగ్యంగా నిర్వహిస్తూ, నాణ్యమైన విత్త నోత్పత్తికి అవసరమైన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను పాటించాలని రైతులకు సూచించారు. నాబార్డ్ సహకారంతో చేపడుతున్న ఈ కార్యక్ర మం ద్వారా రైతులకు నాణ్యమైన వరి విత్తనాన్ని అందుబాటులోకి తీసుకు రావడంతో పాటు, స్థాని కంగా విత్తనోత్పత్తిని ప్రోత్సహించేందుకు కృషి చేస్తోందని డా. ఈటెల సత్యనారాయణ తెలిపారు.

ఫోటో రైట్ అప్:10.వరి పంట పరిశీలించిన శాస్త్రవేత్తలు

# కరువు దెబ్బ.. రైతు కన్నీరు

ఎకరాకు రూ.20 వేల పరిహారం ఇవ్వాలి :

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 15 (లోకల్ గైడ్ న్యూస్) :** ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న కరువు పరిస్థితులతో రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని, సాగుకు నీరందక పొలాలు బీడువారుతున్నాయని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కరువు బారిన పడిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షుడు ముండ్ల ఏకాంబరం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ తీవ్ర నీటి ఎద్దడితో చెరువులు నిండకపోవడంతో రైతులు సాగుకు దూరమవుతున్నారని తెలిపారు. కరువు పరిస్థితులపై ప్రస్తుత శాసనసభ సమావేశాల్లో సమగ్రంగా చర్చించి, రైతులకు ఎకరాకు రూ.20 వేల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సింగరేణి, కామేపల్లి మండలాల్లో వర్షాధార చెరువులే ప్రధాన సాగునీటి వనరులని, ఇతర ప్రత్యామ్నాయ సాగునీటి వసతులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు నీటిని అందిస్తామని పాలకులు చెబుతున్నప్పటికీ, అవసరమైన నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే వెంటనే నిధులు కేటాయించి రెండు మండలాల సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో భూములు ఉన్నప్పటికీ పట్టాలు లేని గిరిజన, గిరిజనేతర పేద రైతులకు ప్రభుత్వ సాయం అందడం లేదన్నారు. యూరియా, ఇతర ఎరువుల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎరువుల యాప్ పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. సింగరేణి మండలంలోని రేలకాయలపల్లి, బాజుమల్లాయిగూడెం, మాణిక్యారం, కోమట్లగూడెం, ఉసిరికాయలపల్లి రెవెన్యూ గ్రామాల్లో పేద రైతుల భూములు నిషేధిత జాబితాలో ఉండటంతో బ్యాంకు రుణాలు పొందలేక, అవసరమైన సమయంలో భూములను విక్రయించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ఉద్యమాలు చేపడతామని బొంతు రాంబాబు హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి కృష్ణ, ఇంజం నాగభూషణం, మండల కార్యదర్శి వజ్జా రామారావు, పాపినేని నాగేశ్వరరావు, కరపటి సీతారాములు, ఎస్.కె. సైదులు, పిప్పాల కృష్ణ, బారు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో 76 వ రోజు కొనసాగిన లయన్స్ క్లబ్ 'అన్న దానం'



**నారాయణపేట సెప్టెంబర్ 15:** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపే ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం 76వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలో కొనసాగింది. ఆరోహి నామాజీ జన్మదినం సందర్భంగా అన్నదానాన్ని స్పాన్సర్ చేశారు.సత్యనారాయణ స్వామి కమాన్ వద్ద బాటసారులకు అన్నదాన కార్య క్రమం నిర్వ హించా రు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవి కుమా ర్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో అవసర మైన వారికి అండగా నిలగ్ వడం, సామాజిక బాధ్యత గా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఫోటోరైట్అప్:11.అన్నదానం చేస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

# రైతు పంటకు కరెంట్ గండం

24 గంటల నిరంతర విద్యుత్ కోసం ఐక్య రైతు సంఘం ధర్నా




**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 15 (లోకల్ గైడ్ న్యూస్) :** రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి మండలం భాగ్యనగర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఎదుట సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ అనుబంధ అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో గంటల తరబడి కోతలు విధించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని పంటలు ఎండిపోతున్న సమయంలో బోర్ల ద్వారా సాగు చేసుకునేందుకు కూడా విద్యుత్ అందకపోవడంతో రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం డివిజన్ నాయకుడు తేజ నాయక్ మాట్లాడుతూ విద్యుత్ కోతలతో రైతులకే కాకుండా సామాన్య ప్రజలకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఎండలు, ఉక్కపోత తీవ్రంగా ఉన్న సమయంలో కరెంట్ లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, అనారోగ్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యుత్ కోతలను నిలిపివేయాలని, రైతుల పంటలను కాపాడేందుకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. కరెంట్ కోతల కారణంగా పంటలు ఎండిపోతే రైతుల నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు పుల్లకాని సత్తిరెడ్డి, రావుల నాగేశ్వరరావు, భూక్య నాగరాజు, అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు గుమ్మడి ఎర్రయ్య, గుమ్మడి నరసింహారావు, రామారావు, కోడెం సీతారాములు, జోగ రవి, దోమల సుజాత, గుమ్మడి శిరీష, స్వర్ణభాకా అనసూయ, మోకాళ్ల కోటయ్య, దోమల కోటయ్య, దోమల నాగేశ్వరావు, గుమ్మడి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సోషల్ మీడియా బాధ్యతలు నవీన్ రాథోడ్‌కు...
# కనకం పవన్ కళ్యాణ్ అభినందనలు

టీపీసీసీ వైరా అసెంబ్లీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కనకం పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు




**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 15 (లోకల్ గైడ్ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకోల్లు గ్రామానికి చెందిన యువ నాయకుడు నవీన్ రాథోడ్‌ను టీపీసీసీ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా నియమించడంపై టీపీసీసీ వైరా అసెంబ్లీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కనకం పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నవీన్ రాథోడ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయి బాధ్యతలు చేపట్టిన నవీన్ రాథోడ్ కాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని కనకం పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. ముఖ్యంగా యువతను పార్టీతో అనుసంధానం చేయడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పార్టీ నాయకత్వం అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ రాష్ట్ర సోషల్ మీడియా విభాగాన్ని మరింత బలోపేతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. నవీన్ రాథోడ్‌కు రాష్ట్రస్థాయి బాధ్యతలు దక్కడం పాపకోలు ప్రాంతంతో పాటు వైరా నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులకు గర్వకారణమని కనకం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఆయన భవిష్యత్ రాజకీయ ప్రస్థానం విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా డా. చెంబెటి మృత్యుంజయరావు

బీసీల హక్కులు, సంక్షేమం కోసం మరింత క్రియాశీలకంగా పనిచేస్తా: డా. మృత్యుంజయరావు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ చెంబెటి మృత్యుంజయరావును నియమించింది. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య సెప్టెంబర్ 13న నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.తెలంగాణలో బీసీల సంక్షేమం, హక్కులు, సామాజిక న్యాయం కోసం డా. చెంబెటి మృత్యుంజయరావు మరింత క్రియాశీలకంగా పనిచేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆకాంక్షించింది. రాష్ట్రంలోని బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారి హక్కుల సాధనకు కృషి చేయాల్సిన బాధ్యతను ఆయనపై ఉంచింది.ఈ సందర్భంగా డా. చెంబెటి మృత్యుంజయరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన ఆర్. కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్. కృష్ణయ్య జన్మదినం సందర్భంగా తనకు ఈ కీలక బాధ్యతలు అప్పగించడం ఎంతో ఆనందంగా, గౌరవంగా భావిస్తున్నాననిఅన్నారు.తెలంగాణలో బీసీల సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని డా. మృత్యుంజయరావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘాన్ని మరింత బలోపేతం చేసి, బీసీల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ బీసీల హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. బీసీ సంఘాలు, నాయకులు,కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆర్ కృష్ణయ్య కుమారుడు డా. ర్యాగ అరుణ్ కుమార్వర్కింగ్ ప్రెసిడెంట్. నేషనల్ బిసి వెల్ఫేర్ అసోసియేషన్,పాటుపలువురుబిసిసంఘాలనాయకులు,ప్రతినిధులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు. నూతనబాధ్యతల్లోడా.మృత్యుంజయరావు విజయవంతంగా కొనసాగాలని వారు ఆకాంక్షించారు

## బీజేపీ మోర్చాలకు నూతన అధ్యక్షుల నియామకం

గిరిజన మోర్చా అధ్యక్షుడిగా బాణావత్ లాలు నాయక్..

బీసీ మోర్చా అధ్యక్షుడిగా గండికోట జంగయ్య







లోకల్ గైడ్ ఆమనగల్, సెప్టెంబర్ 15: ఆమనగల్లు మండల బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో గిరిజన మోర్చా మండల అధ్యక్షుడిగా బాణావత్ లాలు నాయక్, బీసీ మోర్చా మండల అధ్యక్షుడిగా గండికోట జంగయ్యను నియమించారు. బీజేపీ నాయకులు తల్లోజు ఆచారి పిలుపు మేరకు మండల అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్ కేకే నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ గిరిజనులు, బీసీల అభ్యున్నతికి శ్రద్ధతో పనిచేస్తామని, పార్టీ విధివిధానాలకు అనుగుణంగా వారి భవిష్యత్తు కోసం కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోరేటి నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి సురిగి జగన్‌గౌడ్, ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీనివాస్, గొడుగు రమేష్, జిల్లా బీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు ఆకటి మల్లేష్, మంగళపల్లి ఉపసర్పంచ్ శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, నరేష్ నాయక్, పోలేపల్లి శ్రీశైలం, వరికుప్పల గిరి, బీజేవైఎం నాయకులు వరికుప్పల రాఘవేందర్, వెంకటేష్, రాము, వరికుప్పల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన అన్నారం సర్పంచ్ లావణ్య రామకృష్ణ



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ):** గ్రామపంచాయతీ నిధులతో అన్నారం గ్రామంలోని 3వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామ ప్రజల పారిశుధ్య సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టిన ఈ పనులతో మురుగు నీటి సమస్యకు పరిష్కారం లభించనుందని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీఓ జయంత్ రెడ్డి హాజరై డ్రైనేజీ పనులను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ లావణ్య రామకృష్ణ, ఉప సర్పంచ్ వి. శివశంకర్ యాదవ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాఘవేందర్, 5వ వార్డు సభ్యుడు జి. పవన్ కుమార్, 2వ వార్డు సభ్యుడు జి. శ్రీశైలం యాదవ్, 4వ వార్డు సభ్యుడు ఎం. గౌరీ శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## సూరసముద్రం వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన





**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 15:రంగారెడ్డి జిల్లా :** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సూరసముద్రం (చెరువు) వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ మంగళవారం పరిశీలించారు. కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సంతోష్ రెడ్డితో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సందర్భంగా పత్య నాయక్ మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని కోరారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు ముక్తాల వెంకటయ్య, నాగిళ్ల జగన్, అనుష శ్రీశైలం, ఎర్రవోలు మహేష్, ధోలీ మల్యా నాయక్, నాయకులు సురేష్ నాయక్, ధోని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో హిందీ దినోత్సవ వేడుకలు

ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు





**( లోకల్ గైడ్ షాద్ నగర్ ):** స్థానిక కృష్ణవేణి ఉన్నత పాఠశాల భాగ్యనగర్ మంగళవారం పాఠశాల ఆవరణలో హిందీ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థుల విద్యార్థులు హిందీ వాసుల సంబంధించిన ఉపన్యాసాలను మరియు నాటికలను ఎంతో చక్కగా ప్రదర్శించారు హిందీ భాష వివిధ భాషల ప్రజలకు ఒక వంతెన మాదిరిగా ఉంటుందని స్వేచ్ఛగా వారు తమ యొక్క భావాలను తమ మాతృభాష రానివారికి వ్యక్తపరిచే విధంగా ఉంటుందని హిందీ భాషను అందరు చదవడం మాట్లాడడం నేర్చుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా మాట్లాడుతూ హిందీ ప్రాముఖ్యతను చక్కగా వివరించారు ప్రిన్సిపల్ మాట్లాడుతూ... హిందీ భాషా దినోత్సవం ను ప్రతి సంవత్సరం సెప్టెంబరు 14న జరుపుకుంటారు భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహద పడినందున గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 351 వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచారు. అప్పటి నుంచి ప్రతి ఏటా ఈ రోజున హిందీ భాషా దినోత్సవమును జరుపుకుంటారు.అని తెలియపరచారు. హిందీ దినోత్సవం పురస్కరించుకుని పాఠశాల హిందీ ఉపాధ్యాయులను సన్మానించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఆమనగల్లు లో గణపయ్య సందడి

గణపయ్య నామస్మరణతో మార్మోగుతున్న ఆమనగల్లు!

వాడవాడలా కొలువుదీరిన గణనాథుడు.. భక్తిశ్రద్ధలతో పూజలు ప్రారంభం

పెరిగిన విగ్రహాల సంఖ్య.. పోటాపోటీగా మండపాల అలంకరణలు









**లోకల్ గైడ్ఆమనగల్లు, సెప్టెంబర్ 15:** "జై బోలో గణేష్ మహారాజ్‌కి జై" అంటూ ఆమనగల్లు పట్టణం వినాయక చవితి సందడితో మార్మోగుతోంది. వినాయక చవితిని పురస్కరించుకుని పట్టణంలోని ప్రతి వాడ, కాలనీ, గల్లీతో పాటు దేవాలయాలు, వివిధ సంస్థల వద్ద గణనాథుల విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించి పూజలు ప్రారంభించారు. గతేడాదితో పోలిస్తే ఈసారి గణపతి మండపాల సంఖ్య పెరగడంతో పాటు భారీ విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. మండపాలను రంగురంగుల విద్యుద్దీపాలు, పుష్పాలు, వివిధ రకాల అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్ది నిర్వాహకులు పోటాపోటీగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు. కొన్ని మండపాల వద్ద ఇప్పటికే అన్నదాన కార్యక్రమాలు ప్రారంభం కాగా, మరికొన్ని చోట్ల నేటి నుంచి అన్నదానానికి ఏర్పాట్లు చేస్తున్నారు. చిన్నారులు, యువత, మహిళలు, పెద్దలు ఉత్సాహంగా ఉత్సవాల్లో పాల్గొంటుండటంతో పట్టణమంతా పండుగ వాతావరణం నెలకొంది. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వినాయక నవరాత్రులు భక్తి, ఆనందం, ఐక్యతతో ప్రశాంతంగా కొనసాగాలని పట్టణ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమ్మిగౌడ్ చేతుల మీదుగా "డింపుల్ కిరాణా ఛ ఫ్యాన్సీ జనరల్ స్టోర్" ప్రారంభం



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 15 కేసముద్రం :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో "డింపుల్ కిరాణా ఛ ఫ్యాన్సీ జనరల్ స్టోర్"ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మిగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి షాపు యజమాని కొమ్మదబోయిన రంజిత్‌కు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో వ్యాపార సంస్థలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.నూతనంగా ప్రారంభించిన ఈ వ్యాపారం దిగ్విజయంగా సాగి, యజమానికి మంచి లాభాలు తేవాలని మరియు గ్రామస్తులకు నాణ్యమైన సేవలు అందించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్యాపార నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఏర్పుల సునీత కుమారస్వామి, ?తండ సంపత్, ?జెనిగల అనిల్,?జీజుల వరలక్ష్మీ సందీప్, ?సోమ మోహన్, ?అల్లి రమేష్, ?నల్లగొండ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## ఎస్ ఐ ఆర్ సవరణ కార్యక్రమంలో బూతు లెవల్ అధికారులకు తగు సూచనలు సలహాలు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.




**లోకల్ గైడ్ సెప్టెంబర్ 15 మహబూబాబాద్ :** మహబూబాబాద్ మండలం, పట్టణంలో అమనగల్, బలరాం తండా, 16వ వార్డు, గుమ్మడూరు లలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ సవరణ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే అందించిన నోటీసులు, స్వీకరించిన ఓటరులకు నిర్వహిస్తున్న హియరింగ్ కార్యక్రమాలను స్వయంగా తనిఖీ చేసి బూతు లెవల్ అధికారులకు తగు సూచనలు సలహాలు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల సంఘం కమిషన్ సూచించిన నిబంధనలు, షెడ్యూల్, సూచనల ప్రకారం పకడ్బందీగా జిల్లాలో నీ గ్రామపంచాయతీ, వార్డులు, మున్సిపల్ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో బూతు లెవల్ అధికారులు, సూపర్వైజర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది ఓటరు మ్యాపింగ్, కానీ వారికి సమస్యలు ఉన్నవారికి నోటీసులు అందించి సంబంధిత (11) రకాల గుర్తింపు కార్డులతో వారికి కేటాయించిన తేదీలలో హాజరై ఓటరు జాబితాలో తమ పేరు నిర్ధారణ చేసుకోవడం తమ బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ సెలవు దినాలలో సైతం ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించడం జరిగిందని ఇంకా ఎవరైనా మ్యాపింగ్ చేసుకొని వారు ఉంటే స్వచ్ఛందంగా వచ్చి తక్షణమే మ్యాపింగ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. తద్వారా పారదర్శకమైన ఓటరు జాబితా తయారు చేయడం కోసం ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, డబుల్ ఓటింగ్, చనిపోయిన వారు, షిఫ్ట్ అయినవారు, మార్పులు, చేర్పులు, కొత్తగా ఓటరు నమోదు, తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇంకా సమయం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమకు అందిన నోటీసుల ద్వారా తెలియపరచిన సమాచారాన్ని తీసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటును భద్రపరచుకోవాలన్నారు.

ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసిల్దార్ రాజేశ్వర్, తదితరులు ఉన్నారు.

## రేషన్ సరుకులను మరింత పారదర్శకంగా అందించాలనే ఉదేశ్యంతో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ

-రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్.

క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



**రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ):** రేషన్ కార్డులను మరింత పారదర్శకంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం రాజేంద్ర నగర్ లోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు డిజిటల్ (స్మార్ట్) రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సుమారు 1,23,000 (లక్షా ఇరవై మూడు వేల) పాత రేషన్ కార్డులను ప్రభుత్వం అత్యాధునిక డిజిటల్ (స్మార్ట్) కార్డులుగా మార్చి లబ్ధిదారులకు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, రేషన్ కార్డులు లేని అర్హులైన పేదల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. దీని ద్వారా నియోజకవర్గంలో కొత్తగా నమోదైన సుమారు 60 వేల మందికి రేషన్ కార్డు కార్డులో నమోదుకు అవకాశం వచ్చిందని తెలిపారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రేషన్ సరుకులు మరింత పారదర్శకంగా అందాలనే ఉద్దేశ్యంతో ఈ స్మార్ట్ కార్డులను జారీ చేస్తున్నట్లు తెలిపారు. కొత్తగా 60 వేల మందికి రేషన్ కార్డులో మెంబర్స్ గా రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ తహసిల్దార్ రాములు, సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారి రామకృష్ణ, పౌరసరఫరాల శాఖ అధికారి పుల్లయ్య, గండిపేట్ శంషాబాద్ రెవెన్యూ అధికారులు, లబ్ధిదారులు స్థానిక నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి, సరికొండ వెంకటేష్, ఎన్. ధనుంజయ్, టి. ప్రేమ్ గౌడ్, శ్రవణ్ కుమార్, జాన్సీరాణి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సామాజిక సేవలో కొండూరు హరినారాయణరెడ్డికి జీవితకాల సాఫల్య పురస్కారం

**దాదాపు 6 వేల వివాహాల నిర్వహణకు గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపు**



**హైదరాబాద్ సెప్టెంబర్ 15( లోకల్ గైడ్ (ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాకు చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు కొండూరు హరినారాయణరెడ్డికి సామాజిక సేవా రంగంలో విశేష కృషికి జీవితకాల సాఫల్య పురస్కారం లభించింది. ఐదు దశాబ్దాలకు పైగా సమాజ సేవలో కొనసాగుతున్న ఆయన సేవలను గుర్తించిన గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం ఈ పురస్కారాన్ని అందజేసింది. కొండూరు సుభారెడ్డి కుమారుడైన కొండూరు హరినారాయణరెడ్డి 1942 జూలై 1న జన్మించారు. చిన్ననాటి నుంచే సమాజ సేవపై ఆసక్తిని పెంచుకున్న ఆయన విద్యాభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, దేవాలయాలు, మత సంస్థలకు సహకారం, అణగారిన వర్గాల అభ్యున్నతి తదితర సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వచ్చారు. సామాజిక సేవలో భాగంగా ఆయన దాదాపు 6,000 వివాహాలను నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు వివాహాలు నిర్వహించడంలో సహకరించడంతో పాటు, అనేక సామాజిక సంక్షేమ కార్యక్రమాల ద్వారా వేలాది మందికి అండగా నిలిచినట్లు గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం పేర్కొంది. విద్యను ప్రోత్సహించడంలోనూ, ఆధ్యాత్మిక సంస్థల నిర్మాణంమరియునిర్వహణకుతోడ్పాటునందించడంలోనూ హరినారాయణరెడ్డి చేసిన సేవలుప్రశంసనీయమని తెలిపింది. ప్రజా సంక్షేమం, సామాజిక అభ్యున్నతికి ఆయన చేసిన దీర్ఘకాలిక సేవలను పరిగణనలోకి తీసుకుని జీవితకాల సాఫల్య పురస్కారాన్ని రికార్డుల్లో నమోదు చేసినట్లు సర్టిఫికేట్‌లో పేర్కొన్నారు. గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం అధ్యక్షుడు డా. జేవియర్, కార్యదర్శి క్రిస్టోఫర్ ఆధ్వర్యంలో ఈ గుర్తింపు నమోదైంది. ఫోరం కోఆర్డినేటర్ శ్రీకాంత్, బింగి నాగేందర్ గౌడ్, ఆదర్శ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమ భోగరాజుతదితరులుఈసందర్భంగాహరినారాయణరెడ్డిని అభినందించారు. సామాజిక సేవకు జీవితాన్ని అంకితం చేసిన ఆయనకు లభించిన ఈ గుర్తింపు పలువురికి స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు.

## గిరిజన రిజర్వేషన్లకు కేసీఆర్ కృషికి పాలాభిషేకం

**గిరిజన రిజర్వేషన్లు 10 శాతానికి పెంచి నాలుగేళ్లు పూర్తి..**

**బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య**



**కామేపల్లి , సెప్టెంబర్ 15 ( లోకల్ గైడ్ న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గిరిజనుల అభ్యున్నతికి ప్రాధాన్యం ఇస్తూ రిజర్వేషన్ శాతాన్ని 6 నుంచి 10 శాతానికి పెంచిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిర్ణయానికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా రామకృష్ణాపురం గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీరామ్‌నగర్ తండాలో బీఆర్ఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య మాట్లాడుతూ గిరిజనుల సామాజిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ అవకాశాలను పెంపొందించాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం రిజర్వేషన్లను 10 శాతానికి పెంచిందన్నారు. గిరిజనుల హక్కులు, సంక్షేమం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని పేర్కొన్నారు. గిరిజనులకు రిజర్వేషన్ల పెంపుతో విద్య, ఉద్యోగ రంగాల్లో మరిన్ని అవకాశాలు అందుబాటులోకి వచ్చాయని నాయకులు అన్నారు. గిరిజన సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపురం బీఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ అజ్మీరా బన్సీలాల్, తాటిపల్లి నరసింహారావు, భూక్యా చింతామణి, భూక్యా శ్రీను, అంగోత్ రాందాస్, బానోత్ బావుసింగ్, వంకుడోత్ నరేష్, భూక్యా నందు, ధరవత్ ఈరు, భూక్యా నాగ, అజ్మీరా ఉశేన్న, భూక్యా మోహన్ లాల్, భూక్యా అశోక్, గుగులోత్ సుధాకర్, జర్పల భాస్కర్, వంకుడోత్ నాగ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం మిషన్ వాక్ పోరాటం

**మారుమూల తండాలకు వైద్య, పునరావాస సేవలు చేరువ చేయడం అభినందనీయం : మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**



కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 15 (లోకల్ గైడ్ న్యూస్) : మారుమూల తండాలు, గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు వైద్య, పునరావాస సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో మిషన్ వాక్ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. హైదరాబాద్‌లోని మిషన్ వాక్ ఫౌండేషన్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన ఫౌండర్ డాక్టర్ బాదావత్ రవితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మిషన్ వాక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను డాక్టర్ బాదావత్ రవి వివరించారు. గ్రామ సేవా యాత్రలో భాగంగా మారుమూల గ్రామాలు, గిరిజన తండాల్లో పర్యటిస్తూ వైద్య సేవలు అవసరమైన వారిని గుర్తిస్తున్నట్లు తెలిపారు. ఫిజియోథెరపీతో పాటు బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం బాధితులకు అవసరమైన పునరావాస సేవలు అందించడంతోపాటు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. సింగరేణి మండలంలోని మారుమూల తండా నుంచి వచ్చిన డాక్టర్ బాదావత్ రవి పేదలు, గ్రామీణ ప్రజల కోసం చేపడుతున్న సేవలను రేగా కాంతారావు అభినందించారు. సాధారణంగా పట్టణ ప్రాంతాలకే పరిమితమయ్యే వైద్య, పునరావాస సేవలను గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు తీసుకెళ్లేందుకు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి సకాలంలో వైద్య మార్గదర్శకత్వంతో పాటు ఫిజియోథెరపీ, పునరావాస సేవలు అందడం ఎంతో ముఖ్యమని రేగా కాంతారావు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య సేవలకు దూరమయ్యే పేద కుటుంబాలకు మిషన్ వాక్ అందిస్తున్న సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. మిషన్ వాక్ నిర్వహిస్తున్న గ్రామ సేవా యాత్రను మరింత విస్తృతం చేసి, ఎక్కువ సంఖ్యలో గ్రామాలు, గిరిజన తండాలకు సేవలు చేరేలా కృషి చేయాలని రేగా కాంతారావు ఆకాంక్షించారు. ప్రజల ఆరోగ్యం, పునరావాసం, సంక్షేమం కోసం సంస్థ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

రేగా కాంతారావుకు ఘన సన్మానం

మిషన్ వాక్ ఫౌండేషన్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును ఫౌండర్ డాక్టర్ బాదావత్ రవి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. మిషన్ వాక్ సేవా కార్యక్రమాలను అభినందించిన రేగా కాంతారావుకు డాక్టర్ రవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హాజ్రా, పీకే సింగ్, షేర్ ఖాన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల ప్రజలకు వైద్య, ఫిజియోథెరపీ, పునరావాస సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా మిషన్ వాక్ ముందుకు సాగుతోందని నిర్వాహకులు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి

**కాణిపాక వినాయకుడి రూపంలో వరిగడ్డి--మట్టితో విగ్రహం తయారు చేసిన యువతులు**

**ఆమనగల్లు సత్యసాయి మందిరంలో మట్టి గణపతికి ప్రతిష్ఠాపన, పూజలు**






**లోకల్ గైడ్ ఆమనగల్లు సెప్టెంబర్ 15:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా కృషి చేయాలని చాటిచెప్పేలా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలోని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం చేపట్టారు. ఆమనగల్లు లోని సత్యసాయి మందిరంలో కాణిపాక వినాయకుడి రూపంలో వరిగడ్డి, మట్టితో ప్రత్యేకంగా తయారు చేసిన గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. జేఎన్టీయూ కళాశాలలో కళల విద్యను అభ్యసిస్తున్న టింగిరికార్ సాయి సుష్మ, టింగిరికార్ సాయి కీర్తి భక్తిశ్రద్ధలతో ఈ మట్టి గణపతి విగ్రహాన్ని స్వయంగా రూపొందించారు. కళా నైపుణ్యాన్ని వినియోగిస్తూ పర్యావరణానికి హాని కలగని విధంగా సహజ పదార్థాలతో గణపతిని తయారు చేయడం పలువురిని ఆకట్టుకుంది. స్థానిక స్థాయి సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దొంతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ పూజా కార్యక్రమంలో ఈ కాణిపాక గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి సుష్మ, సాయి కీర్తిలను అభినందిస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం ఇలాంటి మట్టి గణపతులను తయారు చేయడం అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రస్తుతం వినాయక చవితి సందర్భంగా వివిధ రకాల విగ్రహాలు అందుబాటులో ఉన్నప్పటికీ, సహజసిద్ధమైన మట్టి, వరిగడ్డితో స్వయంగా విగ్రహాన్ని తయారు చేసి పూజించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ముఖ్యంగా పీఓపీతో తయారయ్యే విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున మట్టి గణపతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మట్టి గణపతుల నిమజ్జనంతో చెరువులు, నీటి వనరులు పరిశుభ్రంగా ఉండటంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని, పూర్వకాలంలో సహజ పదార్థాలతో గణపతి విగ్రహాలను తయారు చేసుకుని పూజించిన సంప్రదాయాన్ని నేటి తరానికి కూడా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. మార్పు మన నుంచే ప్రారంభం కావాలని, సత్యసాయి మందిరం నుంచి మట్టి గణపతి తయారీకి శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందని అన్నారు. భక్తితో తయారు చేశాంఈ సందర్భంగా టింగిరికార్ సాయి సుష్మ, టింగిరికార్ సాయి కీర్తి మాట్లాడుతూ కళలపై తమకున్న ఆసక్తితో పాటు భగవాన్ సత్యసాయిబాబా వారిపై ఉన్న భక్తితో తొలిసారిగా స్వామివారి మందిరం కోసం కాణిపాక వినాయకుడి రూపంలో మట్టి గణపతిని తయారు చేశామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు దోహదపడే మట్టి గణపతులను మరింతగా తయారు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ప్రస్తుతం విస్తృతంగా వినియోగిస్తున్న పీఓపీ విగ్రహాల వల్ల పర్యావరణానికి నష్టం కలిగే అవకాశం ఉందని, ప్రభుత్వం సైతం మట్టి గణపతులను ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో సహజ పదార్థాలతో వినాయక విగ్రహాలను తయారు చేయడం ఎంతో శ్రేష్ఠమని పేర్కొన్నారు. సత్యసాయి మందిరంలో తాము తయారు చేసిన గణపతి విగ్రహానికి పూజలు అందడం తమకు ఎంతో సంతోషంగా, ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో కళా రంగంలో మరింత ముందుకు వెళ్లేందుకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు.



# కడ్తాల్ లో జనసంద్రంగా మారిన సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం

**ఐదో రోజు 1,200 మందికి పైగా హాజరు.. 812 మందికి కంటి పరీక్షలు**

**32 మందికి విజయవంతంగా కంటి శుక్లాల శస్త్రచికిత్సలు.. కొనసాగుతున్న ఉచిత సేవలు**




**లోకల్ గైడ్కడ్తాల్/ ఆమనగల్లు, సెప్టెంబర్ 15:** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలోని ఎం.బి.ఏ. గార్డెన్స్‌లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో శంకర




నేత్రాలయ, చెన్నై కంటి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుంకిరెడ్డి 6వ మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ఐదో రోజు జనసంద్రంగా కొనసాగింది. కడ్తాల్ మండలంతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఐదో రోజు ఒక్కరోజే 1,200 మందికి పైగా శిబిరాన్ని సందర్శించగా, 812 మందికి ఉచిత కంటి పరీక్షలు, 500 మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ చేశారు. మరో 25 మందిని కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. ఇప్పటివరకు ఐదు రోజుల్లో 4,240 మందికి పైగా శిబిరానికి హాజరు కాగా, 2,762 మందికి కంటి పరీక్షలు, 1,670 మందికి ఉచిత కంటి అద్దాలు అందించారు. అలాగే 142 మందిని కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. 32 మందికి విజయవంతంగా శస్త్రచికిత్సలు సెప్టెంబర్ 15 నుంచి 19 వరకు కంటి శుక్లాల శస్త్రచికిత్సలు విడతల వారీగా నిర్వహించనున్నారు. తొలిరోజు శస్త్రచికిత్సల కోసం 35 మందిని ఎంపిక చేయగా, 32 మంది హాజరుకావడంతో వారందరికీ విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తిచేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులు, వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం వల్ల చాలామంది కంటి సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు తమ ప్రాంతంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రేపటితో ఉచిత కంటి పరీక్షల ప్రక్రియ ముగియనున్న నేపథ్యంలో కడ్తాల్ మండలం, పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచులు పాలకుర్ల మహేందర్ గౌడ్, పాలకుర్ల కరుణాకర్ గౌడ్, రవికుమార్, పొగాకు సంధ్యారాణి--వెంకటేష్, రామచందర్ నాయక్, వార్డు సభ్యుడు నాగరాజు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తల్లోజు రఘు, ఎగిరిశెట్టి లింగం, రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, జగన్, చంద్రశేఖర్, కొండల్ యాదవ్, రమేష్ యాదవ్, శ్రీపతి, శేఖర్, మల్లేష్ నాయక్, శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ విద్యార్థుల సత్తా

**-రాష్ట్రస్థాయి పోటీలకు కోడారి శ్రీహంష్, శ్రీనిధి ఎంపిక**



**పెద్దపల్లి , సెప్టెంబర్ 15: (లోకల్ గైడ్ ) :** చదువుతో పాటు క్రీడల్లోనూ సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారు. మండలంలోని పెగడపల్లి సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్‌కు చెందిన కోడారి శ్రీహంష్, కోడారి శ్రీనిధి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై పాఠశాలకు, తల్లిదండ్రులకు, పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకొస్తున్నారు. కూనారం గ్రామానికి చెందిన కోడారి శ్రీహంష్ 6వ తరగతి, అతని చెల్లెలు కోడారి శ్రీనిధి 3వ తరగతి చదువుతున్నారు. చిన్న వయసులోనే క్రీడలపై ఆసక్తి పెంచుకున్న వీరిద్దరూ వివిధ పోటీల్లో ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగుతున్నారు. జిల్లాస్థాయి అసోసియేషన్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో కోడారి శ్రీహంష్ అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 17, 18, 19 తేదీల్లో హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో జరగనున్న రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొననున్నాడు. చిన్న వయసులోనే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీహంష్ చెల్లెలు కోడారి శ్రీనిధి యోగాలోనూ తన ప్రతిభను చాటుతోంది. రామగుండంలో ఇటీవల జరిగిన జిల్లాస్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైంది. తెలంగాణ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే అవకాశం సాధించింది. ఈ నెల 11, 12 తేదీల్లో జరిగిన పోటీల్లో ఆమె ప్రతిభను కనబరిచింది. విద్యార్థుల తండ్రి కోడారి సంపత్ జాతీయస్థాయి ఆర్చరీ క్రీడాకారుడిగా గుర్తింపు పొందారు. ఆర్చరీ కోచ్ కొమురోజు శ్రీనివాస్ శిక్షణలో క్రీడల్లో రాణించిన సంపత్, అనంతరం పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించి 2014లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. తండ్రి క్రీడా నేపథ్యం పిల్లల్లోనూ క్రీడలపై ఆసక్తి పెంచేందుకు స్ఫూర్తిగా నిలుస్తోంది. శ్రీహంష్, శ్రీనిధిల క్రీడా ప్రతిభకు తల్లిదండ్రులతో పాటు ఆర్చరీ కోచ్ కొమురోజు శ్రీనివాస్, పాఠశాల పీఈటీ నరేష్ అందిస్తున్న శిక్షణ, ప్రోత్సాహం ఎంతో దోహదపడుతున్నాయి. వారి మార్గదర్శకత్వంలో విద్యార్థులు క్రీడల్లో మరింతగా రాణిస్తున్నారు. విద్యార్థుల ప్రతిభపై సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ హర్షం వ్యక్తం చేశారు. చదువుతో పాటు యోగా, టేబుల్ టెన్నిస్ వంటి క్రీడల్లో విద్యార్థులు రాణించడం గర్వకారణమన్నారు. విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి, వారికి అవసరమైన ప్రోత్సాహం అందించడం పాఠశాల బాధ్యత అని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో శ్రీహంష్, శ్రీనిధి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, పెద్దపల్లి జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు కోరుకున్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## డిండి ప్రాజెక్టు కింద సాగు చేసిన పంటలను కాపాడాలి

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** డిండి ప్రాజెక్టు ఆయకట్టు కింద సేద్యం చేసిన పంటలను కాపాడాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో ఉన్న డిండి ప్రాజెక్టు కింద సుమారు 25వేల ఎకరాలు సేద్యం చేశారు. ఇందులో ఎక్కువ భాగం వరిపంట వేశారు. ఈ వరిపంట పొట్టదశలో ఉండటంతో ఎక్కువ నీరు కావాల్సి ఉన్నది. డిండి ప్రాజెక్టులో నీరు అడుగంటడంతో ప్రాజెక్టు నుండి సాగుచేసిన పంటలకు నీరు ఇవ్వకపోవడంతో ఎండిపోయే దశకు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా సాగునీటి పారుదల, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నీటి విడుదల గురించి నివేదించాలని కోరారు. ఈ రైతులను ఆదుకోవడానికి యుద్ధప్రాతిపదికన కల్వకుర్తి ఎత్తిపోతల నుండి డిండి ప్రాజెక్టులోకి నీటిని విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో కూడా డిండి ప్రాజెక్టుకు నీటిని విడుదల చేసి పంటలను కాపాడారని గుర్తు చేశారు. నీటిని విడుదల చేయకపోతే ఈ ప్రాంత రైతాంగాన్ని సమీకరించి ఉద్యమం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కలెక్టరేట్ ప్రధాన గేట్లను కారు ఢీకొట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 15 మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్లో కారు కలకలం !... శుక్రవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఓ ఎల్లో ప్లేట్ కారు వేగంగా వచ్చి కలెక్టరేట్ మెయిన్ గేట్లను ఢీకొట్టి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. కారు ఏ శాఖకు సంబంధించినది ప్రభుత్వ వాహనమా.. ప్రైవేట్ వాహనమా రాత్రి సమయంలో కలెక్టరేట్లోకి కారు ఎలా ప్రవేశించింది ఘటన సమయంలో సెక్యూరిటీ సిబ్బంది విధుల్లో ఉన్నారా కారులో ఎవరు ఉన్నారు ఘటనకు అసలు కారణం ఏమిటి కారులో ఉన్న వ్యక్తులు మద్యం సేవించి ఉన్నారనే సమాచారం నేపథ్యంలో ఈ ఘటనపై మరిన్ని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే దీనిపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది. సీసీటీవీ దృశ్యాలను పరిశీలించి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**పాఠశాల చైర్ పర్సన్ స్వరూప**

**ఊషన్నపల్లి పాఠశాలలో బ్రేక్ ఫాస్ట్ ప్రారంభించిన చైర్ పర్సన్ స్వరూప**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 లోకల్ గైడ్ :** ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చైర్పర్సన్ పెండ్లి స్వరూప అన్నారు. మంగళవారం పాఠశాలలోని బాల బాలికల కోసం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యతో కలిసి ప్రారంభించారు. పిల్లలకు ఉదయాన్నే ప్రభుత్వం ఉచితంగా సరపరా చేసిన ఇడ్లీ, సాంబారు, పాలు అందజేశారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పిస్తున్నారని, చదువులో పిల్లల్ని అద్భుతంగా తయారు చేస్తున్నారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని ఆమె కోరారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు బ్రేక్ఫాస్ట్, మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేస్తోందని, ఇవి పిల్లలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దీనివల్ల పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల అధికమవుతుందని, తద్వారా వారు చాలా బాగా చదవగలుగుతారని, జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. అన్ని సౌకర్యాలతో ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అద్భుతంగా తయారుచేస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఆయన కోరారు. పాఠశాల చైర్పర్సన్ పెండ్లి సరూప, ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, బండారి సరిత, బండారి శంకర్, ధరణి మణికంఠ చారి, తల్లిదండ్రులు, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

## మార్లవాయిలో హైమెండార్ఫ్ దంపతుల సేవలను స్మరించుకున్న ఎమ్మెల్యేలు



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 15 :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మార్లవాయి గ్రామాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ గారు సందర్శించారు. ఈ సందర్భంగా మార్లవాయిలోని హైమెండార్ఫ్ మ్యూజియాన్ని సందర్శించి, ఆదివాసీ సమాజం కోసం ప్రొఫెసర్ క్రిస్టోఫ్ వాన్ ఫ్యూరర్-హైమెండార్ఫ్, ఆయన సతీమణి ఎలిజబెత్ బెట్టీ హైమెండార్ఫ్ దంపతులు చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఆదివాసీల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలను అధ్యయనం చేసి, వాటిని ప్రపంచానికి పరిచయం చేయడంలో హైమెండార్ఫ్ దంపతులు చేసిన కృషి ఎంతో ప్రత్యేకమైనదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మార్లవాయి ఆదివాసీ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు.

## ఎమ్మెల్యే మేఘారెడ్డికి కృతజ్ఞతలు.



**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 15 :** వనపర్తి జిల్లా రైతు సలహా కమిటీ (డీ ఎఫ్ ఏసీ ) వైస్ చైర్మన్‌గా నియమితులైన విట్ట సూర్యచంద్రారెడ్డి మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ని హైదరాబాద్ మాదాపూర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు జిల్లా రైతు సలహా కమిటీ వైస్ చైర్మన్‌గా అవకాశం లభించడంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవ, సహకారం కీలకంగా నిలిచినందుకు ఆయన ఎమ్మెల్యే కు పుష్పగుచ్ఛం అందజేసి, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని, రైతుల సంక్షేమం కోసం తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని సూర్యచంద్రారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో సాయి చరణ్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సర్పంచ్ లింగం, వెంకటేష్, ఆర్యభవన్ శ్రీను, కొత్తకోట చీర్ల శేఖర్ తదితరులు ఉన్నారు.

## వినాయక శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదు

**- నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము.**

**- పెద్దేముల్ మండల ఎస్సై ఎం. ప్రశాంత్ వర్ధన్.**

**- తహసిల్దార్ ముందు డీజే ఆపరేటర్ల బైండోవర్.**



**లోకల్ గైడ్/తాండూర్:** రాబోయే వినాయక శోభయాత్రలో డీజే లకు అనుమతి లేదని ఎస్సై ప్రశాంత్ వర్ధన్ సూచించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా నిర్వహించే వినాయక శోభాయాత్ర (నిమజ్జనం) సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా, పెద్దేముల్ మండలంలోని 14 మంది డీజే ఆపరేటర్లను మండల తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ ఎదుట హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రశాంత్ వర్ధన్ మాట్లాడుతూ... ప్రతి డీజే ఆపరేటర్‌ను రూ. 2,00,000/- పూచీకత్తుతో వ్యక్తిగత బాండ్‌పై బైండోవర్ చేయడం జరిగింది. వినాయక శోభాయాత్ర సమయంలో ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా డీజేలను ఏర్పాటు చేసినట్లయితే సంబంధిత డీజే యజమాని మరియు నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగను ప్రశాంతమైన వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ప్రజలు, వినాయక మండపాల నిర్వాహకులు మరియు డీజే ఆపరేటర్లు పోలీసులకు సహకరించాలని కోరారు.

## మాటలు కాదు.. ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలి

**-తెలంగాణ సాంస్కృతిక సారథిలో తక్షణ అవకాశం కల్పించాలని ఉద్యమ కళాకారుల సంఘం డిమాండ్**




**పెద్దపల్లి , సెప్టెంబర్ 15: (లోకల్ గైడ్ ):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ కళను ఆయుధంగా మలిచి, పాటలు, డప్పులు, ధూంధాం ప్రదర్శనలతో ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన ఉద్యమ కళాకారులు నేడు ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడి పన్నెండున్నరేళ్లు పూర్తయినా తమ జీవితాల్లో మార్పు రాలేదని వారు వాపోయారు. తెలంగాణ సాంస్కృతిక సారథిలో ఉద్యమ కళాకారులకు తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో గ్రామాల నుంచి పట్టణాల వరకు, గల్లీ నుంచి ఢిల్లీ వరకు నిర్వహించిన రాస్తారోకోలు, వంటావార్పులు, సకల జనుల సమ్మె, బహిరంగ సభల్లో కళాకారులు కీలక పాత్ర పోషించారని సంఘం నాయకులు తెలిపారు. పాటలు, డప్పులు, ధూంధాం ప్రదర్శనల ద్వారా తెలంగాణ ఆకాంక్షను ప్రజల్లోకి తీసుకెళ్లిన వారే నేడు కనీస ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల శాసనమండలిలో జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్సీ విజయశాంతి తెలంగాణ ఉద్యమ కళాకారుల సమస్యలను ప్రస్తావించడంపై సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యమంలో పనిచేసిన కళాకారులు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలను గతంలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వంటి ప్రజా నాయకులు పెద్దల సభలో ఉద్యమ కళాకారుల సమస్యలను ప్రస్తావించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు తమ గొంతుకను శాసనసభ, శాసనమండలి వేదికలపై వినిపించడం ద్వారా న్యాయం జరుగుతుందనే ఆశ కలుగుతోందని, అయితే ఈ అంశం మాటలకే పరిమితం కాకుండా కార్యరూపం దాల్చాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో కాలయాపనకు గురై మోసపోయామని, ప్రస్తుత ప్రభుత్వంపై ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తున్నామని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యోగాల హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన నిర్ణయం లేకపోవడం, ఉద్యోగాల భర్తీపై కాలయాపన కొనసాగడం ఉద్యమ కళాకారుల్లో తీవ్ర నిరాశకు కారణమవుతోందని పేర్కొన్నారు. "తెలంగాణ కోసం మా పాటలు అవసరమైనప్పుడు గుర్తించారు. ఉద్యమ సమయంలో మా కళ అవసరమైంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మా జీవితాలు ఎందుకు గుర్తుకు రావడం లేదు?" అని కళాకారులు ప్రశ్నిస్తున్నారని సంఘం నాయకులు తెలిపారు. వేలాది సభల్లో ప్రజలను చైతన్యపరిచిన కళాకారులు నేడు ఉపాధి కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రశంసలు, సన్మానాలు, హామీలు మాత్రమే కాకుండా గౌరవప్రదమైన ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వం ఇచ్చే నిజమైన గౌరవమని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ కళాకారుల సమస్యలను సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని చొరవ చూపాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి సమస్యను తీసుకెళ్లి, ప్రభుత్వం నుంచి తక్షణ నిర్ణయం వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఉద్యమ కళాకారుల అర్హత, అనుభవం, ఉద్యమంలో వారి పాత్రను పరిగణనలోకి తీసుకుని తెలంగాణ సాంస్కృతిక సారథిలో ప్రత్యేకంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవ తీసుకుంటే ఉద్యమ కళాకారుల జీవితాల్లో వెలుగు నింపే అవకాశం ఉందని పేర్కొన్నారు. పన్నెండున్నరేళ్లుగా ఎదురుచూస్తున్న ఉద్యమ కళాకారులకు ఇకపై హామీలు కాకుండా స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగాల భర్తీకి ప్రక్రియ ప్రారంభించి, వారి కుటుంబాల కష్టాలకు ముగింపు పలకాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కోసం పాడిన గొంతులకు తెలంగాణలోనే ఉద్యోగాలు, తెలంగాణ కోసం మోగిన డప్పులకు గౌరవం, ఉద్యమం కోసం నడిచిన కళాకారులకు గౌరవప్రదమైన జీవితం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక చైర్మన్ అనువోజు వెంకటేశం, రాష్ట్ర అధ్యక్షుడు దరువు అంజన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి కిరణ్ కుమార్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఎండి రజాక్, రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జ్ తుంగాని రాకేష్, రాష్ట్ర సాంస్కృతిక విభాగం ఇన్‌చార్జ్ దబ్బెట పుష్పలత, రాష్ట్ర నాయకురాలు కలవైన రాణి, కళాకారులు కన్నూరి ఆంజనేయులు, సదానందం సాహిన, బట్టల గీత, నవుండ్ల సుమలత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి : అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

**సెప్టెంబర్ 17న నిర్వహించనున్న వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు**



**పెద్దపల్లి, సెప్టెంబర్ -15:(లోకల్ గైడ్ ) :** జిల్లాలో సెప్టెంబర్ 17న నిర్వహించనున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు ఘనంగా, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ సెప్టెంబర్ 17న నిర్వహించనున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, ప్రోటోకాల్ ప్రకారం ఘనంగా నిర్వహించాలని తెలిపారు. వేడుకలకు సంబంధించి శాఖల వారీగా అప్పగించిన బాధ్యతలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని, కార్యక్రమంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. వేడుకలు నిర్వహించే ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వేదిక, డయాస్, సీటింగ్, బ్యారికేడింగ్, విద్యుత్ సరఫరా తదితర ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు, ఆహ్వానితులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేడుకల ప్రాంగణంలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, అత్యవసర సేవలకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వైద్య బృందాలను అందుబాటులో ఉంచడంతో పాటు అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను ప్రోటోకాల్ ప్రకారం సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులకు సకాలంలో అందించాలని అన్నారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాల వివరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలకు సంబంధించిన సమాచారాన్ని సంబంధిత శాఖలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ముఖ్య అతిథి ప్రసంగానికి అవసరమైన ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను సకాలంలో అందించాలని అన్నారు. వేడుకల సందర్భంగా శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, బందోబస్తు తదితర ఏర్పాట్లను పోలీస్ శాఖ పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, చివరి నిమిషంలో ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను ముందుగానే పరిశీలించి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, సంబంధిత జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి భావంతో 48 ఏళ్లుగా గణనాథుడి ప్రతిష్ఠాపన

- ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు
- వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గణనాథుడికి విశేష పూజలు
- మరో రెండేళ్లలో 50వ వార్షికోత్సవం.. ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు
- లడ్డూ వేలంపాటకు ప్రముఖులు, రాజకీయ నాయకులకు ఆహ్వానం
- స్వర్ణకార గణేష్ ఉత్సవ సమితి యువ నాయకుడు రాహుల్



**లోకల్ గైడ్/తాండూర్:** పట్టణంలో స్వర్ణకారుల గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 48వ ఏడాది గణనాథుడిని సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. 48 సంవత్సరాలుగా సంప్రదాయబద్ధంగా గణనాథుడిని ప్రతిష్ఠిస్తూ ఉత్సవాలను నిర్వహిస్తున్న సమితి, ఈ ఏడాది కూడా ఘనంగా గణేష్ విగ్రహాన్ని ప్రతిష్ఠించింది. ఐదు రోజుల పాటు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రతిరోజూ గణనాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు సమితి కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం ఐదు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే పవిత్రమైన గణేష్ లడ్డూను వేలంపాట ద్వారా భక్తులకు అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగాలడ్డూ వేలంపాట కార్యక్రమానికి ఈ ఏడాది పట్టణంలోని ప్రముఖులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించనున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడి ఆశీస్సులు పొందాలని కోరారు.

**50వ వార్షికోత్సవానికి భారీ ఏర్పాట్లు.**

స్వర్ణకారుల గణేష్ ఉత్సవ సమితి 50వ వార్షికోత్సవం మరో రెండేళ్లలో పూర్తికానున్న నేపథ్యంలో ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. 50 ఏళ్ల వేడుకలను పురస్కరించుకుని పట్టణంలో పెద్ద ఎత్తున గణేష్ ఉత్సవాలను నిర్వహించడంతో పాటు, వివిధ కార్యక్రమాలు, శోభాయాత్రలను అంగరంగ వైభవంగా చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. భక్తులు, పట్టణ ప్రజల సహకారంతో 50వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే సన్నాహాలు చేస్తున్నట్లు సమితి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఎస్సీ లకు ప్రథమ ప్రాధాన్యం కల్పించాలని ఆర్డీఓకు పిర్యాదు..

**గ్రామాలలోని పేదలకు అర్హులకు ఇందిరమ్మ వెంటనే కేటాయించాలి**

**పర్వతాపూర్ గ్రామంలో ప్రభుత్వం ఎనిమిది ఇళ్లు కేటాయిస్తే ఓసి 1 , బీసీ 7 ,ఎస్సీ 00..**

**అర్హులకు మొండి చేయి..**



**లోకల్ గైడ్ న్యూస్ 15 కొందుర్గ్:** గ్రామాలలో అర్హులకు ఇందిరమ్మ. ఇల్లు మంజూరులో స్తానిక నాయకులు జాప్యం వహిస్తూ కేవలం వారి పార్టీ కార్యకర్తలకే ఇంద్రమ్మ ఇళ్లు కేటాయిస్తున్నారని. తెలంగాణ రాజ్యాధికార పార్టీ , ఆధ్వర్యంలో నేడు రెవిన్యూ డివిజనల్ అధికారికీ మనవి పత్రం సంపరించారు. కొందుర్గ్ మండలంలోని. పర్వతపూర్ గ్రామంలో. నిరు పేదలకు అర్హులకు. ఇల్లు మంజూరు చేయకుండా కేవలం వారి పార్టీ కార్యకర్తలకే ఇల్లు కేటాయిస్తున్నారని వారు ఆర్డీఓ కు మొర పెట్టు కన్నారు.. గ్రామంలో తమ పేర్లు ఎల్. 1 జాబితాలో ఉన్నపటికీ తమకి మొదటి జాబితాలోఇళ్లు మంజూరు చేయలేదని అలాగే రెండవ జాబితాలో సైతం. ఇల్లు మంజూరు కాలేదని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎస్సేలకు, ప్రథమ ప్రాదాన్యం. ఇవాలని , కోరారు. గ్రామంలో స్థానిక నాయకులు తనకు ఇళ్లు కేటాయించడంలో అన్యాయం చేస్తున్నారని. గ్రామాలలో ఎనిమిది ఇళ్లు కేటాయిస్తే ఓసి 1 ,బి, సి 7, ఎస్సీలకు 00 , తమకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించే విధంగా మండల అధికారులను ఆదేశించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నియోజక వర్ధం నాయకులు ఆర్డీఓ కు వినతి పత్రం ఇస్తూ కోరారు... ఈ కార్యక్రమంలో. ఎమ్మె సంతోష్ షాద్ నగర్ నియోజక వర్గం అద్యక్షులు, నాయకులు..దర్గా వెంకటేష్ కొందుర్గ్.మండల అధ్యక్షులు, మీది కేరి రాధాకృష్ణ, నియోజక వర్గం ఉపాధ్యక్షులు. కాశ యాదగిరి. 3వ వార్డ్ సభ్యులు. విద్యాసాగర్ వార్డ్ సభ్యులు ,ఆనంద్ కుమార్.. సతీశ్..పాల్గొన్నారు..

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


### గాజులరామారంలో 'తెలంగాణ అంకాపూర్ రుచులు' గ్రాండ్ ఓపెనింగ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** హైదరాబాద్: తెలంగాణ సంప్రదాయ వంటకాల ప్రత్యేక రుచులను నగరవాసులకు అందించాలనే ఉద్దేశంతో గాజులరామారం బాలాజీ లేఅవుట్‌లో 'తెలంగాణ అంకాపూర్రుచులు'నూతనరెస్టారెంట్‌నుప్రారంభించారు. యజమాని విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ రెస్టారెంట్‌లో తెలంగాణ సంప్రదాయ వంటకాలతో పాటు వివిధ రకాల కర్రీలు, బిర్యానీలు, పులావ్‌లను అందుబాటులోకి తీసుకువచ్చారు.తెలంగాణ ప్రాంతపు సంప్రదాయ రుచులకు ప్రాధాన్యతనిస్తూ వెజ్, నాన్‌వెజ్ వంటకాలను ప్రత్యేక పద్ధతిలో తయారు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇంటి వంటను తలపించే రుచితో పాటు నాణ్యమైన పదార్థాలను వినియోగిస్తూ వినియోగదారులకు రుచికరమైన ఆహారాన్ని అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ముఖ్యంగా వివిధ రకాల కర్రీలు, బిర్యానీలు, పులావ్‌లను ప్రత్యేక రుచితో తయారు చేసేందుకు వంటకాల్లో నాణ్యత, రుచికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ వంటకాల ప్రత్యేకతను ప్రతిబింబించేలా మెనూను రూపొందించినట్లు చెప్పారు.బాలాజీ లేఅవుట్‌తో పాటు గాజులరామారంపరిసరప్రాంతాలప్రజలకుఅందుబాటులో ఉండేలా రెస్టారెంట్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేయడంతో పాటు స్నేహితులతో కలిసి తెలంగాణ సంప్రదాయ రుచులను ఆస్వాదించేందుకు 'తెలంగాణ అంకాపూర్ రుచులు' వేదికగా నిలుస్తుందని వారు తెలిపారు.తెలంగాణ వంటకాల ప్రత్యేక రుచులను ఆస్వాదించాలనుకునే నగరవాసులు తమ రెస్టారెంట్‌ను సందర్శించాలని నిర్వాహకులు విజయ్ కుమార్ కోరారు

## బైక్ ను డికోట్టిన డీసీఎం మహిళ దుర్మరణం

### ఎన్‌హెచ్-44పై ఘోర రోడ్డు ప్రమాదం



**శంషాబాద్: లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 15.బెంగుళూరు :** జాతీయ రహదారి-44పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె భర్త, కుమార్తె తీవ్ర గాయాలతో బయటపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. సోమవారం సాయంత్రం సుమారు 05:30 గంటల సమయంలో నాగర్‌కర్నూల్ జిల్లా, ఊరుకొండ మండలం గ్రామానికి చెందిన శ్యామ్ సుందర్ తన భార్య బి. సోని (36), 11 సంవత్సరాల కుమార్తె కటం షాన్వితో కలసి యూనికార్న్ మోటార్ సైకిల్ (టిజి31ఎ 4095) పై ఆరాంఘర్ నుండి షాద్‌నగర్ వైపు వెళ్తున్నారు. సిద్ధంతి రైల్వే గేట్ సమీపంలోకి రాగానే, వెనుక నుండి అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చిన ఈచర్ డీసీఎం వ్యాన్ ( కే ఎ 36సీ 1249) వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ వెనుక కూర్చున్న బి. సోని రోడ్డుపై పడిపోగా, డీసీఎం చక్రాలు ఆమెపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మోటార్ సైకిల్ నడుపుతున్న శ్యామ్ సుందర్, ఆయన కుమార్తె షాన్వి రోడ్డు పక్కన పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు, వాహనదారులు వెంటనే స్పందించి డీసీఎం వాహనాన్ని అడ్డుకున్నారు. నిందితుడైన డీసీఎం డ్రైవర్‌ను కర్ణాటక రాష్ట్రం, రాయచూర్ జిల్లా, సింధనూర్ తాలూకాకు చెందిన బసవరాజ్‌గా గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## శంషాబాద్‌లో ట్రావెల్స్ బస్సు బీభత్సం

### ఒకరు మృతి.. 20మందికి గాయాలు.



**శంషాబాద్, (లోకల్ గైడ్ (ప్రతినిధి) సెప్టెంబర్15.:** శంషాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న బస్సు స్టాండ్ వద్ద కంటేనర్ ను ఓవర్ టేక్ చేయబోయి అదుపుతప్పు బీభత్సం సృష్టించింది. ఈ ప్రమాదంలో ఒకరు మృత్యు వాత పడగా 20 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. కంటైనర్‌ను తప్పించబోయి హోటల్‌లోకి దూసుకెళ్లిన బస్సు కరెంట్ స్తంభం విరిగి బస్సు అద్దాలపై పడటంతో.. డ్రైవర్ నియంత్రణ కోల్పోయినట్లు అనుమానం.వివరాల్లోకి వెళితే హైదరాబాద్ శివారు శంషాబాద్‌లో సోమవారం ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బీభత్సం సృష్టించింది. కిషన్‌జూడలోని సెవెన్‌హిల్స్ ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు ప్రమాదానికి గురైంది. వేగంగా వస్తున్న కంటైనర్‌ను తప్పించుకునే క్రమంలో కంటైనర్ తొలుత కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టినట్లు తెలుస్తోంది. దీంతో కరెంట్ స్తంభం విరిగి బస్సు డ్రైవర్ వైపు ఉన్న అద్దాలపై పడింది. అద్దాలు పగిలి వాటి ముక్కలు డ్రైవర్ కళ్లలో పడి ఉండొచ్చని అనుమానిస్తున్నారు.డ్రైవర్ కళ్లలో అద్దాల ముక్కలు పడటంతో బస్సుపై నియంత్రణ కోల్పోయి ఉంటారని భావిస్తున్నారు. ఈ క్రమంలో బస్సు ఎడమవైపునకు దూసుకెళ్లి పక్కనే ఉన్న బాలాజీ భవన్ హోటల్‌లోకి చొచ్చుకెళ్లింది. ప్రమాద సమయంలో హోటల్‌లో టీ తాగుతున్న వ్యక్తి బస్సు కిందపడి మృతిచెందాడు. మృతుడిని కరీంనగర్‌కు చెందిన అజ్మల్‌గా గుర్తించారు.ఈ ప్రమాదంలో 20 మందికి పైగా గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. బస్సు హోటల్‌లోకి దూసుకెళ్లడంతో పరిసరాల్లో ఉన్న మూడు కార్లు ధ్వంసమయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి అసలు కారణాలపై పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

### జాతీయ ఇంజనీర్స్ డే సందర్భంగా ఇంజనీర్లు అందరికీ శుభాకాంక్షలు

#### రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని జరుపుకుంటున్న జాతీయ ఇంజనీర్స్ డే సందర్భంగా ఇంజనీర్లందరికీ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆర్అండ్‌బీ శాఖ ఈఎన్‌సీ లింగారెడ్డి, చీఫ్ ఇంజనీర్లు బి.వి. రావు, ధర్మారెడ్డి, వసంత్ నాయక్, నర్సింగ్ రావు, వనజతో పాటు పలువురు ఆర్అండ్‌బీ శాఖ ఇంజనీర్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసి జాతీయ ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమని, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రమశిక్షణ, అంకితభావం, దూరదృష్టి నేటి తరం ఇంజనీర్లకు స్ఫూర్తిదాయకమని అన్నారు.తెలంగాణలో నాణ్యమైన మౌలిక వసతుల నిర్మాణం ద్వారా రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఇంజనీర్లు అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

## శంషాబాద్‌లో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానం చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**శంషాబాద్,ప్రతినిధి లోకల్ గైడ్ సెప్టెంబర్15:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శంషాబాద్ మండల పరిధిలో విద్యార్థుల అభివృద్ధికి విశేష సేవలందించిన గురువులకు "ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు-2026" ప్రదానోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయ మీటింగ్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు. మండల విద్యాధికారి, మండల వనరుల కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలో విద్యారంగంలో అత్యుత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, వారి సేవలు వెలకట్టలేనివని అన్నారు. అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండేళ్ల పీసీసీ ప్రయాణం సంతృప్తికరం

గాంధీ భవన్‌ను ప్రజలకు మరింత చేరువ చేయగలిగాం: పీసీసీ అధ్యక్షుడు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్

కార్యక్రమంలో పాల్గొన్న షాద్నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్





**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** పీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్ల ప్రయాణం ఎంతో సంతృప్తికరంగా సాగిందని, గాంధీ భవన్‌ను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు కార్యకర్తలకు భరోసా, పార్టీకి బలాన్ని అందించగలిగామని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా రెండేళు పూర్తి చేసుకున్న సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ , రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి తో కలిసి గాంధీ భవన్ లో సన్మానించారు.ఈ సందర్భంగా అసెంబ్లీలో సిఎల్పీ కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కృషి చేశామని తెలిపారు. కార్యకర్తలకు అండగా నిలుస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించగలిగామని అన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడంలో విజయవంతమయ్యామని పేర్కొన్నారు. గత రెండేళ్లు సజావుగా సాగడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉన్న సమన్వయం ఎంతో దోహదపడిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ నుంచి తనకు సంపూర్ణ సహకారం లభించిందని చెప్పారు.గాంధీ భవన్‌ను కేవలం పార్టీ కార్యక్రమాలకే పరిమితం చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా మార్చామని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంత్రులను గాంధీ భవన్‌కు ఆహ్వానించి ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. గాంధీ భవన్ వేదికగా ప్రజా సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందించడం పీసీసీ అధ్యక్షుడిగా తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. పీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్ల కాలంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు గాంధీ భవన్‌ను ప్రజలకు మరింత చేరువ చేసిన బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ కి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ సర్కారులో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పౌష్టికంగా ఉండాలి

రేవంతన్న ప్రభుత్వంలో మెరుగైన విద్యావ్యవస్థ

పెద్దపల్లి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల

రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అల్పాహార కార్యక్రమాన్ని హరే రామ కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు ఉదయ 9:00 గంటలకే హాజరవుతారని పిల్లల తల్లితండ్రులు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ, ఇతర పనుల నిమిత్తం ఉదయం 8 గంటలలోపే పనులకు వెళ్లిపోవడం జరుగుతుందని కాబట్టి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిలో ఉంచుకొని పిల్లల బంగారు భవిష్యత్తు కోసం వారు పౌష్టికంగా ఉండాలని నాణ్యమైన విద్యను అభ్యసించాలని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం పాలు పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. వారానికి 6 రోజులు పిల్లలకు అల్పాహారం ఇడ్లీ సాంబార్, పూరీ ఆలుకుర్మ, దోస, ఉక్మా, మిల్లెట్ ఇడ్లీ సాంబార్, బోండా 6 రకాల టిఫిన్ను అందించడం జరుగుతుంది అని మన పిల్లలు బాగా చదువుకోవాలని విద్యావంతులు కావాలని మన ప్రాంతానికి గ్రామానికి మంచి పేరు తేవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలోనే 65 కోట్ల రూపాయలతో పలు ప్రభుత్వ పాఠశాలల్లో కాంపౌండ్ వాల్స్, కొత్త పాఠశాల భవన నిర్మాణాలు, టాయిలెట్స్, పాఠశాల బిల్డింగ్ ఆధునీకరణ పలు అభివృద్ధి పనులను పూర్తి చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలను ఆరోజు నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు నిర్మాణం చేస్తే మోడల్, కస్తూర్బా పాఠశాలకు దాదాపు రెండున్నర కోట్ల రూపాయలతోని సాంక్షన్ తీసుకొని దాదాపు 30 లక్షలతోని కాంపౌండ్ వాల్ ఇతర పనులను ప్రారంభించుకున్నాం అని అన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందని కానీ మన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్లో రెండున్నర సంవత్సరాలల్లో 65 కోట్ల రూపాయలు మన నియోజకవర్గంలో ఇప్పటివరకు ఖర్చు చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో వచ్చి చదువుకుంటున్నరంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు ఏ విధంగా మెరుగుపడ్డాయో ఇదే నిదర్శనం అని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యావ్యవస్థపై 2 గంటల పాటు అసెంబ్లీలో చర్చించినప్పుడు రెండున్నర సంవత్సరాలలో విద్య వ్యవస్థ ఏ విధంగా మెరుగుపరిచామో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షుణంగా వివరించారని తెలిపారు. విద్యను అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం ముందు ఆలోచనతోని ఉందని అలాగే ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ పాఠశాలను ప్రభుత్వం ప్రారంభించి 1600 విద్యార్థులతోని ఆ పాఠశాల నడుస్తోందని అలాగే రాబోయే రోజుల్లో ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్య ప్రమాణాలను పెంచడమే కాకుండా విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం పనులుప్రారంభించుకోవడం జరిగిందని పిల్లర్లు వరకు కూడా నిర్మాణం పూర్తి కావడం జరిగిందని సంవత్సర కాలంలో పాఠశాలను పూర్తిచేసుకుని బీసీ ఎస్సీ,మైనారిటీ,ఎస్టి హాస్టల్స్ విద్యార్థులను ఒకే దగ్గరికి చేర్చి ఒకే దగ్గర చదువుకునే విధంగా, ఎలాంటి కుల మత బేధాలు లేకుండా విద్య విషయంలో అందరూ సమానులే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం పొందే పేద విద్యార్థుల ఆకలి బాధలు తీర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అల్పాహార కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం సంతోషకరమని వారికి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్,వైస్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు మరియు పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, పలువురుప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుకున్న బడికి తిరిగి వచ్చి...

జ్ఞాపకాల ఒడిలో మునిగిపోయిన షబ్బీర్ అలీ...

తాను విద్యనభ్యసించిన పాఠశాల అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు చేయించిన కామారెడ్డి ముద్దుబిడ్డ



**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 15 లోకల్ గైడ్ :** ఒక మనిషి జీవితంలో ఎన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించినా తనను తీర్చిదిద్దిన పాఠశాల జ్ఞాపకాలను మాత్రం ఎప్పటికీ మరచిపోలేడని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. తాను విద్యనభ్యసించిన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, ఇన్‌చార్జి మంత్రి సీతక్క, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, తాను 1971లో విద్యనభ్యసించిన ఈ పాఠశాల తన జీవితంలో ఎంతో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉందన్నారు.నేను చదువుకున్న బడి ఇది. ఈ పాఠశాల నాకు కేవలం ఒక విద్యాలయం కాదు... నా జీవితానికి పునాది వేసిన ప్రదేశం. ఇక్కడి నుంచే నా ప్రయాణం ప్రారంభమైంది. అందుకే ఈ బడికి ఏదో ఒక మంచి చేయాలనే తపన ఎప్పటి నుంచో ఉంది" అని ఆయన భావోద్వేగంగా అన్నారు.తాను ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, తనతో కలిసి చదువుకున్న మిత్రులను, ఆ పాఠశాల జ్ఞాపకాలను ఎప్పటికీ మరచిపోలేనని తెలిపారు.తాను చదువుకున్న పాఠశాలకు తిరిగి వచ్చి, అదే ప్రాంగణంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రస్తుత విద్యార్థులను కలుసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. తనతో కలిసి చదువుకున్న మిత్రులను ఎన్నో సంవత్సరాల తర్వాత అదే పాఠశాలలో కలుసుకోవడం మరపురాని అనుభూతిగా అభివర్ణించారు.భవనం మారుతుంది... కానీ ఈ బడి నాకు ఇచ్చిన జ్ఞాపకాలు మాత్రం ఎప్పటికీ మారవు.ఈ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలి. వారు ఉన్నత స్థాయికి ఎదిగి, తమ పాఠశాలకు, తమ సమాజానికి తిరిగి 'సేవ చేయాలి" అని షబ్బీర్ అలీ ఆకాంక్షించారు.కామారెడ్డి బాయ్స్ స్కూల్ అభివృద్ధి అవసరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయించేందుకు ప్రత్యేకంగా కృషి చేశానని షబ్బీర్ అలీ తెలిపారు.పాత భవనాన్ని తొలగించి ఆధునిక ప్రమాణాలతో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. విద్యార్థులకు నేటి విద్యా ప్రమాణాలకు అనుగుణంగా మెరుగైన వసతులు కల్పించాలన్నదే లక్ష్యమన్నారు.ఆధునిక తరగతి గదులు, డిజిటల్ విద్యా సౌకర్యాలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, ప్రయోగశాలలు, విద్యార్థులకు అవసరమైన ఇతర మౌలిక వసతులతో పాఠశాలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ నిధులతో పాటు పాఠశాల అభివృద్ధికి అవసరమైన చోట తన వంతుగా కూడా సహకరిస్తానని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు.చదువు నేర్పిన బడికి మనం రుణపడి ఉంటాం. ఆ రుణాన్ని పూర్తిగా తీర్చలేకపోయినా... మనకు చేతనైనంత మంచి చేయడం ప్రతి పూర్వ విద్యార్థి బాధ్యత" అని ఆయన అన్నారు.ఇన్‌చార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఒక వ్యక్తి తాను చదువుకున్న పాఠశాలను గుర్తు పెట్టుకుని, దాని అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు.కామారెడ్డి బాయ్స్ స్కూల్‌కు రూ.5 కోట్ల నిధులు తీసుకురావడంలో షబ్బీర్ అలీ ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమని అన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక వసతులు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నూతన భవనం పూర్తయిన తర్వాత ఈ పాఠశాల మరింత మెరుగైన విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ మాట్లాడుతూ, తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి షబ్బీర్ అలీ చూపుతున్న శ్రద్ధ స్ఫూర్తిదాయకమన్నారు.పాఠశాల అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయించడమే కాకుండా, విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు కల్పించాలనే ఆలోచనతో ముందుకు సాగడం అభినందనీయమన్నారు.విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు.జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ, కామారెడ్డి బాయ్స్ స్కూల్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన జరగడం సంతోషకరమన్నారు.పాత భవనం స్థానంలో ఆధునిక వసతులతో కొత్త భవనం నిర్మాణం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు.పాఠశాల అభివృద్ధికి షబ్బీర్ అలీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, కామారెడ్డి బాయ్స్ స్కూల్‌కు నూతన భవనం నిర్మించడం ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన, ఆధునిక విద్యా వాతావరణం అందుబాటులోకి వస్తుందని అన్నారు. తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారి కృషిని అభినందించారు.'బడిని మరచిపోని బిడ్డ'తాను చదువుకున్న పాఠశాలను మరచిపోకుండా, అదే పాఠశాల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు తీసుకురావడంతో పాటు ఆధునిక సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్న షబ్బీర్ అలీపై పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందనలు వ్యక్తం చేశారు.జీవితంలో ఎంత ఎదిగినా తనకు విద్యనందించిన పాఠశాలను గుర్తుంచుకుని, భవిష్యత్ తరాల విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే ఆలోచన "చదువు ఇచ్చిన బడికి రుణం తీర్చుకోవాలనే గొప్ప మనసుకు నిదర్శనం" అని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దోమ పుట్టకముందే దెబ్బ!

బ్రీడింగ్ పాయింట్లపై ఎంఎంసీ నిఘా..

నిరంతర పర్యవేక్షణకు కమిషనర్ ఆదేశాలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, సెప్టెంబర్ 15:** దోమలు పుట్టిన తర్వాత నియంత్రించడంకంటే.. అవి వృద్ధి చెందే ప్రాంతాలను ముందుగానే గుర్తించి నిర్మూలించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. బోవెన్‌పల్లి సర్కిల్ పరిధిలోని పలు దోమల లార్వా బ్రీడింగ్ పాయింట్లను మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న యాంటీ లార్వల్ ఆపరేషన్లు, దోమల నియంత్రణకు వినియోగిస్తున్న విధానాలు, ఎంటమాలజీ సిబ్బంది ఫీల్డ్ విజిట్ల తరచుదనం, రీ-ఇన్‌స్పెక్షన్లపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. బ్రీడింగ్ పాయింట్లపై నిరంతరం నిఘా ఉంచాలని, లార్వా గుర్తించిన ప్రాంతాల్లో తక్షణమే నియంత్రణ చర్యలు చేపట్టాలని కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. పరిశీలన సందర్భంగా స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడిన కమిషనర్.. తమ ప్రాంతాల్లో ఎంటమాలజీ సిబ్బంది అందుబాటు, వారి పనితీరు, దోమల నియంత్రణ చర్యల అమలుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. బ్రీడింగ్ పాయింట్లను గుర్తించి చర్యలు తీసుకున్న అనంతరం కూడా పరిస్థితిని పర్యవేక్షించాలని, క్రమం తప్పకుండా రీ-విజిట్లు నిర్వహించి ఫలితాలను క్రాస్ చెక్ చేయాలని అధికారులకు సూచించారు. దోమల వృద్ధిని అరికట్టేందుకు ముందస్తు చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల వృద్ధికి అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు సూచించారు. దోమల నియంత్రణ కేవలం మున్సిపల్ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని.. ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని పేర్కొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## కాపర్ వైర్ చోరీ ముఠా అరెస్ట్...

**8మంది నిందితులు అరెస్ట్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** బెల్లంపల్లి రూరల్ సర్కిల్ పరిధితో పాటు వివిధ ప్రాంతాల్లో బిఎస్ఎన్ఎల్ టవర్‌లకు సంబంధించిన కాపర్ వైర్లు చోరీ చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేసారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ పర్యవేక్షణలో,ఎసిపి బెల్లంపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో,పోలీసు అధికారులు,ప్రత్యేక బృందాలు సమన్వయంతో నిరంతరం దర్యాప్తు చేపట్టి,సాంకేతిక ఆధారాలు ఇతర సమాచారాన్ని విశ్లేషిస్తు నిందితులను గుర్తించి 8మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు రూరల్ సిఐ సిహెచ్ హనూక్ తెలిపారు. ఉప్పరి సంపత్,గొమాస అజయ్ కృష్ణ,మారినేని రాజ్‌కుమార్,గొమాస అనుకృష్ణ,దుర్గం శేఖర్,దుర్గం అంకులు,పాండి రాజ్‌కుమార్,సాంబోజు రమేష్ లను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో ఎదుట హాజరుపరచినట్లు సిఐ తెలిపారు.కాపర్ వైర్ చోరీలకు సంబంధించి నిందితుల గత నేర చరిత్ర,వారి గ్యాంగ్ కార్యకలాపాలు,ఇతర ప్రాంతాల్లో జరిగిన ఇలాంటి చోరీ కేసుల్లో వారి ప్రమేయం తదితర అంశాలపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని,అదేవిధంగా సంబంధిత గ్యాంగ్‌లపై సస్పెక్ట్ షీట్లు ప్రారంభించి,వారి నేర కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచడంతో పాటు,భవిష్యత్‌లో ఇలాంటి నేరాలకు పాల్పడకుండా అవసరమైన చట్టపరమైన నిరోధక చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రభుత్వ ఆస్తులు,ప్రజా ఆస్తులు,టెలికాం మౌలిక వసతుల పరిరక్షణకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటారని,కాపర్ వైర్ చోరీలు,టెలికాం పరికరాల చోరీలు, ఇతర నేరాలకు పాల్పడే వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ఆపరేషన్‌లో సిసిఎస్ ఎసిపి కె రవికుమార్,సిసిఎస్ సిఐ టి గోపి,ఎస్ఐ భాస్కర్ రావు,తాల్లగురిజాల ఎస్ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం...



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మంచిర్యాల జిల్లాలోని రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జిల్లా అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నేటివరకు ఎన్నికలు కాని పట్టణ,మండల ఆర్యవైశ్య సంఘాల ఎన్నికలను నిర్వహించాలని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శి ముక్తా శ్రీనివాస్,మహాసభ ప్రత్యేక సలహాదారు నలుమాసు కాంతయ్యలు సూచించారు.ఈ మేరకు బెల్లంపల్లి డివిజన్లోని పట్టణ మండలాల ఎన్నికల నిర్వహించడానికి జిల్లా మాజీ అధ్యక్షుడు రేణికుంట్ల శ్రీనివాస్ ను కన్వీనర్ గా,జిల్లా కోశాధికారి కౌటారం సత్యనారాయణ,ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు విద్యాసాగర్,ప్రధాన కార్యదర్శి పాత భాస్కర్,కోశాధికారి మంచాల రత్నాకర్,యువజన విభాగం అధ్యక్షులు బాల సంతోష్ లను నియమించారు.నెల రోజులలో బెల్లంపల్లి డివిజన్లోని మండలాలు,పట్టణాల్లో ఎన్నికలు నిర్వహిస్తు సభ్యత్వాలు సైతం పెంపొందించడానికి కృషి చేయాలని ఆదేశించారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో క్వార్టర్లీ తనిఖీ**



**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 15 లోకల్ గైడ్ :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో క్వార్టర్లీ తనిఖీలో భాగంగా క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత, నిర్వహణ, సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థ, ప్రవేశ నియంత్రణ చర్యలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గోదాం భద్రతకు సంబంధించి అమలు చేస్తున్న ప్రమాణాలు, రికార్డుల నిర్వహణను కూడా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈవీఎంల భద్రత, గోదాం నిర్వహణ విషయంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్. వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, ఎన్నికల సూపరింటెండెంట్ రాజేశ్వర్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం ఈనెల 18, 19 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** నల్గొండ జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం ఈ నెల 18 ,19 తేదీలలో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు టీయూడబ్ల్యూజే-ఐజేయూ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి తెలిపారు . దీక్షల నేపథ్యం లో నల్గొండ కలెక్టరేట్ వద్ద స్థల పరిశీలన చేశారు .నల్గొండ నగర జర్నలిస్టులకు తక్షణమే ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18, 19 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఐజేయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నారు.నల్గొండ కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ఈ దీక్షా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం యూనియన్ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దీక్షా స్థలాన్ని సందర్శించిన అనంతరం, కార్యక్రమ విజయవంతానికి అవసరమైన ఏర్పాట్లు , స్థల సౌకర్యాలపై ఆయన యూనియన్ నాయకులతో సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల న్యాయమైన హక్కుల సాధన కోసం చేపట్టే ఈ దీక్షలను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోపాటు జర్నలిస్టు నాయకులు అబ్బోజు మదనా చారి తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆనందోత్సవాల నడుమ వినాయక చవితి వేడుకలు.



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో వినాయక చవితి పర్వదినం సోమవారం భక్తులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ క్యాంప్ కార్యాలయంలో వినాయక చవితి వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్రంలోని ప్రజలందరు సుఖశాంతులతో వీరాజిల్లుతు పాడిపంటలు సమృద్ధిగా పండేలా దీవించాలని సర్వవిఘ్నాలు తొలగించే ఆ విఘ్నేశ్వరుడిని పూజించినట్లు తెలిపారు.పట్టణంలోని15వ వార్డులో కౌన్సిలర్ చింతల వసంత,పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో,రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ పులియాల రవికుమార్ లు ఏర్పాటు చేసిన గణేష్ మండపాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన వినాయక మండపాలను సందర్శించి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.భక్తులు ఎన్నో కష్టనష్టాలు ఓర్చుకొని వినాయక మండపాలను ఏర్పాటు చేసి ఆ గణపతి దేవుని ప్రతిష్టించి పూజలు చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు.అదేవిధంగా ఇటీవల కాజీపేట2 గని ప్రమాదంలో గాయపడిన బెల్లంపల్లి పట్టణం టేకులబస్తీకి చెందిన లక్కపట్ల క్రాంతి కుమార్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అత్యవసర సమయంలో ఎలాంటి వైద్య సహాయ సహకారాలు అవసరం ఉన్న తనకు తెలియజేయవచ్చని ఆయన పేర్కొన్నారు.ఎమ్మెల్యే వెంట నాయకులు దావ రమేష్,చిలుమల శంకర్,దేవసాని ఆనంద్,కన్నూరి వెంకటేష్,డి రమేష్,చింతల లోకేశ్వర్,హరీష్,సాయి తదితరులు ఉన్నారు.

## ఉప్పల్ శ్మశాన వాటికలకు నిధులు ఇవ్వాలి

**మంత్రి శ్రీధర్‌బాబుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, సెప్టెంబర్ 15 :** ఉప్పల్ నియోజకవర్గంలోని శ్మశాన వాటికలు, సమాధి స్థలాలను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం మంత్రికి వినతిపత్రం సమర్పించారు. ఉప్పల్ నియోజకవర్గం అత్యంత జనసాంద్రత కలిగిన పట్టణ ప్రాంతమని, అనేక పాత, కొత్త కాలనీలు విస్తరించి ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. చాలా శ్మశాన వాటికలు, సమాధి స్థలాలు ఏళ్ల క్రితం ఏర్పాటు చేసినవేనని, ప్రస్తుతం సరైన నిర్వహణ లేక మౌలిక సదుపాయాల కొరతతో ఇబ్బందికరంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆత్మీయులను కోల్పోయిన సమయంలో అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్య పేద, మధ్యతరగతి కుటుంబాలకు మరింత భారంగా మారుతోందని వివరించారు.

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

శ్మశాన వాటికల్లో ప్రహరీ గోడలు, ప్రవేశ ద్వారాలు, సీసీ రోడ్లు, అంతర్గత మార్గాలు, వేచి ఉండే షెడ్లు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, లైటింగ్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక విద్యుత్, గ్యాస్ ఆధారిత దహన వాటికలు, దహన వేదికల ఆధునీకరణతోపాటు పచ్చదనం, పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.ప్రతి ఒక్కరికీ గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు నిర్వహించుకునేలా శ్మశాన వాటికలను అభివృద్ధి చేయడం ప్రభుత్వ బాధ్యతగా భావించి ప్రత్యేక గ్రాంట్ మంజూరు చేయాలని లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అత్యవసరమైన ఈ అంశంపై సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా నిధులు విడుదల చేయాలని మంత్రి శ్రీధర్‌బాబును కోరారు.

## సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**రామ్ మందిర్ వినాయక మండపం, వివేకానంద యూత్ అసోసియేషన్, చైతన్య యువజన సంఘం, ఐబీ యూత్ కాంగ్రెస్ గణేష్ మండపం, భరత్ సాయి రెడ్డి యూత్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో జరిగిన పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు**

**వేడుకల్లో పాల్గొన్న జయారెడ్డి, గుణ చైతన్య రెడ్డి దంపతులు, కాబోయే వధూ వరులు భరత్ సాయి రెడ్డి-పాలక్ పటేల్, నిర్మలా జగ్గారెడ్డి ఇతర కుటుంబ సభ్యులు**





**లోకల్ గైడ్ /సంగారెడ్డి :** వినాయక చవితి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వినాయక మండపాల్లో ఏర్పాటు చేసిన తొలి రోజు పూజా కార్యక్రమాల్లో ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.వేడుకల్లో భాగంగా తొలుత రామ్ నగర్‌లోని రామ్ మందిర్ వద్ద కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. జగ్గారెడ్డి స్వయంగా భజన చేస్తూ భక్తులతో కలిసి వీధుల గుండా ఊరేగింపుగా బ్రాహ్మణవాడకు చేరుకున్నారు. అక్కడి నుంచి మట్టి గణపతి విగ్రహాన్ని తీసుకువచ్చి రామ్ మందిర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రతిష్ఠించారు. అనంతరం వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, జగ్గారెడ్డి కుమారుడు భరత్ సాయి రెడ్డి పర్యవేక్షణలో గంజి మైదాన్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జగ్గారెడ్డి కుమార్తె జయారెడ్డి, అల్లుడు గుణ చైతన్య రెడ్డి తొలి పూజల్లో పాల్గొన్నారు. రామ్ మందిర్ యువసేన సభ్యుడు దత్తు ఆధ్వర్యంలో రామ్ మందిర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జరిగిన ప్రత్యేక పూజల్లోనూ జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.సంగారెడ్డి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్ అధ్యక్షతన చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కూడా కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు కూన సంతోష్ ఆధ్వర్యంలో ఐబీ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బైపాస్ రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద తూర్పు భరత్ సాయి రెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో భరత్ సాయి రెడ్డి, ఆయన కాబోయే సతీమణి పాలక్ పటేల్ ఆధ్వర్యంలో తొలి రోజు పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి ప్రజలకు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## బస్టాండ్ లోపలికి బస్సులు వెళ్లక ప్రజల అవస్థలు...

**పట్టించుకోని ఎమ్మెల్యే,అధికార యంత్రాంగం..**




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కొత్త బస్టాండ్ లోపలికి బస్సులు రాక బెల్లంపల్లిలోని ప్రజలు,విద్యార్థులు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు పేర్కొన్నారు.పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు.బస్సులు రోడ్డుపై ఆపడం వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులు,ఉద్యోగులు మహిళలు చిన్నారులు రోడ్డు దాటే మార్గంలో ప్రమాదాలకు గురయ్యాయి ప్రమాదం పొంచి ఉందని,అదేవిధంగా వర్షానికి తడిసి,ఎండకు ఎండుతు ఎన్నో ఇబ్బందులు పడుతున్నా ఎమ్మెల్యే,సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు.వెంటనే ఆసిఫాబాద్ డిపో మేనేజర్,బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ లు స్పందించి బస్టాండ్ లోపల నిపుణులతో పర్యవేక్షించి ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా చర్యలు తీసుకొని బస్టాండ్ లోపలికి బస్సులు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రయాణికులు బస్టాండ్ లోపల ఎదురుచూస్తున్నప్పటికీ బస్సులు లోపలికి వెళ్లకుండా ప్రధాన రహదారి గుండా వెళ్ళిపోతుండ డంతో అనేకమంది నష్టపోతున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,మండల కార్యదర్శి తోగరి రాహుల్,రాజేష్,శేఖర్,సన్ని తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్




**లోకల్ గైడ్,వికారాబాద్ :** జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం లో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సోమవారం అదనపు కలెక్టర్ వెంకటాచారి ల తో కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామాగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తో పాటు డి ఆర్ ఓ స్వర్ణలత, తహసీల్దార్ లక్ష్మినారాయణ,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నెమత్ హాలీ,సిబ్బంది వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గెలుపుకు కష్టపడిన వారిని పట్టించుకోవడం లేదు....

**సీనియర్లకు సముచిత స్థానం కల్పించకుంటే అధిష్టానానికి ఫిర్యాదు...**



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** బెల్లంపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి గెలుపు కోసం కృషి చేసిన నాయకులు కార్యకర్తలను పట్టించుకోవడం లేదని పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.మంగళవారం పట్టణ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు,టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీలో చేరిన వలస వాదులకు ప్రాధాన్యం ఇస్తు,ఎన్నో సంవత్సరాలుగా పార్టీనే నమ్ముకుని పనిచేస్తున్న సీనియర్లను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బెల్లంపల్లి ఎమ్మెల్యే ఇప్పటికైనా తన విధానాలను మార్చుకుని అందరిని కలుపుకొని పనిచేయాలని



సూచించారు.రాబోయే ఎన్నికలలో బెల్లంపల్లిలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే ఎమ్మెల్యే అందరిని కలుపుకొని పనిచేయాలని లేనిపక్షంలో ఎమ్మెల్యేపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అబ్జల్,మునిమంద రమేష్,ఎంఎ నయీం,రొడ్డ శ్యాం,ఎండి గౌస్,జక్కుల శ్రీధర్,చిప్ప మనోహర్,బొడ్డు నారాయణ,కటకం సతీష్, సిలివేరి సత్యనారాయణ,సూరం బానేష్,మేకల శ్రీనివాస్,మత్తమారి సత్తిబాబు,మంగమూర్తి,దాసరి సంజీవ్,మతమారి జగన్,బైరి శ్రీనివాస్,మతమారి శ్రీనివాస్,రాజబ్రహ్మం,గడ్డం అశోక్,కళ్యాణం పోషం,అజీమ్ భాయ్,ఎండి రహీం,హరీష్ పాండే,బబ్లు,ఆర్ఎం సింగ్,నక్క కృష్ణ,రాజారత్నం,చిన్న,జీలకర వాసు,సబ్బని రాజనర్సు,టిఎల్ చారి,జంజరాల మనోహర్,కుమ్మరి శంకర్,జూపాక లక్ష్మీనారాయణ,మల్లేష్,బాబురావు, సోగాల రవి,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మత పెద్దలతో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల సమావేశం

**జిల్లాలో ప్రజల మధ్య ఉన్న సోదరభావం, పరస్పర సహకారం ఎల్లప్పుడూ కొనసాగాలని ఆకాంక్ష.**




**నిర్మల్ : లోకల్ గైడ్ :** నిర్మల్ జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, గణేష్ శోభాయాత్రను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో ప్రజల మధ్య ఉన్న సోదరభావం, పరస్పర సహకారం ఎల్లప్పుడూ కొనసాగాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలు, శోభాయాత్ర సందర్భంగా ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు. ముస్లిం మత పెద్దలు తమ చిన్ననాటి అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచుకున్నారు. గతంలో గణేష్ ఉత్సవాల సమయంలో హిందూ సోదరులతో కలిసి పాల్గొన్న సందర్భాలను గుర్తుచేసుకుంటూ, నిర్మల్‌లో ప్రజల మధ్య ఉన్న స్నేహభావం, సోదరభావం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన ఏర్పాట్లు, తమకు ఉన్న సూచనలు సమస్యలను మత పెద్దలు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. వారి సూచనలు, అభ్యర్థనలను జిల్లా ఎస్పీ సానుకూలంగా విని, ఎలాంటి సమస్య ఎదురైనా పోలీసు శాఖ అందుబాటులో ఉంటుందని, అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజలందరూ తనకు సమానమేనని, ఎవరికైనా ఏదైనా సమస్య లేదా ఇబ్బంది ఎదురైతే తనను సంప్రదించవచ్చని, వారి సమస్యలను విని పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.ఉత్సవాలు, శోభాయాత్ర మరియు నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పోలీసు శాఖ అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు.ప్రజలందరి సహకారంతో నిర్మల్ జిల్లాలో శాంతి, సోదరభావం మరియు పరస్పర గౌరవంతో గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిద్దామని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, తో పాటు నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు కృష్ణ, ప్రవీణ్, సమ్మయ్య పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మల్ కొయ్య బొమ్మల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

**పొనికి చెట్ల పెంపకానికి ప్రోత్సాహం.. పుష్కరాల్లో విక్రయాలు, ప్రదర్శనకు స్టాళ్లు**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్ : లోకల్ గైడ్ :** నిర్మల్ కొయ్య బొమ్మల కళను పరిరక్షిస్తూ, కళాకారులకు ప్రోత్సాహం అందించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు.మంగళవారం నిర్మల్ పట్టణంలోని కొయ్య బొమ్మల ప్రాంగణాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొయ్య బొమ్మల చరిత్ర, తయారీ విధానం, మార్కెటింగ్, కళాకారుల పరిస్థితి, పొనికి కర్ర లభ్యత తదితర అంశాలపై నిర్వాహకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిర్మల్ కొయ్య బొమ్మలకు దేశ, విదేశాల్లో ప్రత్యేక గుర్తింపు ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కళ ద్వారా నిర్మల్ జిల్లాకు అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించిందని, తరతరాలుగా కొనసాగుతున్న ఈ కళను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బొమ్మల తయారీకి ప్రధానంగా ఉపయోగించే పొనికి చెట్ల పెంపకానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలను నిర్మల్ కొయ్య బొమ్మల మార్కెటింగ్‌కు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. బాసరలో రానున్న గోదావరి పుష్కరాల సందర్భంగా కొయ్య బొమ్మల ప్రదర్శన, విక్రయాల కోసం ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొయ్య బొమ్మల కళ అభివృద్ధి, కళాకారులకు మరింత ప్రోత్సాహం, మార్కెటింగ్ అవకాశాల పెంపు తదితర అంశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ పరిశీలనలో డీపీవో శ్రీనివాస్, డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, తహసీల్దార్ రాజు, అధికారులు, నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50719 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# ఎమ్మెల్యే గడ్డం వినోద్ జన్మదిన వేడుకలు...




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముందస్తు జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణం,వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు,కౌన్సిలర్లు,కార్యకర్తలు,అభిమానులు,శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే తో కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు తన పుట్టినరోజు సందర్భంగా తనను అభిమానించే ప్రతి ఒక్కరి ప్రేమ,ఆప్యాయతలు తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నాయని అన్నారు.బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలే తన కుటుంబం అని,ప్రజల ఆశీస్సులతో మరింత బాధ్యతగా పనిచేస్తు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం సుకుమారి,మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి, కౌన్సిలర్లు చింతల వసంత,ఢీకొండ పద్మ,పోలు ఉమాదేవి,నిజామోద్దిన్,కంకటి ప్రణీత,జంగం కల్పన,వంశీకృష్ణ,పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్,నాయకులు చిలుముల శంకర్,కంకటి శ్రీనివాస్,దేవసాని ఆనంద్,కన్నూరి వెంకటేష్,అలీ తదితరులు పాల్గొన్నారు.

# మైలారం గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం...



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** నెన్నల మండలంలోని మైలారం గ్రామపంచాయతీలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ డాక్టర్స్ సెల్ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.ప్రతి ఒక్కరు తమ తమ ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహించాలని,వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన వైద్యం పొందాలని సూచించారు.ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు.ప్రజల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి ప్రధాన ఆధారమని,ఇలాంటి ఆరోగ్య శిబిరాలను గ్రామీణ ప్రాంతాల్లో మరింత విస్తృతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి,డాక్టర్ చందన సుధాకర్,ఆర్గనైజర్ పి మహేష్,గ్రామ ప్రజలు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని సన్నిధిలో సర్పంచ్ హిరలాల్ దంపతులు

ప్రజలకు విజయాలు.. యువతకు లక్ష్యసాధన..

గ్రామాభివృద్ధి సజావుగా సాగాలని ప్రత్యేక పూజలు



**కారేపల్లి (సింగరేణి ), సెప్టెంబర్ 15 (లోకల్ గైడ్ న్యూస్):** భాగ్యనగర్ తండా 4వ వార్డులో కొలువైన విఘ్నేశ్వర స్వామి మండపం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజల్లో సర్పంచ్ బానోత్ హిరలాల్--సుమ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు.ప్రజలు చేపట్టే ప్రతి కార్యక్రమంలో విఘ్నాలు తొలగి, అనుకున్న పనులు విజయవంతంగా పూర్తయ్యేలా విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు అందించాలని సర్పంచ్ దంపతులు ఆకాంక్షించారు. ముఖ్యంగా గ్రామంలోని యువత విద్య, ఉద్యోగ, పోటీ పరీక్షలు తదితర రంగాల్లో ప్రతిభ కనబరిచి తమ లక్ష్యాలను సాధించేలా స్వామివారు శక్తి, ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.అలాగే విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా కొనసాగాలని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు మరింత మెరుగుపడాలని సర్పంచ్ దంపతులు ఆకాంక్షించారు. గ్రామ ప్రజల ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలోపేతం కావాలని ప్రత్యేకంగా ప్రార్థించారు.ఈ సందర్భంగా మండపం వద్ద భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో విఘ్నేశ్వర స్వామి మండపం నిర్వహణ కమిటీ సభ్యులు రాజకుమార్, ప్రేమ్‌కుమార్, ప్రసాద్, శ్రీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆయా ప్రాజెక్టుల కింద భూసేకరణ చెల్లింపులు వేగవంతం చేయాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** భూసేకరణ చెల్లింపులలో భాగంగా జిల్లాలో ఆయా ప్రాజెక్టుల కింద భూసేకరణ చెల్లింపులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.భూసేకరణ పై ప్రతి వారం నిర్వహించే సమీక్షలో భాగంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ, నీటిపారుదల ఇంజనీరింగ్ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు.డిండి,చింతపల్లి, పెండ్లిపాకల, శివన్న గూడెం, తదితర రిజర్వాయర్ల కింద భూములు కోల్పోయిన రైతులకు చెల్లింపులు చేసేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినందున ఆయా ప్రాజెక్టుల వారిగా పెండింగ్ లో ఉన్న భూసేకరణ చెల్లింపులన్నింటిని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో రెవెన్యూ, ప్రాజక్టుల ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి చెల్లింపులు వేగవంతం చేయాలన్నారు.అవసరమైనచోట జిల్లాస్థాయి సంప్రదింపుల సమావేశాన్ని నిర్వహించాలని, ఎట్టి పరిస్థితులలో తప్పుగా చెల్లింపులు చేయవద్దని, ఇంజనీరింగ్ అధికారులు , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆయా ప్రాజెక్టులు రిజర్వాయర్ల కింద సేకరించిన భూములకు సంబంధించి అవార్డు, అలైన్మెంట్ ,మ్యాపు, జియో కోఆర్డినేటర్ తో సహా ఫైలు నిర్వహించాలని ఆదేశించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియాన్ మావి, డిఆర్ఓ దశరథ, ఆయా ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు హాజరయ్యారు.

## వ్యభిచార ముఠా నిర్వాహకుడిపై పీడీ యాక్ట్ ప్రయోగం: పోలీస్ కమిషనర్



**ఖమ్మం, సెప్టెంబర్,15: లోకల్ గైడ్ :** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళలను వ్యభిచారంలోకి దింపి ఆర్థిక లాభాలు పొందుతున్న బత్తుల బాలకృష్ణ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పీడీ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు. లిఖమ్మం జిల్లా ముదిగొండ మండలం, చిరుమర్రి గ్రామానికి చెందిన నిందితుడు బత్తుల బాలకృష్ణ, 30సం,,ఆర్థిక లాభాల కోసం జిల్లాలో వ్యభిచార గృహాలను నిర్వహిస్తూ,మహిళలను వ్యభిచారంలోకి తీసుకువచ్చే అసాంఘిక, అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. నిందితుడు బాలకృష్ణపై ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఖమ్మం టూ టౌన్, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో, అనైతిక రవాణా, వ్యభిచార నిరోధక చట్టం కింద కేసులు నమోదయ్యాయి.లి2026 జనవరి 6న విశ్వసనీయ సమాచారం మేరకు ఖమ్మం గాంధీచౌక్‌లోని ఓ లాడ్జిలోని గది ని పోలీసులు దాడి చేశారు. వ్యభిచార కార్యకలాపాల కోసం లాడ్జిలో గది పొందేందుకు అధిక మొత్తంలో డబ్బు చెల్లించినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు బాలకృష్ణ, మెరెడ్డి సత్యవతి, లాడ్జి మేనేజర్ అలకుంట్ల శ్రీకాంత్ తో కలిసి కుట్రపూరితంగా వ్యవహరించినట్లు తెలిపారు. కాకినాడ కు చెందిన మహిళను ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకొని వ్యభిచారంలోకి తీసుకువచ్చినట్లు, ఖమ్మంకు తరలించి లాడ్జి గదిలో ఉంచి, కస్టమర్ల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు కేసు దర్యాప్తులో వెల్లడైంది.నిందితుడి నేర ప్రవర్తనను నిరోధించేందుకు శాంతిభద్రతల పరిరక్షణ, ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టం, 1986 (పీడీ యాక్ట్) సెక్షన్ 3(2) కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసి చంచల్‌గూడ సెంట్రల్ జైలు కు తరలించారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జిల్లాలో మరోసారి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు "మాదక ద్రవ్యాల నియంత్రణ సమన్వయ జిల్లా స్థాయి కమిటీ" నిర్ణయించింది.మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన "మాదక ద్రవ్యాల నియంత్రణ సమన్వయ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలు మాదకద్రవ్యాల బారిన పడకుండా ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా పట్టణస్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మాదకద్రవ్యాలు, మద్యం, సిగరెట్ల వంటివి ఎక్కువగా వినియోగించే ప్రాంతాలను గుర్తించి కౌన్సిలర్ల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించాలి.స్వయం సహాయక మహిళా సంఘాలు ప్రతినెల నిర్వహించే గ్రామైక్య సంఘాలలో మాదకద్రవ్యాల విషయాన్ని ఒక అంశంగా తీసుకొని చర్చించి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు అవసరమైన అవగాహన సామాగ్రిని రూపొందించి పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇటీవల కాలంలో నల్గొండ, నకిరేకల్, మిర్యాలగూడ తదితర ప్రాంతాలలో డ్రగ్స్ కేసులు ఎక్కువగా నమోదైనట్లు గుర్తించడం జరిగిందని, ఈ ప్రాంతాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని ,మాదకద్రవ్యాల వినియోగం ద్వారా ప్రాణ నష్టం వంటివి జరగకుండా నిరోధించాల్సిన బాధ్యత అందరి పై ఉందని అన్నారు. యువత, విద్యార్థులను మాదకద్రవ్యాలు ఎక్కువగా ఆకర్షిస్తున్నందున వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం, అలాగే డి అడిక్షన్ సెంటర్లో ఉన్నవారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని చెప్పారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన డి అడిక్షన్ సెంటర్ ను వెంటనే ప్రారంభించేందుకు ఏర్పాటు చేయాలని జిల్లా ఆసుపత్రి అధికారులను ఆదేశించారు .అలాగే జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ వైద్యశాలలు, జిజిహెచ్ తో సహా డ్రగ్ టెస్టింగ్ కిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. మద్యం షాపులలో ప్రత్యేకించి బెల్టు షాపుల్లో మైనర్ల కు మద్యం అమ్మకుండా చర్యలను కట్టుదిట్టం చేయాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు.గ్రామాలలో మితిమీరిన మద్యం, పొగాకు ,గాంజా వంటివి వినియోగించే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలలో ఎన్ వై కే కో-ఆర్డినేటర్లు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ ను ఆదేశించారు .పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులను నిరంతరం గమనిస్తూ ఉండాలని, ఎవరైనా ఆల్కహాల్ లేదా సిగరెట్లు,మత్తు పదార్థాలు, ఇతర చెడు వ్యసనాల వైపు మళ్లుతున్నట్లయితే వారిని గుర్తించి వెంటనే కౌన్సిలింగ్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రత్యేకించి రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్లలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతున్నదని,ముఖ్యంగా చిన్నవయస్కులు మత్తుమందులకు బానిస అవుతున్నారని, ఈ సంవత్సరం 130 నేర కేసులలో చిన్న వయస్సువారి భాగస్వామ్యం ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిని నిరోధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వీరు అన్ని రకాల కేసులలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వామ్యం కలిగి ఉన్నట్లు ఆయన చెప్పారు. యువత తప్పుడు మార్గంలో వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇందులో భాగంగా అవగాహనతో పాటు, మాదక ద్రవ్యాలు వినియోగించిన వారిని ఆధారాలతో సహా గుర్తించేందుకు అన్ని పిహెచ్ సిలలో డ్రగ్ టెస్టింగ్ కిట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే మత్తు పదార్థాలు ఎక్కువగా వినియోగించేందుకు అవకాశం ఉన్న సంస్థలు, ప్రాంతాలను గుర్తించి ప్రతి జిల్లా అధికారికి రెండు, మూడు సంస్థల్లో అవగాహన కల్పించేందుకు అవకాశం కల్పిస్తే బాగుంటుందని సూచించారు. మద్యం షాపులు,బెల్ట్ షాపుల్లో మైనర్లకు మద్యం అమ్మకుండా చూడాలని,కళాశాలలు, పాఠశాలల్లో కౌన్సిలర్ల ద్వారా కౌన్సిలింగ్ ఇప్పించాలని చెప్పారు.శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్ శ్రీకాంత్ రెడ్డి ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియాన్ మావి,డిఆర్ఓ దశరథ్, డి ఎఫ్ ఓ రాజశేఖర్, సంబంధిత జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మైనార్టీల కుట్టుమిషన్లకు కదలిక!

ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశాలతో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబైదుల్లా కొత్వాల్‌కు మహమ్మద్ హనీఫ్ వినతి



**కారేపల్లి, సెప్టెంబర్ 15 (లోకల్ గైడ్ న్యూస్):** మైనార్టీ లబ్ధిదారులకు మంజూరైన కుట్టుమిషన్లను వెంటనే పంపిణీ చేసి, స్వయం ఉపాధికి చేయూత అందించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ హనీఫ్ కోరారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కొత్వాల్‌ను హనీఫ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వైరా నియోజకవర్గంలోని వైరా, వైరా మున్సిపాలిటీ, కొణిజర్ల మండలాలకు మంజూరైన కుట్టుమిషన్లను లబ్ధిదారులకు ఆలస్యం లేకుండా అందించాలని కోరుతూ చైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు. మైనార్టీ మహిళలు, నిరుపేద కుటుంబాలకు కుట్టుమిషన్లు స్వయం ఉపాధికి ఉపయోగపడతాయని, వాటి పంపిణీతో పలువురు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉంటుందని హనీఫ్ వివరించారు.వినతిపై సానుకూలంగా స్పందించిన మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కొత్వాల్, మంజూరైన కుట్టుమిషన్లను త్వరలోనే లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మహమ్మద్ హనీఫ్ తెలిపారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో మైనార్టీ లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# SIR ఫేజ్-2పై ఉట్నూర్ మండలం ముఖ్య లనాయకులతో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారి కీలక సమావేశం



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 15** ఉట్నూర్ మండలంలోని ముఖ్య నాయకులతో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు ా×= ఫేజ్-2పై కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ా×= ఫేజ్-2 ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులతో వివరంగా చర్చించారు.ా×= ఫేజ్-2పై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా ప్రతి నాయకుడు బాధ్యతతో పనిచేయాలని, ా×= ఫేజ్-2ను విజయవంతం చేయడంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు.

## విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు

కుటుంబసమేతంగా భక్తులకు అన్న ప్రసాదం వడ్డించిన వెడ్మ బొజ్జు పటేల్ :-




**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 15 :** ఉట్నూర్ : ఉట్నూర్ మండలం లింగోజితాండా లో ఈరోజు గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దంపతులు.ప్రజలు విఘ్నాలను తొలగించి కష్టాల్లో అండగా నిలిచే వారు గణనాధుడు అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్థానికులకు ఎమ్మెల్యే గారు కుటుంబసమేతంగా అన్న ప్రసాదాన్ని భక్తులకు వడ్డించారు.స్థానికులు ఎమ్మెల్యే దంపతులకు శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్,ఉప సర్పంచ్ హరినాయక్,గ్రామస్తులు,యువకులు వినాయక మండప కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నూతి మీద గణపతికి కలెక్టర్ ప్రత్యేక పూజలు



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 15 :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం రాత్రి ఆదిలాబాద్ పట్టణంలోని చారిత్రాత్మక 'నూతి మీద గణపతి' మండపాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. మండపానికి చేరుకున్న కలెక్టర్‌కు కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి పూలు, ఫలాలు సమర్పించి ప్రత్యేక హారతి నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందజేసి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలకు గణేష్ చతుర్థి శుభాకాంక్షలు తెలిపారు. 'నూతి మీద గణపతి' కి ఉన్న చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతను కొనియాడారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి జిల్లా సుభిక్షంగా ఉండాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు.ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు, అర్చకులు, అధికారులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ట్రస్ట్ చైర్మన్



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 15 (భైంసా) :** కుబీర్ మండలం చోండి గ్రామంలో అజాద్ యూత్ గణేష్ మండలి దగ్గర అన్నదాన కార్యక్రమనికి ముఖ్య ఆహ్వానితులుగా యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు ప్రజా ట్రస్ట్ చైర్మన్ అక్కడికి వచ్చి గణేశునికి హారతి నిర్వహించిన అనంతరం చోండి గ్రామంలోని గణనాథుల దగ్గరికి వెళ్ళి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి ఇచ్చారు. అన్నదాన కార్యక్రమంలో ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పటేల్ గారు పాల్గొన్నారు అనంతరం అన్నదానం స్వీకరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆజాద్ గణేష్ యూత్ సభ్యులు, ఇతరత్రా యూత్ సభ్యులు స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని కుటుంబాలకు అదిరిపోయే గుడ్ న్యూస్.. ఇళ్ల నిర్మాణంపై ముఖ్యమంత్రి కీలక నిర్ణయం!




ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి కుటుంబానికి 2029 నాటికి సొంతింటి కలను నెరవేర్చేందుకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. 2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పీఎంఏవై, పీఎం జన్‌మన్ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, డూప్లికేషన్ లేకుండా పారదర్శకంగా జాబితాలను రూపొందించాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా తుది జాబితాలు ఖరారు అవుతాయి.అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. 2029 నాటికి అర్హులైన ప్రతి కుటుంబానికి సురక్షితమైన, శాశ్వతమైన ఇల్లు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. 'హౌసింగ్ ఫర్ ఆల్' కార్యక్రమాన్ని సంతృప్తి స్థాయిలో అమలు చేయాలని స్పష్టం చేశారు. గృహ నిర్మాణ శాఖపై సీఎం చంద్రబాబు క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. 2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్, పీఎం జన్‌మన్ సహా వివిధ పథకాల కింద చేపట్టాల్సిన ఇళ్ల నిర్మాణాలను వచ్చే నెలలోగా గ్రౌండింగ్ చేయాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో మరో 1.5 లక్షల ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. డిసెంబర్ 2026 నాటికి 2.05 లక్షల ఇళ్లు, 2027 మార్చి నాటికి మరో 2.74 లక్షల ఇళ్లు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యాలను నిర్దేశించారు. రాష్ట్రంలో పీఎంఏవై 1.0, పీఎంఏవై 2.0, పీఎం జన్‌మన్ పథకాల కింద 18.72 లక్షల ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 13.20 లక్షల ఇళ్లు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ పరిధిలో 16.11 లక్షల ఇళ్లకు గాను 11.31 లక్షలు, ఏపీ టిడ్కో పరిధిలో 2.61 లక్షల ఇళ్లకు గాను 1.88 లక్షల ఇళ్లు పూర్తయ్యాయి. ఇంటి స్థలాలు లేని కుటుంబాలను గుర్తించేందుకు ఆర్టీజీఎస్, ఆవాస్ ప్లస్, హౌసింగ్, రెవెన్యూ శాఖల డేటాను అనుసంధానం చేసి డూప్లికేషన్ లేకుండా అర్హులను ఎంపిక చేయాలని సీఎం ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో జాబితాలను ప్రచురించి అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం తుది జాబితాలను ఖరారు చేయాలని సూచించారు. ఇక కేంద్ర సహకారంతో శ్రీసిటీ సహా పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌ల ఏర్పాటుపైనా దృష్టి పెట్టాలని సీఎం తెలిపారు. ఏపీఐఐసీతో సమన్వయం చేసుకుని ఈ టౌన్‌షిప్‌ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## బాల్యమిత్రుడికి ప్రధాని మోదీ అభయం.. కదిలిన యంత్రాంగం



ఢిల్లీ : తన 37 ఏళ్ల క్రితం నాటి భూవివాదాన్ని పరిష్కరించాలని అస్గర్ అలీ వోహ్రా (81) తన బాల్య మిత్రుడు ప్రధాని మోదీని కోరారు. అందుకు ప్రధాని మోదీ అభయమిచ్చారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. గుజరాత్‌లోని వద్‌నగర్‌లో ప్రధాని మోదీతో కలిసి చదువుకున్న 81 ఏళ్ల అస్గర్ అలీ వోహ్రా తన భూ వివాదంపై జోక్యం చేసుకోవాలని ప్రధానిని అభ్యర్థించారు. మహారాష్ట్రలో దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ భూ వివాదంపై కేంద్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని ఆయన కోరారు. మహారాష్ట్రలోని మీరా రోడ్ ప్రాంతానికి చెందిన అస్గర్ అలీ వోహ్రా (81) ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని నేరుగా కలిశారు. 1989లో ముంబై భాయందర్ ఈస్ట్ పరిధిలోని నవ్‌ఘర్ ప్రాంతంలో సుమారు 2,810 చదరపు మీటర్ల భూమిని తాను రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ద్వారా కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. అయితే 2011లో 'స్వయం బిల్డర్స్', స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర మెహతాకు చెందిన 'సెవెన్ ఎలెవన్ కన్ స్ట్రక్షన్' సంస్థలు తన భూమిని కబ్జా చేశాయని వోహ్రా ఆరోపించారు. అసలు యజమానికి తెలియకుండా నకిలీ పత్రాలు సృష్టించి, ఆ భూమిని రెండు భాగాలుగా విభజించి ఆ రెండు సంస్థల పేరిట ఆక్రమించుకున్నారని ఆయన వాపోయారు. ఈ భూ వివాదానికి సంబంధించి 2015లోనే ఎఫ్ఐఆర్ నమోదైనప్పటికీ, కేసు కోర్టులో పెండింగ్‌లో ఉంది. దశాబ్దాలుగా రెవెన్యూ శాఖ, మున్సిపల్ అధికారులు, పోలీసులను ఆశ్రయించినా న్యాయం జరగకపోవడంతో చివరికి ఆయన ప్రధాని మోదీని ఆశ్రయించారు. తన గోడు వెళ్లబోసుకున్న వోహ్రాకు ప్రధాని సానుకూలంగా స్పందించి అభయమిచ్చారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలను రాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్నాయక్ విడుదల చేయగా, ప్రధాని తన బాల్య స్నేహితుడికి తగిన న్యాయం అందేలా చూస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధాని కార్యాలయ జోక్యంతో కదిలిన మున్సిపల్ యంత్రాంగం ఈ ఉదంతంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 16న ఈ కేసుకు సంబంధించి ప్రత్యేక విచారణకు మున్సిపల్ అధికారులు సిద్ధమయ్యారు. ఈ సమావేశానికి హాజరు కావాల్సిందిగా 'సెవెన్ ఎలెవన్ కన్ స్ట్రక్షన్', 'స్వయం బిల్డర్స్' ప్రతినిధులకు అధికారికంగా ఆదేశాలు జారీ చేశారు.

## ఢిల్లీలో అగ్ని ప్రమాదం.. ఇద్దరు దుర్మరణం




ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలోని స్వరూప్ నగర్ ప్రాంతంలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఢిల్లీలోని వాయువ్య ప్రాంతమైన స్వరూప్ నగర్‌లో ఆదివారం ఉదయం ఒక గోడౌన్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తెచ్చేందుకు దాదాపు 15 అగ్నిమాపక యంత్రాలను ఘటనా స్థలానికి రప్పించారు. ఈ ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో దట్టమైన పొగ అలుముకుంది. ప్రాథమిక నివేదికల ప్రకారం, భయాందోళనల మధ్య కొందరు స్థానికులు భవనాల పైనుంచి దూకడం వల్ల మరికొందరికి గాయాలైనట్లు సమాచారం. మంటలు చెలగడానికి అసలు కారణం ఏమిటి అనే కోణంలో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది విచారణ జరుపుతున్నారు.

## కొత్త కమిషనర్‌గా కేతరిన్ శరణ్య బాధ్యతలు



తమిళనాడు: వేలూరు కార్పొరేషన్‌ను హరిత నగరంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన కేతరిన్ శరణ్య అన్నారు. వేలూరు కమిషనర్‌గా పనిచేస్తున్న సుల్తానాను చెన్నైకి బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అదే స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా పనిచేస్తున్న కేతరిన్ శరణ్యను నియమించారు. దీంతో శనివారం ఉదయం ఆమె వేలూరులో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ వేలూరు కార్పొరేషన్‌లోని సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు అధిక ప్రాదాన్యత ఇస్తామన్నారు. అదే వ్యిధంగా ప్రజల దాహర్తిని తీర్చేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు. కాగా కమిషనర్ కేతరీన్ శరణ్య వేలూరు ఎస్పీ శివరామన్ సతీమణి కావడం గమనార్హం.

## రాహుల్, ప్రియాంకతో మలేసియా ప్రధాని భేటీ



న్యూఢిల్లీ: 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు కోసం భారత్‌కు వచ్చిన మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహిం ఆదివారం లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. దీనిలో రాహుల్ సోదరి, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా కూడా పాల్గొన్నారు. ముగ్గురూ కలిసి అల్పాహారం స్వీకరిస్తూ, పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశంలో పలువురు అధికారులు కూడా పాల్గొన్నారు. అన్వర్ ఇబ్రహిం రాహుల్ గాంధీని కలిసిన సమయంలో ఇరువురు పరస్పరం కరచాలనం చేసుకున్నారు. అనంతరం అల్పాహార టేబుల్ వద్దకు వెళ్లారు. అక్కడ ప్రియాంకా గాంధీ వాద్రా కూడా ఉండటంతో ముగ్గురూ కలిసి అల్పాహారం చేస్తూ మాట్లాడుకున్నారు. అయితే చర్చించిన అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడికాలేదు. బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో శనివారం ప్రధాని నరేంద్ర మోదీ, మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహిం న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. రక్షణ, వాణిజ్యం, డిజిటల్ సాంకేతికత, సెమీకండక్టర్లు తదితర రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై ఇరువురు చర్చించారు. ఫిబ్రవరి 2026లో మోదీ మలేసియా పర్యటన సందర్భంగా వచ్చిన ఫలితాలపైనా చర్చ జరిగినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ-భద్రత, సెమీకండక్టర్లు, మౌలిక వసతులు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, ఇంధనం, ఫిన్‌టెక్, విద్య, పర్యాటకం తదితర రంగాల్లో ద్వైపాక్షిక సహకార పురోగతిని నేతలు సమీక్షించారు.

# చైనా రూటే సెపరేటు

**జాబిల్లిపైకి చాంగీ--7 ప్రయోగం త్వరలో**

**నీటి రూపురేఖలు, వాడకాలపై పరిశోధనలు**

**రష్యాతో కలిసి రీసెర్చ్ సెంటర్ నిర్మాణానికి ప్రణాళికలు**




జాబిల్లి దక్షిణ ధ్రువం వద్ద నీళ్లున్నాయని తెలుసు. కానీ ఏ రూపంలో? ఎంత మోతాదులో? మనం వాడుకోగలమా? ఆసక్తికరమైన ఈ ప్రశ్నలన్నింటికీ త్వరలోనే సమాధానాలు తెలియనున్నాయి. అంతా చైనా ప్రయోగిస్తున్న ఛాంగీ--7 యాత్ర ఫలితం. ఒక పక్క నాసా తన ఆర్టిమిస్--3 ప్రోగ్రామ్ ద్వారా జాబిల్లిపై శాశ్వత మానవ కేంద్రం ఏర్పాటుకు ప్రయత్నిస్తుంటే.. ఇంకోవైపున చైనా వినూత్నమైన రీతిలో జాబిల్లిపై తన ముద్ర వేసేందుకు కృషి చేస్తూండటం విశేషం. జాబిల్లిపై నీరున్న విషయం తెలిసి ఇప్పటికి 20 ఏళ్లు అవుతోంది. తెలియనిదల్లా అది ఏ రూపంలో ఉంది? వంటి వివరాలు మాత్రమే. ఎందుకంటే కొన్ని వందల కోట్ల సంవత్సరాలుగా సూర్యరశ్మి సోకని అంటే వెలుగు అస్సలు లేని ప్రాంతంలో నీటి ఉనికిని శాస్త్రవేత్తలు గుర్తించారు. అక్కడి ఉష్ణోగ్రతలు --200 డిగ్రీ సెల్సియస్ వరకూ ఉంటాయని అంచనా. అంతటి శీతల పరిస్థితుల్లో నీరు ఏ రూపంలో ఉందో? మనం దాన్ని ఎలా వాడకానికి అనువుగా మార్చుకోవాలో ఇప్పటివరకూ తెలియదు. ఈ లోపాలన్నింటినీ సరిదిద్దేందుకు చైనా ప్రయత్నిస్తోంది. వచ్చే నెలలో జరిగే చాంగీ--7 ప్రయోగం ఈ దిశగా వేస్తున్న తొలి అడుగు. జాబిల్లిపైకి ఇటీవలే జరిగిన ఒక ప్రయోగం విఫలమైనప్పటికీ చైనా సరికొత్త ఇంజిన్‌తో తాజా ప్రయత్నం చేస్తోంది.

### చాంగీ--7 లక్ష్యాలేమిటి?

ఇప్పటివరకూ జాబిల్లి దక్షిణ ధ్రువం పైకి జరిగిన అంతరిక్ష ప్రయోగాల కంటే చాంగీ--7 భిన్నమైంది. ఎందుకంటే ఇందులో ఒక ఆర్బిటర్, ల్యాండర్, రోవర్‌తోపాటు ఒక హాపర్ కూడా ఉంటాయి. 2024 మార్చిలోనే ప్రయోగించి ప్రస్తుతం కక్ష్యలో ఉన్న క్యూకియా--2 రిలే శాటిలైట్ కూడా చాంగీ--7 ప్రయోగానికి ఎంతో ఉపయోగపడనుంది. చాంగీ--7 కచ్చితంగా ఎక్కడ ల్యాండ్ అవుతుందన్నది ఇప్పటికైతే తెలియదు కానీ.. ఆర్టిమిస్--3 ద్వారా నాసా ఏర్పాటు చేయాలని అనుకుంటున్న కేంద్రం కోసం ఎంపిక చేసిన షాకిల్‌టన్ క్రేటర్‌కు సమీపంలోనే సూర్యరశ్మి తాకే చోట ఉండవచ్చునని అంచనా. ఈ మొత్తం ప్రయోగంలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది 'హాపర్'గురించి. ఇది చక్రాలున్న రోవర్ లాంటిది కాదు. అక్కడి నేలలో గుంతల్లాంటివి కానీ, నెర్రెలు కానీ ఉంటే వాటిని దాటేందుకు ఎగరగల సామర్థ్యం ఉన్నది. సాధారణ వాహనాలు ప్రయాణించలేని లోతులకు కూడా ఇది వెళ్లగలదు. ఆర్టిమిస్--3 ద్వారా నాసా కూడా జాబిల్లిపైని నీటిని, వనరులను గుర్తించి వాడుకునేందుకు చైనా కంటే భిన్నమైన మార్గంలో ప్రయత్నిస్తోంది. చాంగీ--7 చైనా ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టు కాగా... నైసా వాణిజ్యస్థాయిలో ప్రైవేట్ సంస్థల ద్వారా లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నిస్తోంది. చాంగీ--7 జాబిల్లి దక్షిణ ధ్రువం వద్ద ఉపయోగించదగ్గ వనరులు ఏమేం ఉన్నాయి? అన్నదానిపై కూడా దృష్టి పెట్టనుంది. రెండేళ్ల తరువాత అంటే 2028లో జరిగే చాంగీ--8 ద్వారా ఈ వనరులను వాడుకోవడం ఎలా? అన్నదాన్ని పరిశీలించాలన్నది చైనా ఆలోచన. తరువాతి దశలో భాగంగా మానవ సిబ్బంది జాబిల్లిపైకి చేరతారు. చైనా నేషనల్ స్పేస్ అడ్మిని?రస్టేషన్, రష్యాకు చెందిన రస్‌కాస్మోస్ స్పేస్ ఏజెన్సీలు రెండు కలిసి "ఇంటర్నేషనల్ లూనార్ రీసెర్చ్ స్టేషన్"నిర్మాణం చేపడతాయి. ఏతావాతా... జాబిల్లిపైకి చేరడం ఎలా అన్నది 20వ శతాబ్ధపు అతిపెద్ద సాంకేతికపరమైన సవాలుగా నిలిస్తే... మనిషి అక్కడ ఎలా బతకాలన్నది ఈ శతాబ్ధపు ముఖ్యమైన ప్రశ్నగా అవతరిస్తోందన్నమాట!!!

# ఏనుగు చర్మం టైల్‌తో కూల్ కూల్ కూల్!




ఏసీల్లాంటివి లేకుండానే ఇల్లు చల్లగా ఉంటే భలే బాగుంటుంది కదా? కొంచెం ఖర్చు, శ్రమకోరిస్తే ఇందుకు ఎన్నో మార్గాలు న్నాయి కానీ... పెన్సిల్వేనియా యూనివర్సిటీ శాస్త్ర వేత్తలు తాజాగా ఇంకో సరికొత్త మార్గాన్ని ఆవిష్క రించారు. అడవి ఏనుగుల ను స్ఫూర్తిగా తీసుకుని వాటి చర్మాలను పోలిన సిమెంట్ టైల్స్ తయారు చేశారు వీరు. బయటి గోడలకు వీటిని వాడితే ఇంటిలోపల ఉష్ణోగ్రతలు 6 నుంచి 11 డిగ్రీల సెల్సియస్ వరకూ తగ్గుతాయని పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది కూడా. ఆసక్తికరమైన ఈ పరిశోధన వివరాలు... ఆఫ్రికాలోని ఏనుగులు మటమటలాడే ఎండల్లోనూ భేషుగ్గా బతికేయగలవు. ఏనుగు చర్మం మందంగా ఉండటం ఒక్కటే కారణం కాదు. చర్మం పైభాగంలో ఉండే పగుళ్లలో నీరు చేరిపోయి... నెమ్మదిగా ఆవిరవుతూ చల్లదనం అందిస్తుంది. ఇదే విషయాన్ని పెన్సిల్వేనియా వర్సిటీ శాస్త్రవేత్తలు భవన నిర్మాణ సామగిర తయారీకి వాడారు. సిమెంట్, డైఆటమేషియస్ మట్టి (కీటకనాశినులుగా చల్లే తెల్లటి పొడిలాంటి మట్టి) సాయంతో పలకల్లాంటివి తయారు చేశారు. వీటిలోనూ పగుళ్లు ఉంటాయి. కాకపోతే అవి ఎలా ఉండాలన్నది మనం నిర్ణయించవచ్చు. ఇలా చేయడం వల్ల వాటిల్లోకి నీరు చేరడమే కాకుండా... ఉపరితలం మొత్తమ్మీద నెమ్మదిగా వ్యాపిస్తుంది కూడా. ఎండ వేడికి ఈ నీరు నెమ్మదిగా ఆవిరవుతూ వేడిని విడుదల చేస్తుంది. తద్వారా లోపలి ప్రాంతం చల్లగా మారుతుంది. శాస్త్రవేత్తలు చేసిన ప్రయోగాల్లో ఈ టైల్స్ దిగువన ఉష్ణోగ్రతలు 32 డిగ్రీల సెల్సియస్ వరకూ ఉంటే, పగుళ్లు ఉన్న టైల్స్‌లో ఉష్ణోగ్రత 42 డిగ్రీలుగానూ, పగుళ్లు లేని టైల్స్ ఉపరితలంపై ఉష్ణోగ్రత 52 డిగ్రీల సెల్సియస్‌గానూ ఉన్నట్లు తెలిసింది. పగుళ్ల లేని టైల్స్‌లో ఉపరితల ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటే.. ఉన్నదాంట్లోని నీరు కారణంగా ఉష్ణోగ్రత పది డిగ్రీ సెల్సియస్ తక్కువగా ఉందన్నమాట. పైగా ఈ చల్లదనం దాదాపు 20 గంటలపాటు అలాగే ఉండటం విశేషం. ఈ రకమైన టైల్స్ వాడితే ఇంటి లోపలి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గి ఏసీ, కూలర్‌ల వంటివాటి వినియోగం గణనీయంగా తగ్గే అవకాశం ఏర్పడుతుంది. భవిష్యత్తులో ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడల్లా ఈ టైల్స్‌పైకి ఆటోమేటిక్‌గా నీరు చిమ్మేలా ప్రత్యేక వ్యవస్థను అభివృద్ధి చేసేందుకూ ప్రయత్నాలు జరుగుతున్నాయి.

### ప్రయోగం ప్రాముఖ్యత ఏమిటంటే...

భారతదేశంతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఎండాకాలం వేడి ఏటికేడు పెరిగిపోతున్న విషయం తెలిసిందే. దీంతోపాటే ఏసీల వాడకం.. ఫలితంగా విద్యుత్తు వినియోగం కూడా కొండెక్కుతోంది. ఈ ఏడాది మే నెల వరకూ భారత్‌లో సుమారు కోటీ యాభై లక్షల ఏసీలు అమ్ముడుపోయినట్లు సమాచారం. వడగాడ్పులు, రుతుపవనాల ఆలస్యం వంటి కారణాలతో ఏసీలు ఎక్కువగా వాడటం వల్ల మే నెలలోనే దేశ గరిష్ట విద్యుత్తు వినియోగం 22 గిగావాట్లకు చేరిందని గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో చౌక పద్ధతుల్లో ఇళ్లలో చల్లదనాన్ని అందించే ఏర్పాట్లు ఎంతైనా ఆహ్వానించదగ్గవి.

# ఎల్ నినో సెగ.. ప్రపంచ వాణిజ్య మార్గాలకు గండం?!



ప్రపంచాన్ని ఎల్ నినో రూపంలో మరో సంక్షోభం వెంటాడే సూచనలు కనిపిస్తున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న దీని ప్రభావం.. నవంబర్, డిసెంబర్ నుంచి మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్ సహా అనేక దేశాలు ఈ పరిణామాలను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ తరుణంలో.. ఎల్ నినో ప్రభావం ఇప్పుడు వాతావరణాన్ని దాటి ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన సముద్ర మార్గాలపైనా కనిపిస్తోంది. ఎల్ నినో అంటే కేవలం వర్షాలు, ఉష్ణోగ్రతలకు సంబంధించిన మార్పు మాత్రమే కాదు. సముద్ర ఉష్ణోగ్రతలు, వాతావరణ నమూనాల్లో వచ్చే మార్పులు.. నీటి లభ్యత నుంచి రవాణా వ్యవస్థల వరకు ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ప్రపంచ వాణిజ్యంలో కీలక పాత్ర పోషించే నౌకాయాన మార్గాలు కూడా ఈ పరిణామాల నుంచి తప్పించుకోలేకపోతున్నాయి. నీటి మట్టాలు తగ్గడం, కరవు పరిస్థితులు పెరగడం వంటి పరిణామాలు అంతర్జాతీయ షిప్పింగ్‌కు సవాల్‌గా మారుతున్నాయి. దీనికి తాజా ఉదాహరణగా అట్లాంటిక్, పసిఫిక్ మహాసముద్రాలను కలిపే పనామా కాలువ నిలుస్తోంది. ప్రపంచ వాణిజ్యంలో కీలకమైన ఈ జలమార్గం ద్వారా ప్రతి ఏడాది




వేలాది నౌకలు ప్రయాణిస్తాయి. అయితే పొడి వాతావరణ పరిస్థితుల కారణంగా కాలువలో నీటి నిల్వలు తగ్గడంతో.. నౌకల రాకపోకలపై పరిమితులు విధించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాధారణ పరిస్థితుల్లో రోజుకు దాదాపు 40 నౌకలు ప్రయాణించే పనామా కాలువలో.. నీటి కొరత కారణంగా ఈ సంఖ్యను తగ్గిస్తున్నారు. దీనివల్ల సరకు రవాణా ఆలస్యం కావడం, నౌకల నిర్వహణ ఖర్చులు పెరగడం, చివరకు వినియోగదారులపై ధరల భారం పడే అవకాశం ఉంది. సెప్టెంబర్ నుంచి పరిమితులు మరింత కఠినం కావొచ్చని అంచనా వేస్తున్నారు.

### మరి హార్ముజ్‌పై ప్రభావం ఉంటుందా?

ప్రపంచ చమురు సరఫరాలో అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిపై ఎల్ నినో ప్రత్యక్ష ప్రభావం చూపకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అక్కడి పరిణామాలు ప్రధానంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, భద్రతా పరిస్థితులు, దేశాల మధ్య సంబంధాలపైనే ఆధారపడి ఉంటాయి. అయితే ఎల్ నినో కారణంగా ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయం, ఇంధన వినియోగం, సరఫరా వ్యవస్థల్లో మార్పులు చోటుచేసుకుంటే.. పరోక్షంగా హార్ముజ్ ద్వారా జరిగే చమురు రవాణాపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. కరవు, పంటల నష్టం, రవాణా అంతరాయాలు పెరిగితే.. అంతర్జాతీయ మార్కెట్లలో చమురు, ఆహార ధరలపై ఒత్తిడి పెరగొచ్చు. ప్రపంచ ఇంధన సరఫరాలో హార్ముజ్ జలసంధి కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో.. అక్కడ ఏ చిన్న అంతరాయం ఏర్పడినా దాని ప్రభావం ప్రపంచ మార్కెట్లపై కనిపించే అవకాశం ఉంది. ఎల్ నినో ప్రత్యక్ష కారణం కాకపోయినా.. వాతావరణ మార్పులతో పెరిగే ఆర్థిక ఒత్తిళు,, సరఫరా వ్యవస్థల్లో అస్థిరతలు ఇంధన రంగానికి కొత్త సవాళ్లుగా మారవచ్చు.

### ఇతర జలమార్గాలకూ ముప్పు

ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే పొడి వాతావరణ పరిస్థితులు ప్రపంచంలోని మరికొన్ని కీలక జలమార్గాలపైనా ఒత్తిడి పెంచుతున్నాయి. అయితే ప్రతి ప్రాంతంలో దీనికి కారణాలు వేర్వేరుగా ఉంటాయి. తీవ్రమైన వేడి, తక్కువ వర్షపాతం, కరవు పరిస్థితులు కొనసాగితే నదులు, కాలువల్లో నీటి మట్టాలు తగ్గి.. నౌకా రవాణాకు సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. యూరప్‌లోని రైన్ నది వంటి ప్రధాన నదీ మార్గాలు పరిశ్రమలు, సరకు రవాణాకు ఎంతో కీలకం. నీటి మట్టాలు తగ్గినప్పుడు పెద్ద నౌకలు పూర్తిస్థాయిలో



సరకు మోసుకెళ్లలేవు. దీంతో రవాణా సామర్థ్యం తగ్గడం, ఖర్చులు పెరగడం వంటి సమస్యలు తలెత్తుతాయి. డాన్యూబ్ వంటి ఇతర కీలక నదీ మార్గాల్లోనూ ఇలాంటి పరిస్థితులు ఏర్పడితే.. ఇంధనం, ముడి సరుకులు, పారిశ్రామిక ఉత్పత్తుల సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉంది. అంటే.. ఎల్ నినో ప్రభావం కేవలం సముద్రాల్లోనే కాదు.. నదులు, కాలువల ద్వారా జరిగే ప్రపంచ వాణిజ్యంపైనా ప్రభావం చూపే అవకాశం ఉంది. వాతావరణ మార్పులతో పెరుగుతున్న తీవ్ర పరిస్థితులు భవిష్యత్తులో రవాణా వ్యవస్థలకు కొత్త సవాళ్లుగా మారనున్నాయి.

### ప్రపంచ వాణిజ్యానికి మరో సవాల్

కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచ సరఫరా వ్యవస్థలు ఇప్పటికే అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. రష్యా--ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు, వాణిజ్య వివాదాలు సరఫరా గొలుసులను ప్రభావితం చేశాయి. ఇప్పుడు ఎల్ నినో కూడా మరో సవాల్‌గా మారుతోంది. ఒక ప్రాంతంలో కరవు కారణంగా వ్యవసాయ ఉత్పత్తులు తగ్గడం.. మరో ప్రాంతంలో ప్రకృతి వైపరీత్యాల కారణంగా రవాణా వ్యవస్థ దెబ్బతినడం.. ఇవన్నీ కలిపి ప్రపంచ మార్కెట్లపై ప్రభావం చూపవచ్చు. ముఖ్యంగా ఆహార పదార్థాలు, ముడి సరుకులు, ఇంధన సరఫరాలో మార్పులు వస్తే.. ద్రవ్యోల్బణం పెరిగే అవకాశాలు ఉన్నాయి.

### భారత్‌కు ముప్పు ఎంత?

ఎల్ నినో ప్రభావం భారత్‌కు అత్యంత కీలకమైన అంశం. దేశ వ్యవసాయం ఎక్కువగా రుతుపవనాలపై ఆధారపడటం వల్ల వర్షపాతం మార్పులు నేరుగా ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే పంటల దిగుబడి తగ్గడం, నీటి వనరులపై ఒత్తిడి పెరగడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉంది. అదే సమయంలో ప్రపంచ సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు ఏర్పడితే.. చమురు, ఎరువులు, ఆహార దిగుమతుల ధరలు పెరిగే అవకాశం ఉంటుంది.

### వాతావరణం నుంచి ఆర్థిక వ్యవస్థ వరకు..

ఒకప్పుడు ఎల్ నినోను కేవలం వాతావరణ పరిణామంగా మాత్రమే చూశారు. కానీ ఇప్పుడు ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే శక్తిగా మారింది. సముద్ర మార్గాల నుంచి వ్యవసాయ క్షేత్రాల వరకు.. ఇంధన మార్కెట్ల నుంచి ఆహార సరఫరా వరకు.. ఎల్ నినో ప్రభావాలు అనేక రంగాలపై పడే అవకాశం ఉంది. పసిఫిక్ మహాసముద్రంలో మొదలైన ఈ పరిణామం.. ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి ప్రభావాలు చూపుతుందో రాబోయే నెలలు కీలకంగా మారనున్నాయి. అందుకే దేశాలు ముందుగానే అప్రమత్తమై.. సరఫరా వ్యవస్థలు, వ్యవసాయ ప్రణాళికలు, విపత్తు నిర్వహణ చర్యలను సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.



లోకల్ గైడ్
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
www.localguidenews.com
బుధవారం -16- సెప్టెంబర్ - 2026

# రూ.10 లక్షల కోట్లు.. ముఖేష్ అంబానీ భారీ ప్రకటన




భారతదేశంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) రంగ అభివృద్ధికి రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ భారీ పెట్టుబడిని ప్రకటించారు. వచ్చే ఏడేళ్లలో ఏఐ మౌలిక సదుపాయాలు, డిజిటల్ సేవల నిర్మాణానికి రూ.10 లక్షల కోట్ల (రూ.10 ట్రిలియన్) పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించారు. న్యూఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో కీలకోపన్యాసం చేసిన ముఖేష్ అంబానీ.. దేశాన్ని 'ఇంటెలిజెన్స్ యుగం' వైపు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. "జియో ఇప్పుడు భారతదేశాన్ని ఇంటెలిజెన్స్ యుగంతో అనుసంధానిస్తుంది. ప్రతి పౌరుడికి, ఆర్థిక వ్యవస్థలోని ప్రతి రంగానికి, సామాజిక అభివృద్ధి ప్రతి కోణానికి, ప్రభుత్వ సేవల ప్రతి విభాగానికి మేధస్సును అందించడమే మా ధ్యేయం" అని పేర్కొన్నారు. జియోతో కలిసి రిలయన్స్ చేపట్టనున్న ఈ పెట్టుబడి ప్రణాళిక ఈ ఏడాదిలోనే ప్రారంభమవుతుందని ముఖేష్ అంబానీ తెలిపారు. ఇది కేవలం ఊహాజనిత పెట్టుబడి కాదని, దేశ నిర్మాణం, దీర్ఘకాలిక వ్యూహాత్మక స్థిరత్వం దిశగా ఓపికతో కూడిన క్రమబద్ధమైన ప్రయత్నమని ఆయన వివరించారు. ప్రస్తుతం ఏఐ రంగంలో అతిపెద్ద అడ్డంకులు గణన సామర్థ్య కొరత, అధిక ఖర్చు అని ముఖేష్ అంబానీ అన్నారు. "అద్దెకు ఇంటెలిజెన్స్" మోడల్‌ను భారతదేశం భరించలేదని ఆయన స్పష్టం చేశారు. జియో డేటా ధరలను ఎలా గణనీయంగా తగ్గించిందో, అదే విధంగా ఏఐ సేవల ఖర్చును కూడా తగ్గిస్తుందని తెలిపారు. ఈ లక్ష్యంతో రిలయన్స్ జియో గిగావాట్ స్థాయి డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసి భారతదేశానికి సార్వభౌమ గణన మౌలిక సదుపాయాలను నిర్మించనున్నట్లు వెల్లడించారు. జామ్‌నగర్‌లో బహుళ-గిగావాట్ ఏఐ మౌలిక సదుపాయాల నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని చెప్పారు. ఈ భారీ పెట్టుబడి ద్వారా దేశంలో ఏఐ డేటా సెంటర్లు, క్లౌడ్ మౌలిక వసతులు, డిజిటల్ సేవల విస్తరణ, పరిశోధనాభివృద్ధి కార్యక్రమాలకు ఊతమిస్తుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

# విటమిన్ బి7 ఉండే ఈ ఆహారాలను తీసుకోండి.. జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరుగుతుంది..



మెరిసే, అందమైన, ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. దీని కోసం ఎన్నో రకాల ప్రయత్నాలు కూడా చేస్తూ ఉంటారు. ఖరీదైన నూనెలను, సీరమ్ లను వాడడం, హెయిర్ ప్యాక్ లను వాడడం వంటివి కూడా చేస్తూ ఉంటారు. అయినప్పటికీ చాలా మంది వారు కోరుకున్న జుట్టును పొందలేకపోతున్నారు. జుట్టు అందంగా, ఆరోగ్యవంతంగా ఉండాలంటే హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడడంతో పాటు పోషకాహారాన్ని తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. జుట్టు పెరుగుదలకు విటమిన్ బి7 ఎంతో అవసరం. దీనిని బయోటిన్ అని కూడా పిలుస్తారు. జుట్టు, చర్మం, గోళ్ల ఆరోగ్యానికి ఈ విటమిన్ ఎంతో అవసరం. శరీరానికి విటమిన్ బి7 తగినంత అందినప్పుడు మాత్రమే జుట్టు ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు జుట్టు సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి.

### కోడిగుడ్లు, బాదంపప్పు..

జుట్టు ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు జుట్టు సమస్యలు ఎక్కువగా ఉన్నవారు బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. కనుక బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహారాల్లో గుడ్డు కూడా ఒకటి. ఇది జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. గుడ్డును ఉడికించి తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. బాదంపప్పులో కూడా బయోటిన్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన కొవ్వులు అంది జుట్టు మెరుస్తుంది. చిలగడదుంపలను తీసుకోవడం వల్ల కూడా జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీనిలో బయోటిన్ తో పాటు బీటాకెరోటిన్ సమృద్ధిగా ఉంటుంది. వీటిని తినడం వల్ల తలచర్మ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

### పాలకూర, చేపలు..

ఆహారంలో భాగంగా పాలకూరను తీసుకోవడం వల్ల అందమైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. పాలకూరను తీసుకోవడం వల్ల బయోటిన్ తో పాటు ఐరన్ కూడా లభిస్తుంది. ఇవి జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. సాల్మన్ చేపలను తీసుకోవడం వల్ల జుట్టు అందంతో పాటు ఆరోగ్యం కూడా పెరుగుతుంది. వీటిలో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు తల చర్మాన్ని తేమగా ఉంచడంతో పాటు జుట్టు మెరిసేలా చేస్తాయి. పొద్దు తిరుగుడు గింజలు కూడా జుట్టు ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో ఎంతో సహాయ పడతాయి. వీటిలో బయోటిన్ తో పాటు విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇవి రెండు కూడా జుట్టు పెరుగుదలకు సహాయ పడతాయి.

### మటన్ లివర్, పుట్ట గొడుగులు..

ఇక అవకాడోలు కూడా పుష్కలంగా బయోటిన్ ను కలిగి ఉంటాయి. వీటిలో ఉండే ఆరోగ్యవంతమైన కొవ్వులు జుట్టు పెరుగుదలకు సహాయపడతాయి. మటన్ లివర్ ను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలంగా బయోటిన్ లభిస్తుంది. దీంతో జుట్టు ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు జుట్టు పెరుగుదల కూడా వేగంగా ఉంటుంది. అరటిపండ్లల్లో కూడా తగిన మోతాదులో బయోటిన్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల జుట్టు బలంగా తయారవుతుంది. పుట్టగొడుగులు కూడా జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో బయోటిన్ తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల జుట్టు మూలాలు దెబ్బతినకుండా ఉంటాయి. ఈ విధమైన ఆహారాలను తీసుకోవడం వల్ల జుట్టు రాలడం తగ్గడంతో పాటు అందమైన, ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# కృత్రిమ మేధ భవిష్యత్తుకు భారత్ దిక్సూచి

ప్రపంచ కృత్రిమ మేధ (ఏఐ) ముఖచిత్రంలో భారత్ కేవలం వినియోగదారు మాత్రమే కాదని, రాబోయే కాలంలో ఏఐ భవిష్యత్తును శాసించే ప్రధాన శక్తిగా అవతరించబోతోందని ఆంత్రోపిక్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ డారియో అమోదే ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో జరిగిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో పాల్గొన్న ఆయన భారత్‌లోని సాంకేతిక నైపుణ్యం, ఏఐ రంగంలో దేశం చూపిస్తున్న వేగాన్ని ప్రశంసించారు. అమెరికా వెలుపల ఆంత్రోపిక్ తన ఉనికిని వేగంగా విస్తరిస్తున్న తరుణంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.




### భారత్ - ఆంత్రోపిక్.. వ్యూహాత్మక భాగస్వామ్యం

టోక్యో తర్వాత ఆసియాలోనే రెండో కార్యాలయాన్ని బెంగళూరులో ప్రారంభించిన కొద్ది రోజులకే అమోదే ఈ సదస్సులో ప్రసంగించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆంత్రోపిక్ క్లాడ్ ఏఐ వినియోగంలో 5.8% వాటాతో భారత్ రెండో అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. టెక్ రంగ నిపుణురాలు ఇరినా ఘోష్‌ను ఆంత్రోపిక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించింది. ఇన్ఫోసిస్ వంటి దిగ్గజ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఎక్స్-స్టెప్ ఫౌండేషన్, ప్రథమ్, సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ వంటి స్వచ్ఛంద సంస్థలతో కలిసి విద్య, వ్యవసాయం, ఆరోగ్య రంగాల్లో ఏఐ వినియోగంపై దృష్టి సారించింది.

### అపార అవకాశాలు

2023 బ్లెట్లీ పార్క్ సమ్మిట్ నుంచి ఏఐ సాధించిన పురోగతి అద్భుతమని అమోదే అన్నారు. ఏఐ సామర్థ్యం గురించి వివరిస్తూ 'మనం డేటా సెంటర్లను ఏర్పాటు చేసే దిశగా ఉన్నాం. ఇవి మానవాతీత వేగంతో పనిచేయగల ఏఐ ఏజెంట్లు. వేల ఏళ్లుగా పీడిస్తున్న వ్యాధులను నయం చేయగలవు. కోట్ల మందిని పేదరికం నుంచి విముక్తులను చేయగలవు. ఎన్నో అవకాశాలు సృష్టించగలవు' అన్నారు.

సామర్థ్యంతో పాటు ఏఐ వల్ల కలిగే ప్రమాదాలను కూడా అమోదే స్పష్టం చేశారు. స్వయంప్రతిపత్తిలోని పరివర్తన, ఉద్యోగాల కోత, సాంకేతిక దుర్వినియోగం వంటి సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్ నాయకత్వం వహించాలని ఆయన కోరారు.

### అమోదే ప్రసంగంలోని ముఖ్యాంశాలు

**భారత్‌లో అభివృద్ధి చేసే ఏఐ నమూనాలు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆదర్శంగా నిలుస్తాయి.**

**భారతీయ భాషల్లో ఏఐ మోడళ్లను పరీక్షించేందుకు స్థానిక సంస్థలతో ఆంత్రోపిక్ సహకరిస్తోంది.**

**ప్రపంచ ఏఐ భద్రతా ప్రమాణాలను రూపొందించడంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ పాత్ర కీలకం.**

**ఏఐ వల్ల ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతుంది. అయితే ఆటోమేషన్ వల్ల కలిగే సామాజిక మార్పులను ప్రభుత్వం, కంపెనీలు కలిసి సమన్వయం చేసుకోవాలి.**

# ఇచట కలలు అమ్మబడును!

## సమ్‌థింగ్ స్పెషల్

'నాకొక కల వచ్చింది తెలుసా!' అని చెబితే... 'బ్రహ్మాండంగా ఉంది. ప్లీజ్...ఆ కలను నాకు అమ్ముతావా' అని అవతలి వ్యక్తి అడిగితే నవ్వుకుంటాం. ఇప్పుడు నవ్వులాటగా అనిపించినా ఒకప్పుడు ఇలాంటి సంభాషణలు సహజంగా జరిగేవి. వన్స్ అపాన్ ఏ టైమ్ కొరియాలో కలల క్రయ, విక్రయాలు జోరుగా సాగేవి. అలనాటి అరుదైన సంప్రదాయానికి తిరిగి ప్రాణం పోస్తోంది కొరియన్ ఆర్టిస్ట్ లొంగ్సు పార్క్... ఆరవ శతాబ్దంలో కొరియాలో కలల అమ్మకాలు, కొనుగోళ్లు జోరుగా సాగేవి! కలలలో తమకు అదృష్టాన్ని తెచ్చిపెట్టే శకునాలు ఉంటాయని ఒకప్పుడు కొరియాలో బలంగా నమ్మేవాళ్లు. కల గురించి విన్న వ్యక్తి ఆ కల తనకు ప్రయోజనకరంగా ఉంది అని భావిస్తే, తనకు విక్రయించాల్సిందిగా కలలు కన్న వ్యక్తిని అడగవచ్చు. అమ్మడానికి ఆ వ్యక్తి ఓకే అంటే డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. లేదా విలువైన వస్తువు ఏదైనా ఇవ్వవచ్చు.

### ఎస్... ఆధారాలు ఉన్నాయి!

'అకాడమీ ఆఫ్ కొరియన్ స్టడీస్ ఆర్కైవ్స్'లో కలల అమ్మకాలు, కొనుగోళ్లకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయి. ఉదాహరణకు 1900 సంవత్సరంలో తనకు వచ్చిన కలలో డ్రాగన్, పులి కనిపించిన ఒక వ్యక్తి తన కలను అమ్ముకున్నాడు. అత్యవసరంగా డబ్బు అవసరం ఉండడం వల్లే తన కలను విక్రయించినట్లు ఒప్పంద పత్రంలో ఉంది. కొన్నిసార్లు కలలు అమ్మడానికి ఆ కలల యజమానులు అంగీకరించకపోవచ్చు. తమ కలలు రహస్యంగానే ఉండిపోవాలని అనుకోవచ్చు. తమ కలలను ఇతరులతో పంచుకుంటే వాటి శక్తి తగ్గిపోతుందనుకోవడమే దీనికి కారణం.

### గతం నుంచి వర్తమానంలోకి...

పన్నెండవ శతాబ్దానికి చెందిన కొరియన్ అధికారిక చరిత్ర 'ది హిస్టరీ ఆఫ్ త్రీ కింగ్‌డమ్స్'లో కలల అమ్మకాలకు సంబంధించిన పురాతన కథలు ఉన్నాయి. అలనాటి ఆ పాత సంప్రదాయాన్ని వర్తమానంలోకి తీసుకువచ్చింది లండన్‌కు చెందిన కొరియన్ ఆర్టిస్ట్ లొంగ్సు పార్క్.

### అలా మొదలైంది...

కొన్ని సంవత్సరాల క్రితం లండన్‌లోని ఒక కేఫ్‌లో తన స్నేహితురాలిని కలిసినప్పుడు మాటల మధ్యలో రాత్రి తనకు కలలో టొమాటో సైజ్ బ్లూ బెర్రీ కనిపించిందని చెప్పింది పార్క్. 'ఎంత మంచి కల! నాకు అమ్మేసెయ్' అని ప్రతిపాదించింది ఆ స్నేహితురాలు. పార్క్ స్నేహితురాలు గర్భవతి. గర్భంతో ఉన్న వారికి బ్లూ బెర్రీ కలలో కనిపిస్తే... పండంటి బిడ్డ పుడతాడని కొరియాలో నమ్మకం! తన కలను అమ్మేసింది పార్క్. హోటల్ బిల్‌ను పార్క్ స్నేహితురాలే చెల్లించడంతో డీల్ పూర్తయింది! 'ఇష్ట పూర్వకంగా ఉంటేనే కలల లావాదేవీలు పనిచేస్తాయి' అని చెబుతోంది పార్క్. కొన్ని నెలల తరువాత... పండంటి బిడ్డను కన్నట్లు స్నేహితురాలి నుంచి మెసేజ్ వచ్చింది. దీంతో కొరియన్ సంప్రదాయాలలోని కలల గురించి పార్క్‌కు ఆసక్తి పెరిగింది. ఆ ఆసక్తే కలల వెబ్‌సైట్‌కు శ్రీకారం చుట్టడానికి కారణం అయింది.



### డ్రీమ్ అడ్వర్‌టైజింగ్

మెలకువతో ఉన్నప్పుడే కాదు నిద్రలో ఉన్నప్పుడు కూడా కస్టమర్‌లకు చేరువకావడానికి రకరకాల ప్రయత్నాలు, ప్రయోగాలు చేస్తున్నాయి కొన్ని పెద్ద కంపెనీలు. 'వద్దు బాబోయ్' అనుకున్నా ఆ కంపెనీల అడ్వర్‌టైజ్‌మెంట్‌లు కలలలోకి వస్తాయన్న మాట! తరుచుగా వినిపించే, కనిపించే ఆడియో, వీడియో క్లిప్‌ల ద్వారా వినియోగదారుల సబ్‌కాన్షియస్‌లోకి వెళుతున్నాయి బడాకంపెనీల ప్రకటనలు. ఈ కాన్సెప్ట్‌ను 'డ్రీమ్ అడ్వర్‌టైజింగ్' అంటున్నారు. 'డ్రీమ్ అడ్వర్‌టైజ్‌మెంట్స్ రాబోయే కాలంలో పీడకలగా మారనున్నాయి' అని హెచ్చరిస్తున్నారు స్లీప్ ఎక్స్‌పర్ట్‌లు. అమెరికన్ యువతలో 48 శాతం మందికి ప్రసిద్ధ బ్రాండ్‌లకు సంబంధించిన అడ్వర్‌టైజింగ్ కలలు తరచుగా వస్తున్నట్లు ఒక నివేదిక తెలియజేసింది. కోకా--కోలా, యాపిల్, మెక్‌డోనాల్డ్‌లాంటి ప్రసిద్ధ బ్రాండ్‌లకు సంబంధించిన కలలు వస్తుంటాయట. యాదృచ్ఛికంగా ఈ బ్రాండ్‌లకు సంబంధించిన యాడ్స్ పదే పదే చూడాల్సి రావడం, మెమొరీ రీయాక్టివేషన్ వల్లే ఇలాంటి కలలు వస్తాయని చెబుతున్నారు నిపుణులు.

### కలలు వేలం వేస్తారు!

కలల వేలానికి సంబంధించి లొంగ్సు పార్క్ ఒక వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. తమకు వచ్చిన కలల గురించి ఈ వెబ్‌సైట్ ద్వారా ఇతరులతో పంచుకోవచ్చునని తెలియజేసింది. 'మేము కొనుగోలు చేసిన కల నిజమా కాదా అనేది ఎలా తెలుసుకోవాలి. దానికి ఆధారం ఏమిటి' ఈ ప్రశ్నను చాలామంది పార్క్‌ను అడుగుతుంటారు. 'ఆరోజు నుంచి ఈరోజు వరకు కలలను నిరూపించుకునే ఆధారలేవీ లేవు. అది అసాధ్యం కూడా. ఒకరిపై ఒకరికి విశ్వాసమే ప్రధానం. నిజాయితీ మాత్రమే ప్రధానం' అని చెబుతుంది పార్క్. వెబ్‌సైట్‌లో కొన్ని కీలక పదాలు నమోదు చేస్తారు. ఉదాహరణకు 'పాము' అనే కీవర్డ్ కనిపించింది అనుకుందాం. అది పాము కలకు సంబంధించిన వ్యక్తి గురించి సమాచారాన్ని అందిస్తుంది. పాములు కలలో కనిపిస్తే కొరియన్ సంప్రదాయం ప్రకారం జీవితంలో, కెరీర్‌లో విజయం సాధించబోతున్నారని అర్థం. మంటల్లో ఇల్లు ఉన్నట్లు కల వస్తే కష్టాలు కాలిపోతున్నాయని అర్థం. చెడు శకునాలకు సంబంధించిన కలలు కూడా ఉన్నాయి. పండ్లు ఊడిపోయినట్లు కల వస్తే సన్నిహిత వ్యక్తిని కోల్పోతున్నారని అర్థం.

### ఆ కలే... అవతార్!

'కలలదేముంది? ఇలా వస్తాయి... అలా పోతాయి' అని రాత్రి కలలను తేలికగా తీసుకోవడానికి లేదు. ఎన్నో కలలు ఎన్నో ఆవిష్కరణలకు కారణం అయ్యాయి. అద్భుతమైన ఆలోచనలు ఎన్నో తనకు కలల రూపంలోనే వచ్చాయని చె??పారు ప్రసిద్ధ శాస్త్రవేత్త నికోలా టెస్లా. తన ఆత్మకథ 'మై ఇన్వెన్షన్స్'లో కలల ప్రస్తావన ఉంటుంది. చరిత్రలో అత్యధిక వసూళ్లు సాధించిన 'అవతార్' గురించి పరిచయం అక్కర్లేదు. 'అవతార్' ఐడియా జేమ్స్ కామెరూన్‌కు ఎలా వచ్చింది అనేది ఆసక్తికర విషయం. కామెరూన్ యువకుడిగా ఉన్నప్పుడు రాత్రి ఒక కల వచ్చింది. ఆ కలలో అతడికి మరో లోకం కనిపించింది. బంగారంలా మెరుస్తున్న చెట్లు, అందమైన జీవులతో ఉన్న అద్భుత లోకం ఇది. ఆ కల కామెరూన్‌తో ఉండి చివరికి అవతార్‌లో పండోర ప్రపంచంగా రూపం దాల్చింది. 'పందొమ్మిది సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు నేను కన్న కల అది' అని 'అవతార్' గురించి చెబుతుంటారు కామెరూన్.

# ముంబై, బెంగళూరుల్లో ఓపెన్‌ఏఐ కార్యాలయాలు




**ప్రముఖ జనరేటివ్ ఏఐ చాట్ జీపీటీ మాతృసంస్థ 'ఓపెన్‌ఏఐ' తన భారతీయ కార్యకలాపాలను విస్తరిస్తోంది. ఇప్పటికే న్యూఢిల్లీలో తన కార్యాలయం ప్రారంభించిన సంస్థ ఈ ఏడాది చివర్లో ముంబై, బెంగళూరుల్లో రెండు కొత్త కార్యాలయాలను ప్రారంభించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుతం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో పాల్గొనేందుకు భారత్ వచ్చిన ఓపెన్‌ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్ ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆల్ట్‌మన్ స్పందిస్తూ.. భారతదేశంలో ఏఐని వేగంగా స్వీకరిస్తుండడంపై సామ్ ఆల్ట్‌మన్ ప్రశంసలు కురిపించారు. 'భారతదేశం ఇప్పటికే ఏఐ వినియోగంలో ప్రపంచ దేశాల కంటే ముందు వరుసలో ఉంది. ఇక్కడి అద్భుతమైన సాంకేతిక ప్రతిభ, ఏఐ పట్ల ప్రజల్లో ఉన్న ఆశావాదం, ప్రభుత్వం నుంచి లభిస్తున్న మద్దతు ఆకట్టుకున్నాయి. ప్రజాస్వామ్యబద్ధంగా ఏఐని ఎలా అభివృద్ధి చేయవచ్చో భారత్ ప్రపంచానికి దిక్సూచిగా మారనుంది' అన్నారు. ముంబై, బెంగళూరు కార్యాలయాల ద్వారా స్థానిక మౌలిక సదుపాయాల కల్పన, నైపుణ్యాభివృద్ధి, భారతీయ సంస్థలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలను పెంచుకోవడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. 'భారతదేశం కోసం, భారతదేశంలో, భారత్‌తో కలిసి ఏఐని నిర్మించడమే మా సంకల్పం' అని ఆయన తెలిపారు.**

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499